సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 298 పేజీలు: 12 వెల: 6.50

మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానాపటోల్ రాజీనామా
భీకరంగా మారిన ఉక్రెయిన్ యుద్ధం 9

## శ్రీశైలం-హైదరాబాద్ హైవే రద్దీ
# పరిష్కారానికి చర్యలు
### సంక్రాంతి నాటికి రోడ్ల గుంతల మరమ్మతు పూర్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీశైలం – హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, శ్రీశైలం ఘాట్ రోడ్డుతో పాటు దేవాలయానికి వెళ్లే మార్గాల్లో రద్దీని చక్కదిద్దాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రాకపోకలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శాశ్వత పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేపట్టాలని అధికారులకు నిర్దేశించారు. కార్తీక మాసం కావడంతో వేలాదిగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వస్తున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యను స్వయంగా పరిశీలించి, పరిష్కార మార్గానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ, ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు.

అవసరమైతే పొరుగు రాష్ట్ర అధికారులతో సమస్యపై చర్చించి, సమన్వయంతో భక్తుల ఇబ్బందులను తొలిగించాలన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణ రాష్ట్రంలో రోడ్లు మరమ్మత్తు పనులపై మంత్రి బిసి జనార్ధనరెడ్డితో కలిసి సమీక్షించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతల పనులు పూర్తి కావాలని ఆదేశించారు. అంతకు ముందు పురపాలన, స్వచ్ఛాంధ్రలపైన సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మంత్రి పి,నారాయణ, స్వచ్ఛాంధ్ర మిషన్ అధ్యఉలు కొమ్మారెడ్డి పట్టాబి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇల్లు, కార్యాలయం
# సౌర విద్యుత్ కేంద్రమే
### సోలార్ విద్యుత్ ఉత్పత్తితో అందరికి అదనపు ఆదాయం
### పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా గరిష్ట లబ్ధి
### పైలట్ ప్రాజెక్టుగా కుప్పం ఎంపిక
### సోలార్రైజేషన్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష


సోమవారం సచివాలయంలో సోలార్రైజేషన్ కార్యక్రమంపై సిఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్న దృశ్యం

**విజయవాడ నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతీ ఇల్లు, ప్రతీ కార్యాలయం సౌర శక్తిని ఒడిసిపట్టి విద్యుత్ ఉత్పత్తి వినియోగంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలని, సౌర విద్యుత్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అవసరమైన ప్రణాళికలు సత్వరం అమల్లోకి తేవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక వాతారవణ పరిస్థితుల కారణంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తితో తిరుగులేని ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. సోలార్ విద్యుత్‌తో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి. సోలరైజేషన్ కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారు. తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా పొందడమే కాకుండా....తాను వినియోగించుకోగా మిగలినవిద్యుత్‌తో అదనంగా ఆదాయం పొందే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి అన్నారు. దీని కోసం ప్రజలను చైతన్య పరిచి...కేంద్ర కార్యక్రమాలైన పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలను వారికి చేరువ చేయాలన్నారు. రాష్ట్రంలో సౌర విద్యుత్‌కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి సచివాలయంలో చంద్రబాబు సమీక్ష చేశారు. >>2



## కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, సిద్దవటం వంటి ప్రాంతాల్లో అడ్వెంచర్ థీమ్ పార్కులు
## హెరిటేజ్ ప్రాంతాల గుర్తింపు, పరిరక్షణ
## మరింతగా ఉద్యోగావకాశాలు: డిప్యూటీ సిఎం పవన్

## పర్యాటక అభివృద్ధికి
# ప్రత్యేక ప్రణాళిక

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ, ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలో ఎన్నోదేశాలుకేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశంచేశారు. ఆలయాలు, పర్యావరణం, సాహస క్రీడలు తదితర అంశాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఏటా పదిశాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని సిఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయలో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదయ శాఖ మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి, పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్ అండ్ బి., ఐ అండ్ ఐ. శాఖల మంత్రి బిసి జనార్ధన రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గతంలో పాలకులు రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ముందుకు తీసుకువెళ్లేవారు. పి.వి. నరసింహారావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో యాత్ర బస్సుల పేరిట దివ్య క్షేత్ర దర్శనం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం టూరిజం అంటే విదేశాలకు వెళ్లడం అనే పరిస్థితి ఉత్పన్నమయ్యింది. గతంలో ఎకో టూరిజం గురించి మాట్లాడాము. దానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు కూడా ప్రారంభించాము.పర్యాటక అభివృద్ధికి మనకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్‌పార్క్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంద >>2



## ప్రధాని మోదీ విశాఖ పర్యటన
# రద్దు

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 29వ తేదీన జరగాల్సిన ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన రద్దయ్యింది. మోడీ పర్యటన నేపథ్యంలో విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడకలోని ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపనతో పాటు కొన్ని రైల్వే ప్రాజెక్టులు, నేషనల్ హైవేలను జాతికి అంకితం చేయాల్సి ఉంది. కానీ, తుపాను ప్రభావం నేపథ్యంలో మోడీ పర్యటన రద్దయినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

## సంక్రాంతి లోపు
# కొత్త రేషన్ కార్డులు
### డిసెంబరు 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ కార్డుకు అర్హులైన వారికి ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. ఇప్పటికే టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావడంతో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది అర్హులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు కోసం ప్రభుత్వం ఈరోజు షెడ్యూల్ విడుదలచేసింది. దీనిప్రకారం కొత్త రేషన్ కార్డులకు మొదట దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అనంతరం కార్డుల మంజూరు చేయబోతున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం డిసెంబర్ 2 నుంచి 28వరకూ అప్లికేషన్స్ స్వీకరణ ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుల విభజన, మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పిస్తారు. తరువాత సంక్రాంతిలోపు ఈ కొత్త రేషన్ కార్డులకు అర్హుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొత్తకార్డుల మంజూరుతో పాటు, ఉన్న వాటి సవరణకు అవకాశం కల్పిస్తూ డిసెంబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుంది. వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు పింఛను మంజూరు చేయాలన్నా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలన్నా, దీపం2 పథకం వర్తింపజేయాలన్నా ప్రాథమికంగా బియ్యంకార్డు కలిగిఉండాలి. ఇంతటి కీలకమైన కార్డుల మంజూరును గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. రేషన్‌కార్డులో మార్పులు, చేర్పులకూ అవకాశం ఇవ్వకపోవడంతో వేలాదిమంది సంక్షేమ పథకాల లబ్ధికి దూరమయ్యారు. ఈ తప్పి దాన్ని సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలుతీసుకుంటుంది. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటికేఉన్న పాతకార్డులనుస్థానే అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిచిత్రాలు, ముద్రించి ఇచ్చారు. ఇందుకోసం చాలా డబ్బులు వృథా చేయడంతో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.

అప్పట్లో అప్పటికే ఉన్న కార్డులను తొలగించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా వివాహం జరిగితే విభజన చేసుకునేందుకూ అనుమతి ఇవ్వలేదు. పేర్ల తొలగింపు, చేర్పులకు అవకాశం లేకుండాపోయింది. సంక్రాంతి లోపు ఈ కొత్త రేషన్ కార్డులు ఇచ్చే దిశలో ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసింది.




# పోలవరం ఎత్తును తగ్గించే ప్రసక్తి లేదు..
### పిపిఎ ప్రాజెక్టులో రెండు దశలు లేవు
### మట్టి తీయడంతో కుంగిపోయిన గైడ్ బండ్

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై వస్తున్న పలు అనుమానాలకు పీపీఏ చెక్ పెట్టింది.ఈ ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించేది లేదని తెల్చి చెప్పింది.పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారంటూ పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి,ఈ నేపథ్యంలో ఈ విషయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ స్పష్టత ఇచ్చింది. ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ అడిగిన సమాచారానికి సమాధానం ఇచ్చింది.అంతే కాకుండా పిపిఎ ప్రాజెక్టులో రెండు దశలు లేవని అథారిటీపేర్కొంది. 2021-23 మధ్య రాష్ట్ర ప్రభుత్వం వాటర్ కంపోనెంట్ కింద చెల్లింపులను రెండుగా విభజించాలని కోరినట్టు వెల్లడించింది. నిధుల రియంబర్స్‌మెంట్ కోసం పోలవరం ప్రాజెక్టును రెండుగా విభజించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ తెలిపింది.

ఆర్టీఐ కింద 14 అంశాలపై అడిగిన సమాచారం మేరకు పిపిఎ సమాధానం ఇచ్చింది. వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదన నుంచి ఎత్తు అంశంలో రెండు దశల ప్రస్తావన లేదని స్పష్టం చేసింది. 2021 జూన్‌లో ఎపి ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ పనులు, ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం కోసం +41.15 మీటర్లు, +45.72 మీటర్లుగా విభజించి పనులు చేయాలని సిఫార్సు చేసినట్టు వెల్లడించింది. ఈ సిఫార్సుతో కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి 2023 ఏప్రిల్‌లో ఈ ప్రతిపాదనను రికార్డు చేసి మొదటి ఫేజ్ కింద నిధులను ఆమోదించినట్టు స్పష్టం చేసింది.

ఈ కారణంగానే ప్రాజెక్టులో మొదటి ఫేజ్ అనే నిర్ణయం ప్రచారంలోకి వచ్చినట్లు వచ్చినట్టు ఆర్టీఐ కార్యకర్త ఇనగంటి రవికి తెలిపింది. డిజైన్ కన్సల్టెంట్ ఏఎఫ్ఆర్‌పై ఇండియాకి ఏపీ ప్రభుత్వం ఫీజు చెల్లింపు చేసిన అంశాలపై వివరణ ఇచ్చింది. ప్రాజెక్టు నిర్మాణం కోసం నియమించిన కాంట్రాక్టరు డిజైన్‌లకు చెల్లింపులు చేయాలని, అయితే దీనికి జలవనరుల శాఖ చెల్లింపులు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. గైడ్ బండ్ కట్టిన తర్వాత అక్కడ ఒండ్రు పేరుకుపోయిందని ఈ నేపథ్యంలో డిజైన్ మార్చకుండా రిటైనింగ్ వాల్ కట్టకూడదని పిపిఎ పేర్కొంది. కానీ మట్టి తీయడం వల్ల గైడ్ బండ్ కుంగి పోయిందని తెలిపింది. నిపుణుల ప్యానల్ సిఫార్సు మేరకు కొత్త డి వాల్ నిర్మించాలని ప్రాజెక్టు అథారిటీ పేర్కొంది. 2024 >>2

# ఇజ్రాయెల్‌పై హెజ్బుల్లా భీకర దాడులు
### 250 పైగా రాకెట్ల ప్రయోగం, జనావాసాలు విధ్వంసం



**బీరూట్, నవంబరు 25:** లెబనాన్ సరిహద్దులనుంచి ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా రాకెట్ దాడులుచేయడంతో కొన్నింటిని ఇజ్రాయెల్‌కూల్చివేసినా మరికొన్ని జనావాసాలపై పడి ధ్వంసం అయ్యాయి. సుమారు 250కిపైగా రాకెట్లను ఇతర క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి హెజ్‌బొల్లా పంపించినట్లు తేలింది. మిలిటెంట్‌గ్రూప్ ఇటీవలికాలంలో జరిపిన దాడులకంటే భిన్నంగా ఈ దాడులుచేయడంతోకనీసం ఏడుగురికి తీవ్ర గాయాలయినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్ వాయుసేన కొన్నింటిని ఛేదించి కూల్చివేసింది. మరికొన్ని మాత్రం మధ్య ఇజ్రాయెల్‌లోని ఇళ్లను ధ్వంసంచేసినట్లు వార్తలు వచ్చాయి. కొన్ని క్షిపణులయితే రాజధాని టెల్ >>2

# 'కల్తీ' దర్యాప్తుపై ఉత్కంఠ




### దిండిగల్‌లోని ఎఆర్ డెయిరీ, నాయుడుపేటలోని వైష్ణవి డెయిరీ నెయ్యిని పరిశీలించిన సిట్ బృందం
### సంబంధిత సిబ్బందిని ప్రశ్నించిన అధికారులు
### వేగంగా సాగుతున్న దర్యాప్తు

**తిరుమల, నవంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** హిందుభక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో దర్యాప్తు మొదలు పెట్టిన సిబిఐ సిట్‌బృందం అధికారులు తీసుకోనున్న చర్యల్లో ఏం జరగబోతోంది, ఏం తేల్చనున్నారనేది ఇప్పుడు తిరుపతి, తిరుమలలోనేగాక దేశవ్యాప్తంగా ఉత్కంఠగా మారింది. ఇప్పటికే రంగంలోకి దిగిన సిబిఐ సిట్ అధికారులు బృందం నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఎఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో అవసరమైన రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా నాయుడుపేట సమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన ఫైళ్లను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు, వివరాలు రాబట్టుకున్నారు. వీటన్నిటినీ దగ్గర ఉంచుకుని సోమవారం పూర్తిగా తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయంలో పరిశీలన చేశారు. టిటిడిలో కీలకంగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీ కృష్ణను, పోటు అధికారులను పిలిపించుకుని అవసరమైన మేరకు సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం మొత్తం తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు పర్యవేక్షణలో నడుస్తోంది.

సిబిఐ సిట్ పూర్తిస్థాయిలో అధికారులు రాకపోయినా నలుగురు డిఎస్పీలతోనే కొంతవరకు సమాచారం సేకరించేపనిలో నిమగ్నమయ్యారు. లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె,పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన 'కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదంలో కీలకంగా ఉన్న అధికారులు, పెద్దలు, గత బోర్డు కమిటీ సభ్యులు ఎవరనేది ఆరా తీశారు. దీంతో రెండురోజుల దర్యాప్తుతోనే ప్రస్తుతం ఏం జరగబోతోందనే ఉత్కంఠ టిటిడి వర్గాల్లో నెలకొంది. ఇప్పటికే కల్తీనెయ్యి కేసులో గత ధర్మకర్తలమండలి పెద్దలు >>2

## ఈదురు గాలులతో
# భారీ వర్షాలు
### అప్రమత్తం కావాలని హెచ్చరించిన అధికారులు
### రెండు రోజుల్లో తీరందాటే అవకాశం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రాలకు మరోసారి తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది.ఆ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తూర్పు హిందూ సముద్రం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలో రేపు వాయుగుండం బలపడే అవకాశం ఉంది. రానున్న 48 గంటల్లో తుపానుగా మారనున్నట్లు ఐఎండీ తెలిపింది.

ఈ తుపానుకి ఫెంగాల్‌గా నామకరణం చేసింది ఐఎండీ. ఆ తర్వాత వాయవ్య దిశగా కదులుతూ రెండు రోజుల్లో తమిళనాడు శ్రీలంక తీరాలవైపు వెళ్లే అవకాశం ఉందని తెలిపింది.ఇక వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంది. పంట పొలాల్లో నిలిచిన అదనపు నీరు బయటకు పోయేలా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచిస్తున్నారు.

26-11pg2exHMNWJQE.qxd:26-11pg2exHMNWJQE.qxd 01/01/01 10:14 AM Page 1





సోమవారం విశాఖలో ట్రావెన్‌కోర్ మహారాణి డా. గౌరీ లక్ష్మీబాయికి పివిజి రాజు పురస్కారం ప్రదానం చేస్తున్న అశోక్ గజపతిరాజు, పి. రామచంద్రరాజు, గజల్ శ్రీనివాస్, జస్టిస్ డివిఎస్ సోమయాజులు తదితరులు

## డా. పివిజి రాజు పురస్కారం అందుకోవడం నా అదృష్టం

### ట్రావెన్‌కోర్ మహారాణి, కవయిత్రి డా. గౌరీలక్ష్మీబాయి

**విశాఖపట్నం, నవంబరు 25, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మాన్సాస్ ట్రస్ట్‌తో సంయుక్తంగా సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లోని డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియంలో డా.పి.వి.జి.రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ట్రావెన్‌కోర్ మహారాణి, కవయిత్రి, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరునల్ గౌరీ లక్ష్మీబాయికి "డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కారాన్ని" అశోక్ గజపతిరాజు, జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు, పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, పి.రామచంద్ర రాజులు ప్రదానం చేశారు. గొప్ప సామాజిక సేవా తత్పరులు, ఆధ్యాత్మిక వేత్త అయిన మహారాజా డా.పి.వి.జి. రాజు ఆధ్యాత్మిక పురస్కారం అందుకోవడం నా పూర్వ జన్మ సుకృతమని పురస్కార గ్రహీత ట్రావెన్‌కోర్ మహారాణి డా. అశ్వతి తిరునల్ గౌరీ లక్ష్మీబాయి అన్నారు. మా తండ్రి గారు పేరు మీద ఇస్తున్న పురస్కారాన్ని డా.గౌరీ లక్ష్మీబాయి అందుకోవడం మాన్సాస్‌కు ఎంతో గౌరవం అని అశోక్ గజపతి రాజు అన్నారు. జస్టిస్ డి.వి.వి. సోమయాజులు మాట్లాడుతూ డా.గౌరీ లక్ష్మీబాయి ఆధ్యాత్మిక రచనలు ఎందరికో స్ఫూర్తి దాయకమని అన్నారు. డా.పి.వి.జి.రాజు గారికి "మరణానంతర పద్మ విభూషణ్"తో భారత ప్రభుత్వం గౌరవించాలని పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సెంచురియన్ విశ్వ విద్యాలయం కులపతి డా.జి.ఎస్.ఎన్.రాజు, మాన్సాస్ కార్యదర్శి లక్ష్మీపతి రాజు తదితరులు ఆత్మీయ అతిధులుగా పాల్గొన్నారు. తొలుత సభకు పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప దవేజి స్వాగతంపలికారు.

## 'కల్తీ' దర్యాప్తుపై ఉత్కంఠ

>> తీవ్రంగా ప్రతిస్పందించారు. పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం కూడా చేయడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. తిరుమల పోటులో ప్రతిరోజూ 3లక్షల వరకు లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన ఆవునెయ్యిలో గత ఏడాది కల్తీజరిగిందనేది ఇప్పుడు తేల్చాల్సిన ప్రధాన అంశం. అయితే దేవుని లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో ప్రస్తుత టిటిడి అధికారులు వెల్లడించడం విశేషం. ఇప్పుడు అంతే వేగంగా కల్తీనెయ్యి సరఫరాపై సిబిఐ "సిట్" దర్యాప్తు కూడా సాగుతోంది. గత రెండేళ్లుగా ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో లడ్డూప్రసాదాల వ్యవహారం గత టిటిడి అధికారులకు, పూర్వ టిటిడి బోర్డు ఛైర్మన్లు, కొనుగోళ్లకమిటీలో సభ్యులకు చిక్కులు తప్పవనే విషయం వెలుగుచూస్తోంది. గత ఐదేళ్లలో లడ్డూల నాణ్యతపై భక్తుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులపై స్పందించకపోవడం, దానికితగ్గట్లు కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటంతో టిటిడిలో ఏం జరగనుందనేది మాత్రం ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తికరంగా మారింది. జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యిసరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లతో బాటు కల్తీనెయ్యిసరషరా చేసిన సంస్థల కాంట్రాక్టర్లుతో బాటు ఇప్పుడు గత రెండు టిటిడి బోర్డుల్లో ఎంతమంది సమాధానాలు చెప్పాల్సి వస్తుందనేది మాత్రం సంచలనమే.


THE GOVERNMENT OF BODOLAND
Results of 25/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 099632
2nd Prize Rs.7000/- 53971
3rd Prize Rs.3500/-
04862 07902 13903 28247 58489
58589 60992 65378 75326 99820
4th Prize Rs.200/-
0010 1352 2224 3592 4064
4876 8299 8712 9341 9483
5th Prize Rs.100/-
1018 1834 2424 2498 2876
3646 7613 9581 9690 9939
6th Prize Rs.50/-
0029 1719 3226 5357 7375 8526
0036 1798 3317 5371 7433 8845
0117 1893 3386 5553 7536 8848
0232 1945 3400 5596 7575 8886
0260 1948 3405 5793 7751 9035
0406 1955 3421 6107 7752 9099
0551 2002 3553 6279 7755 9164
0852 2014 3710 6290 7786 9189
1161 2215 3864 6436 7994 9212
1238 2316 4062 6544 8034 9257
1255 2433 4063 6670 8041 9343
1365 2443 4089 6854 8103 9555
1402 2732 4214 6855 8177 9796
1413 2778 4354 6942 8227 9817
1429 2866 4595 6983 8290 9854
1525 3042 4962 7192 8409
1545 3172 5336 7195 8493

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 405899
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
02107 05385 19356 25200 45501
46495 69987 70523 77751 87005
4th Prize Rs.200/-
1149 2136 2451 3015 3245
4046 4661 4950 7587 9285
5th Prize Rs.100/-
3028 3401 3557 3785 3808
4617 5398 6424 8806 9254
6th Prize Rs.50/-
0004 2135 4007 5344 7088 8658
0035 2216 4043 5577 7194 8689
0107 2455 4093 5616 7201 8824
0112 2624 4138 5697 7361 9269
0274 2772 4171 5790 7571 9397
0314 2779 4185 5926 7687 9427
0495 3140 4430 5963 7885 9598
0744 3262 4458 5973 7915 9600
0992 3311 4550 6079 7925 9619
1080 3421 4838 6360 7953 9621
1162 3481 4895 6389 7989 9638
1185 3504 5027 6538 8019 9777
1303 3665 5050 6572 8053 9914
1638 3693 5091 6658 8104 9964
1766 3827 5151 6664 8124 9974
1948 3983 5176 6817 8314
2018 4003 5310 7004 8488

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 617627
2nd Prize Rs.7000/- 98081
3rd Prize Rs.3500/-
01850 08237 44599 46167 48878
49157 56696 62660 66040 80096
4th Prize Rs.200/-
1441 2304 3636 3671 4134
7014 7669 8725 8829 9991
5th Prize Rs.100/-
1233 1350 4057 4303 4552
5740 5987 6565 7664 9266
6th Prize Rs.50/-
0163 2197 3738 5927 7301 8625
0211 2226 3859 6106 7398 8691
0281 2262 3905 6111 7482 8819
0538 2283 3932 6209 7535 9017
0674 2310 3934 6297 7600 9269
0744 2386 4026 6340 7650 9361
0835 2431 4315 6448 7686 9368
0850 2477 5001 6469 7768 9444
1087 2736 5091 6563 7923 9503
1105 2745 5131 6640 7943 9588
1116 2948 5251 6888 8008 9726
1190 2964 5285 6900 8147 9755
1355 2982 5324 6946 8268 9798
1435 3000 5648 7048 8286 9829
1682 3027 5674 7058 8418 9998
2035 3402 5703 7131 8475
2113 3707 5924 7215 8623

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 739233
2nd Prize Rs.7000/- 92229
3rd Prize Rs.3500/-
17951 35430 39133 51236 53088
64403 66832 74134 75729 80018
4th Prize Rs.200/-
0288 0992 1122 2012 3798
4800 5126 5735 6600 9793
5th Prize Rs.100/-
2167 2402 2551 3150 3156
6869 9230 9409 9527 9944
6th Prize Rs.50/-
0051 1781 3331 5201 6685 8161
0194 1799 3403 5222 6853 8240
0345 1937 3409 5321 6861 8285
0452 2055 3648 5417 6891 8290
0483 2189 3888 5718 6910 8446
0512 2331 3897 5827 6998 8581
0537 2573 3980 5922 7117 8773
0754 2622 4011 5960 7151 9238
0780 2639 4151 6272 7355 9250
0814 2780 4483 6290 7383 9252
1056 3031 4528 6401 7431 9420
1221 3076 4536 6430 7520 9672
1323 3133 4558 6478 7985 9870
1452 3236 4700 6481 8021 9898
1575 3279 4812 6581 8027 9948
1647 3320 4898 6584 8043
1723 3327 5122 6619 8051

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 380036
2nd Prize Rs.7000/- 28521
3rd Prize Rs.3500/-
02686 03753 22574 24699 27475
56842 63022 73989 81157 85878
4th Prize Rs.200/-
0630 0648 1047 2060 3009
3195 3799 4258 9616 9868
5th Prize Rs.100/-
0089 0562 1280 1436 3070
3580 3968 4106 7203 9903
6th Prize Rs.50/-
0187 1715 3815 5034 6453 8085
0287 1717 3822 5036 6471 8245
0352 1836 3823 5264 6635 8276
0425 2057 3949 5608 6811 8281
0432 2123 3953 5611 6831 8341
0537 2236 3984 5700 6929 8540
0730 2324 4198 5714 7139 8574
0734 2430 4387 5729 7163 8671
0883 2578 4396 5756 7337 8935
0937 2720 4519 5802 7419 9034
0962 2762 4639 5937 7433 9289
1046 3094 4668 5984 7476 9323
1084 3189 4837 6023 7542 9357
1289 3339 4847 6200 7620 9388
1351 3589 4891 6219 7671 9475
1491 3602 4898 6353 7854
1665 3620 4905 6418 7865

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 296833
2nd Prize Rs.7000/- 76970
3rd Prize Rs.3500/-
05503 20970 21651 25309 28798
32355 44810 47439 66384 70698
4th Prize Rs.200/-
0721 1169 3401 3683 4811
5001 5240 6844 8696 9104
5th Prize Rs.100/-
1562 2510 2975 3925 4413
4908 5496 6505 8940 9951
6th Prize Rs.50/-
0021 1954 3848 5601 6898 8488
0139 2318 3959 5675 7037 8490
0330 2508 3978 5733 7238 8604
0377 2754 3979 5772 7344 8669
0501 2783 4263 5795 7462 8684
0515 3246 4336 5799 7507 8903
0764 3350 4445 5940 7553 8938
0947 3353 4477 6026 7643 9111
1157 3564 4777 6030 7790 9195
1316 3566 4780 6148 7842 9485
1319 3606 4820 6166 7865 9577
1542 3608 4883 6328 7964 9609
1743 3651 5130 6744 7980 9744
1790 3726 5364 6816 7993 9769
1803 3739 5436 6852 8032 9903
1884 3774 5438 6857 8343
1912 3780 5562 6858 8415

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 457622
2nd Prize Rs.7000/- 35614
3rd Prize Rs.3500/-
03084 03848 14649 17132 28911
29094 36672 48576 80594 92711
4th Prize Rs.200/-
1319 2078 2495 4098 5896
6446 7168 7912 8005 9041
5th Prize Rs.100/-
0621 2968 3144 3152 5121
6351 6666 6796 7435 9287
6th Prize Rs.50/-
0340 1757 3728 5214 6693 8526
0410 1819 3748 5252 6825 8618
0449 1907 4075 5351 6851 8660
0534 2096 4319 5502 6939 8691
0897 2128 4328 5503 7038 8790
0993 2178 4663 5525 7065 8825
1015 2351 4680 5784 7233 8924
1086 2544 4777 5797 7580 8995
1287 2626 4780 6045 7630 9197
1288 2917 4832 6132 7672 9429
1309 2998 4920 6204 7681 9474
1380 3239 4968 6215 7734 9703
1396 3301 5029 6264 7859 9706
1481 3324 5034 6455 8113 9755
1505 3491 5053 6550 8229 9964
1544 3616 5109 6573 8287
1639 3659 5118 6679 8489

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 964753
2nd Prize Rs.7000/- 54185
3rd Prize Rs.3500/-
00190 21387 30800 44172 50867
58397 73921 79956 92632 99023
4th Prize Rs.200/-
0229 1476 3330 5362 5934
6058 6158 8848 9589 9836
5th Prize Rs.100/-
0260 1120 1950 2408 4074
4508 6462 6591 7049 8131
6th Prize Rs.50/-
0043 1732 2875 4612 6391 8583
0144 1872 2877 4730 6450 8680
0149 1888 2890 4786 6797 8792
0168 2086 3183 4879 6882 8802
0216 2138 3233 4883 6964 8882
0479 2265 3310 4907 6973 8892
0586 2415 3421 4919 7031 8903
0773 2420 3697 4920 7286 8967
0818 2444 3782 5182 7518 9246
0919 2466 3902 5226 7631 9361
1019 2473 3935 5387 7898 9582
1239 2601 4002 5472 7919 9629
1290 2617 4019 5497 7983 9851
1365 2649 4245 5530 8005 9872
1441 2753 4455 5788 8124 9980
1639 2756 4482 5803 8424
1724 2817 4578 6027 8513

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 358245
2nd Prize Rs.7000/- 84204
3rd Prize Rs.3500/-
11763 52177 55133 55263 64069
64538 65586 68158 81647 99351
4th Prize Rs.200/-
0105 0757 1026 1082 1339
2379 5741 6547 7611 7805
5th Prize Rs.100/-
0547 1270 1346 2613 3447
4552 4769 5433 8526 8927
6th Prize Rs.50/-
0000 1740 4027 5293 6456 8267
0216 1820 4272 5300 6676 8288
0384 2141 4278 5308 6846 8352
0390 2154 4288 5329 7080 8680
0569 2237 4362 5454 7118 8751
0646 2295 4449 5529 7160 8843
0717 2422 4551 5609 7227 8935
0800 2542 4553 5644 7249 8937
0811 2654 4715 5802 7286 9037
0832 2896 4725 5868 7292 9156
0849 3151 4777 5896 7471 9272
0876 3290 4836 5910 7589 9347
0932 3316 5076 5952 7753 9382
1013 3587 5084 6039 8012 9631
1145 3620 5174 6119 8020 9921
1155 3634 5204 6235 8174
1165 3922 5222 6249 8233

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 872589
2nd Prize Rs.7000/- 33159
3rd Prize Rs.3500/-
00059 39754 41682 51687 64337
72302 89291 93991 96566 98821
4th Prize Rs.200/-
3210 4556 5069 5429 5666
6425 8019 8113 9403 9697
5th Prize Rs.100/-
0802 2476 2607 2953 4421
4978 5067 6479 9475 9947
6th Prize Rs.50/-
0027 1265 3337 5213 6968 8175
0117 1549 3394 5291 7316 8313
0270 1558 3497 5440 7389 8357
0287 1640 3556 5514 7491 8458
0309 2391 3657 5539 7530 8828
0341 2431 3889 5566 7562 9087
0392 2483 3947 5727 7657 9209
0566 2491 4333 5843 7677 9285
0634 2544 4336 5848 7800 9316
0774 2620 4355 5975 7903 9351
0804 2628 4445 6010 7925 9555
0823 2675 4809 6288 7971 9630
0879 2821 4854 6318 8039 9805
0943 2901 4949 6363 8081 9923
0951 2905 4962 6468 8149 9948
1033 3118 5063 6568 8157
1163 3306 5087 6756 8163

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 241470
2nd Prize Rs.7000/- 96428
3rd Prize Rs.3500/-
17361 17950 28898 39862 41663
52611 63423 74546 85379 96550
4th Prize Rs.200/-
0255 0904 3163 3235 3592
5023 5326 8248 8788 9384
5th Prize Rs.100/-
0352 1327 1460 2689 2928
3115 5096 5223 6885 8433
6th Prize Rs.50/-
0031 1732 3461 4616 6772 8990
0218 1795 3466 4815 6904 9050
0249 1828 3493 5043 7097 9181
0306 1853 3501 5062 7114 9260
0508 1931 3575 5456 7167 9304
0524 1982 3604 5788 7864 9327
0571 2076 3722 5852 8044 9395
0584 2148 3851 5996 8089 9399
0596 2321 4007 6046 8517 9408
0843 2567 4046 6284 8584 9604
1041 2790 4071 6342 8624 9669
1091 2830 4128 6397 8756 9675
1108 3056 4180 6521 8766 9679
1129 3171 4190 6638 8801 9691
1387 3243 4375 6650 8864 9913
1675 3309 4484 6724 8877
1692 3456 4547 6754 8913

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 351771
2nd Prize Rs.7000/- 62262
3rd Prize Rs.3500/-
16424 27115 38659 49603 49992
51406 62634 73846 84830 95464
4th Prize Rs.200/-
0588 1529 2525 3110 4454
5478 5626 8771 9479 9929
5th Prize Rs.100/-
1523 1866 2539 4190 5105
5397 8763 9286 9375 9465
6th Prize Rs.50/-
0149 1240 2679 4514 6738 8755
0220 1243 3216 5025 6797 8793
0267 1431 3311 5142 6845 8991
0280 1742 3657 5169 7311 9100
0285 1751 3703 5368 7316 9163
0315 1783 3888 5471 7394 9290
0373 1808 3947 5636 7417 9300
0428 1843 4004 5767 7533 9356
0451 1934 4024 5828 7615 9488
0459 1998 4052 5906 7788 9590
0488 2298 4121 6008 7815 9648
0783 2326 4159 6079 7892 9750
0787 2374 4324 6120 7942 9870
0865 2410 4336 6402 8013 9936
0938 2451 4355 6453 8089 9989
1144 2497 4462 6682 8342
1190 2616 4504 6708 8582


## సౌర విద్యుత్ కేంద్రమే

>> ప్రజల ఇళ్లపై సౌరవిద్యుత్ ఉత్పత్తి, 100 శాతం సౌర విద్యుత్ గ్రామాలు ఏర్పాటు, ఎస్ సి, ఎస్ టి ఇళ్లపై 100 శాతం సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటు, పూర్తిస్థాయి సోలరైజేషన్ లో భాగంగాపాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని చేపట్టే పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు పూర్తిస్థాయిలో సౌరవిద్యుత్ వినియోగంలోకి తెచ్చేఅంశంపైనా అధికారులు సాధ్యాసాధ్యాలను వివరించారు. కేంద్ర పథకాలు, రాష్ట్రప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పిఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని మోడీ ప్రారంభించారు. ఏడాదిలో కోటి గృహాలు ఈ పథకం పరిధిలోకి తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా, 30 లక్షల ఇళ్లలో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే గృహ విద్యుత్ వినియోగదారులకు కేంద్రం భారీగా సబ్సిడీ ఇస్తోంది. 1 కిలో వాట్‌కి ఎనర్జీ (సోలార్ రూఫ్ టాప్)కి రూ. 50 వేలు ఖర్చు అవుతుండగా, రూ. 30 వేలు సబ్సిడీ రానుంది. అలాగే 2 కిలో వాట్లకు వ్యయం రూ. 1 లక్ష కాగా సబ్సిడీ రూ. 60 వేలు, 3 కిలో వాట్లకు పెట్టుబడి రూ. 1 లక్ష 45వేలు కాగా రూ. 78 వేలు సబ్సిడీ రూపంలో కేంద్రం ఇస్తుంది. రాష్ట్రంలో ఈ పథకానికి తమ సమ్మతి తెలుపుతూ ఇప్పటివరకు 6,33,045 మంది గృహ విద్యుత్ వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో పిఎం సూర్య ఘర్ పథకానికి 70,110 దరఖాస్తు చేయగా, 4,961 గృహాలపై ఇప్పటికే సోలార్ ప్యానెల్స్ అమర్చడం పూర్తయ్యింది. కుప్పం నియోజకవర్గంలో 50,314 ఇళ్లు సౌరవిద్యుత్ ఉత్పత్తికి అనుకూలంగా ఉండగా, 50,312 ఇళ్ల యజమానులు తమ అంగీకారం తెలిపారు. దీంతో కుప్పం నియోజకవర్గంలో 2 కోట్ల 66 లక్షల 15 వేల 521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం లభిస్తుంది. పిఎంఎస్‌జిఎంబివై కింద చేపట్టే కుప్పం రెస్కో ప్రాజెక్టుకు మొత్తం రూ. 286 కోట్లు వ్యయం అవుతుంది. ఇందులో రూ. 172 కోట్లు కేంద్రం నుంచి సబ్సిడీ రూపంలోనే వస్తుంది. మిగిలిన రూ. 114 కోట్లను లబ్ది దారులు రుణంగా పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైనా సోలార్ పలకలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వానికి 100 మెగావాట్లు సుమారు రూ.349 కోట్ల నుంచి రూ. 379 కోట్ల వరకు విద్యుత్ బిల్లుల రూపంలో ఆదా కానుంది. లక్ష యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో 2,186 ప్రభుత్వ కార్యాలయాలను సోలార్ రూఫ్ టాప్స్ కోసం గుర్తించడం జరిగింది.

19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేస్తే ఏడాదికి 2,62,252 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అయితే ఇందుకు రూ. 262.25 కోట్లు వ్యయం కానుంది. ఎన్టిపిసి విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున జివిఐ లేదా ఆర్థిక శాఖ గ్యారెంటీ ఇవ్వాలని నిర్ణయించారు. పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గృహానికి నెలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం కింద 20.38 లక్షల గృహ వినియోగదారులు లబ్దిపొందుతున్నారు. ఇప్పుడు ఈ గృహాలకు పిఎంఎస్‌జిఎంబివై కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ అమర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. అయితే 81 గృహాలకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు మెరుజులు లేదు. మిగిలిన 19 గృహాలకు ఫస్ట్ ఫేజ్ కింద పిఎంఎస్‌జిఎంబివై పథకాన్ని అమలు చేసేఅవకాశం ఉంది ఉందని అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో మొత్తం 132 గ్రామాలను సోలార్ విలేజ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ గ్రామాల్లో 100 శాతం ఇళ్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తాయి. సోలార్ గ్రామాలకు కేంద్రం రూ. 1 కోటి సాయం కింద ఇవ్వనుంది.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పథకం అమలుపై వేగంగా ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ బిల్లల భారం నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం ఆర్జించే అవకాశాన్ని ప్రజలకు కల్పించవచ్చని సిఎం అన్నారు. కేంద్ర పథకాలను వేగంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 55 వేల ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయని అధికారులు తెలపగా....వీటిలో ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు, వ్యక్తిగత వాహనాలకు విరివిగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వాహనాలకు తీసుకునే విద్యుత్ టారిఫ్ లను కూడా నిర్ణయించాలని అధికారులకు సూచించారు.



సోమవారం సచివాలయంలో చాగంటికి వెంకటేశ్వరుని ప్రతిమను అందిస్తున్న సిఎం చంద్రబాబు

## భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటి తరం తెలుసుకోవాలి: సిఎం

### విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేయండి: ప్రభుత్వ సలహాదారు చాగంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంచి చదువు, ఉద్యోగం, భవిష్యత్‌తో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. ఏది మంచి,ఏది చెడు అనే విషయాలపై విద్యార్థి,యువతలో ఆలోచనా జ్ఞానం వృద్ది చెందాలన్నారు.తనను సచివాలయంలో సోమవారం కలిసిన ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుతో విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నైతిక విలువలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని చాగంటిని కోరారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయొచ్చని అన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని... వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లితండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్నకాలంలో అనేకఅంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువల పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు. సుమతీ, వేమన శతకాలు, నీతికథలు, మంచి మాటలు, ప్రత్యేక క్లాసుల ద్వారా విద్యార్థులు, యువతలో విలువలు పెంచేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. విద్యాశాఖలో చేపట్టే కార్యక్రమాలపై ఇప్పటికే మంత్రి లోకేష్‌తో చర్చించానని చాగంటి కోటేశ్వరావు తెలిపారు. ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన తరువాత తొలిసారి తన వద్దకు వచ్చిన చాగంటి కోటేశ్వరరావు యోగక్షేమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటేశ్వరావును సిఎం శాలువాతో సత్కరించి, వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

**విజయవాడ,నవంబరు,25,ప్రభాతవార్తప్రతినిధి:** 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఈనెల 26వతేది మంగళవారం ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.1949 నవంబరు 26వ తేదీన కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను అడాప్ట్ చేసుకోగా 1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈనెల 26వతేదికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడంతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠికను చదివించాలని సూచించారు. అమరావతి రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో మంగళవారం ఉ.11.30 గం.లకు జరిగే రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రులు,అధికారులు తదితరులు పాల్గోనున్నారు. అలాగే జిల్లాల్లో జిల్లా కలక్టర్ల నేతృత్వంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జిల్లా మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు సమక్షంలో ఘనంగా నిర్వహించాలని సురేశ్ కుమార్ ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను ఈ 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రూ. 1987 కోట్ల నిధులు విడుదల

**విజయవాడ నవంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టింది.గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం 4 నెలల వ్యవధిలో రూ.1987.38 కోట్ల ఆర్థిక సంఘం నిధుల విడుదల చేసింది. ఆగస్టులో రూ.998.62కోట్లు, తాజాగా మరో రూ.988. 76 కోట్లు పంచాయతీలు, జిల్లా మండల పరిషత్తుల బ్యాంకు ఖాతాల్లో వేసింది. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన 15 వ ఆర్థిక సంఘం నిదులను గత వైకాపా ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో సర్పంచులు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ నిధులు స్థానిక సంస్థలకే ఇస్తామని చెప్పింది. ఆ మేరకు నిధులు చకచకా విడుదల చేసింది. దీంతో గత ఐదేళ్లలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లిని పంచాయతీలకు ఊపిరి వచ్చినట్లయింది. 4 నెలల్లో విడుదల చేసిన రూ.1987.38 కోట్లలో పంచాయతీలకు 70%, జిల్లా, మండల పరిషత్తులకు చెరో 15% చొప్పున కేటాయించారు.

## తగ్గించే ప్రసక్తి లేదు..

>> నవంబరు నుంచి 2025 జూలై మధ్య దీనిని పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు జరిగిన నష్టం, పరిష్కారానికి మార్గాలు అన్వేషించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటుచేసినట్లు వెల్లడించింది.

**పోలవరం నిర్మాణాలపై కొనసాగుతున్న విదేశీ నిపుణుల మేధో మథనం**

కట్ ఆఫ్ వాల్, గైడ్ బండ్ డిఫెక్ట్ లయబులిటీ కాల పరిమితి కింద ఉన్నాయని అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ ఖర్చుతో తిరిగి నిర్మించాలని పేర్కొంది. అధీకృత డ్రాయింగ్ మేరకు రాక్ ఫిల్ గైడ్ బండ్ అప్రోచ్ ఛానల్‌కు ఎడమ వైపున ఎలా ఉండాలో డ్యాం డిజైన్ రివ్యూ ప్యానల్ నిర్దేశించినట్టు వెల్లడించింది. 2019లో పోలవరం ప్రాజక్టును మేఘా సంస్థకు రూ.1548 కోట్లకు ఇచ్చారని, ప్రస్తుతం అగ్రిమెంట్ విలువ రూ.2077.79 కోట్లకు పెరిగిందని తెలిపింది.

### వారం - వర్జ్యం

తేది : 26-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.3.48
హస్త తె.4.34
వర్జ్యం : ఉ.10.54-12.42
దు.ఉ.8.41-9.26, 2)రా.10.08-10.53
శుభసమయం:ఉ.6.30-7.30,
2)సా.4.20-5.20
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఓర్పు, నేర్పులతో ముందుకు సాగుతారు.

**మిథునం:** పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

**కర్కాటకం :** చర్చల్లో పురోగతి ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** ఉద్యోగంలో స్వల్పమార్పులు చోటు చేసుకుంటాయి. కళారంగంలోని వారికి విదేశీ పర్యటనలు.

**కన్య :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. పెన్షన్ తాలూకు వ్యవహారాలు సానుకూలపడతాయి.

**తుల :** విదేశీ వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇతరులతో సంభాషించేటప్పుడు భాషాపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి.

**వృశ్చికం:** న్యాయరంగంలోని వారికి అనుకూలత. స్పెక్యులేషన్‌లో నష్టపోక పోవడమే లాభంగా పరిణమిస్తుంది.

**ధనుస్సు:** శత్రువర్గం యొక్క కుట్రలను తిప్పికొడతారు. పోటీతత్వాన్ని పెంచుకుంటారు.

**మకరం:** మీ కన్నా ఉన్నత శిఖరాలలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుంటారు. అదృష్టాన్ని ఏమాత్రం నమ్ముకోరు.

**కుంభం:** ప్రయోజనాలను ఆశించి కొందరు స్వార్థబుద్ధితో మీతో స్నేహాలను చేస్తారు.

**మీనం :** కోర్టుతీర్పులువాయిదాలలో ఉండడం ఆలోచింప చేస్తుంది. దూరప్రాంత విషయాలు అనుకూలంగా ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

>> న్నారు. నంద్యాలలో ఏనుగుల క్యాంపులు ఉన్నాయి. గండికోట, హార్స్ లీ హిల్స్‌ల్లో అద్భుతమైన కొండలు ఉన్నాయి. మన వారసత్వ సంపదకు తగిన ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. తిరుపతి దగ్గర గుడిమల్లం ఆలయం, కాకినాడ సమీపంలో ఉన్న కోరింగ మడ అడవులు, వన్యప్రాణి అభయారణ్యాలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయి. అయితే ఎక్కడ ఏమున్నాయి అన్న సమాచారం ప్రజలకు అందుబాటులో లేదు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందాలి అంటే అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టూరిజం స్పాట్స్ ఎక్కడ ఏమున్నాయి అనే విషయం ప్రజలకు తెలియాలి. న్యూజిలాండ్, ఉక్రెయిన్ లాంటి దేశాలు చలనచిత్ర మాధ్యమాన్ని అందుకు ఎంచుకుంటున్నాయి. సినిమాల ద్వారా పర్యాటక ప్రాంతాలకు తేలికగా ప్రచారం కల్పించవచ్చు. ఒక సినిమాలో ఒక స్పాట్ ను ప్రమోట్ చేస్తే అదే కరపత్రంగా మారుతుంది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా లాతూర్ ప్రాంతం నుంచి తిరుపతి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక రైలు కావాలి అని అడిగారు. ఆ ప్రాంతం నుంచి నిత్యం 1000 మంది వరకు శ్రీవారి దర్శనానికి వస్తారు. వారి కోసం రైల్వే శాఖ సమన్వయంతో యాత్ర బస్సుల మాదిరి సీజన్లవారీగా ప్రత్యేక రైళ్లు వేయించాలి. తద్వారా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించవచ్చు. కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక వెళ్లిన సందర్భంగా ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీశైలంకు కాలినడకన వచ్చే భక్తుల ప్రస్తావన తెచ్చారు. వారికి గతంలో సౌకర్యాలు ఉండేవి. ప్రస్తుతం వాటిని తీసేశారు. మహారాష్ట్రలో పాండురంగ యాత్రను అక్కడ ప్రజలు చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. క్రీస్తు పుట్టిన జెరూసలేం వెళ్లినా... వాటికన్ సిటీని సందర్శించినా చాలా క్రమశిక్షణతో ...ఎక్కడా అరుపులు, కేకలులేకుండా భక్తిభావంతో ప్రజలు మెలుగుతారు. మన దగ్గర దేవాలయాలు అంటే పిక్నిక్ స్పాట్స్‌లా మారిపోయాయి. ఆలయాల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అందులో భాగంగా మన సంస్కృతి విశిష్టతను అందరికీ తెలియచేయాలి. పల్లెల అభివృద్ధికి గ్రామ సభలు నిర్వహించినట్లు... ఆలయాల పవిత్రతను కాపాడటానికి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం వంటివి చేయాలి. ఆలయ ప్రాంగణాల్లో తిరిగేటప్పుడు ఎలా క్రమశిక్షణతో మెలగాలి, డ్రెస్స్ కోడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలి.

వీటితోపాటు దేశం గర్వించదగ్గనాయకుల ఇళ్లు, వారునడయాడిన ప్రాంతాలు, ఫ్రీడమ్, సోషల్ మూమెంట్స్ కు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి వాటిని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి హెరిటేజ్ ప్రాంతాలను గతపాలకులు తమస్వార్థానికి తవ్వుకుంటూ వెళ్లిపోయారు. అటువంటి వాటినిగుర్తించి, కాపాడుకోవడం చాలా అవసరం. అన్నింటికంటే ముఖ్యంగా పర్యాటకుల భద్రత చాలా అవసరమ"ని అన్నారు.

## ఇజ్రాయెల్‌పై హెజ్బుల్లా భీకర దాడులు

>> అవీవ్‌కు కూడా చేరినట్లు హెజ్‌బొల్లాప్రకటించింది. డ్రోన్ల సాయంతో చేసిన దాడులు అష్దోద్ నావల్‌బేస్‌ను ధ్వంసంచేసామని హెజ్‌బొల్లా వెల్లడించింది. ఆతర్వాత అధునాతన క్షిపణులను డ్రోన్లను ఏకకాలంలో మిలిటరీ లక్ష్యంగా దాడులుచేసామని గ్లిలాట్ ఆర్మీ నిఘా వేస్‌పైనా దాడులుచేసినట్లు ప్రకటించుకుంది.అంతకుముందు కూడా ఈ ఇంటెలిజెన్స్ బేస్‌పై దాడులుచేసినట్లు హెజ్‌బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ మిలిటరీకూడా 250వరకూ క్షిపణులు వచ్చాయని, యుద్ధంలో అత్యధిక సంఖ్యలో రావడం ఇదే ప్రథమం అనివెల్లడించింది. గతసెప్టెంబరు 24వ తేదీ ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాపై దాడులుప్రారంభించిన తర్వాత లెబనాన్‌నుంచి 350కిపైగా రాకెట్‌లు, క్షిపణులు దాడులుచేసినట్లు అంగీకరించింది. అంతకుముందురోజు ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా గుండెకాయలాంటినరపాంతంపై దాడిచేయడంతో 84 మంది చనిపోయారు. గత వారంరోజులుగా ప్రమాదకరమైన దాడులతో బీరూట్‌ను ఇజ్రాయెల్ అతలాకుతలంచేసింది ఆదివారం బీరూట్ ప్రాంతాన్ని పూర్తిగా రాకపోకలు సస్పెండ్‌చేసింది. భద్రత రూపేణా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. గత ఏడాది అక్టోబరునుంచి తలెత్తిన ఈ వివాదంలో ఇప్పటివరకూ 3754 మంది చనిపోయారు. ఇజ్రాయెల్ వైపునుంచి చూస్తే 82 మంది సైనికులు, 47మంది పౌరులు చనిపోయినట్లు అదికారికంగాకప్రకటించింది.

26-11Pg3exHMNWJQEKRV.qxd:26-11Pg3exHMNWJQEKRV.qxd 01/01/01 9:28 AM Page 1



# మాకు ఉద్యోగ భద్రత కల్పించండి



సిఎం చంద్రబాబు నాయుడుకు వినతి ఇవ్వడానికి సిఎం ఇంటివద్ద వేచివున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

### ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు

### సిఎం చంద్రబాబుకు వినతినివ్వడానికి యత్నాలు

**విజయవాడ, నవంబర్ 25, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఏపి సిఎం చంద్రబాబు నాయుడుకు తమ మొర వినిపించడానికి వారు యత్నించారు. సోమవారం సిఎం ఇంటివద్ద వేచి వున్నారు. ఈ సందర్భంగా ఏపిటిడబు ్యఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను పలు మార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఇక సిఎం చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని తమను ఆదుకోవాలని వినతించారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్‌కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహాదారులతో పాటు పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో విద్యుత్ రంగం కకావికలం :పివి రమేష్

**విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌పాలనలో విద్యుత్ రంగం కకావికలమైందని ప్రస్తుత ప్రభుత్వం సత్వరం దిద్దుబాటు తీసుకోవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో కోరారు. ఏపీ ప్రభుత్వం 2019 జూన్‌లో తొమ్మిదిమంది ఉత్పత్తిదారులకు చెందిన 23 పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందాలను రద్దు చేసింది. వాటి సామర్థ్యం 2132 మెగావాట్లు. అదే ప్రభుత్వం 2021 డిసెంబరులో సెకి ద్వారా ఒక డెవలపర్‌కు చెందిన 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. ఈ రెండు సందర్భాల్లోనూ తమ బాస్‌కు భారీ లబ్ధి చేకూర్చడంలో ఇద్దరు ఐఏఎస్ అధికారులు కీలకపాత్ర పోషించారు. ఈ పరిణామం విద్యుత్ సంస్థల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఈ కారణంగా వినియోగదారులకు సరఫరా చేసే విద్యుత్ ధరలు భారీగా పెరిగాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అని పేర్కొన్నారు.



కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రమందిస్తున్న కేశన శంకర్‌రావు తదితర బిసి నేతలు

# సమగ్ర కులగణనకు కలెక్టర్‌కు విజ్ఞాపన

**విజయవాడ, నవంబర్ 25, ప్రభాత'వార్త' :** కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయస్థాయిలో నిర్వహించ తలపెట్టిన జనగణనతో పాటే సమగ్ర కుల గణన జరపాలని, ఆతరువాతే రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశాకు విజ్ఞాపనను అందించారు. ఈ విజ్ఞాపన ద్వారా రాష్ట్ర ప్రభుత్వాని బిసి సంఘం తరపున అభ్యర్థించాలని కోరారు. 1931 తర్వాత ఇప్పటివరకు కులగణనన జరగలేదని, కులగణన సమగ్రంగా జరిపి జనాబా దామాషాలో రిజర్వేషన్లు, అన్ని ఆర్థిక అంశాలు, పలు పథకాలలో రాయితీలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బిసి కార్యదర్శి మేక వెంకటేశ్వరరావు, బిసి నేతలు చిప్పాడ చందు, మహంతి వాసుదేవరావు, ఆగడాల లతా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల జీవనోపాధులకు విఘాతం లేకుండా

# వన్య ప్రాణులను కాపాడుకోవాలి

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** వన్య ప్రాణులు పంటలను నాశనం చేయడం, ఈ క్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సమస్యను పరిష్కరించుకోవాల్సిన అవసరముందన్నారు ప్రజల జీవనోపాధులకు, ప్రాణాలకు విఘాతం లేకుండా వన్య ప్రాణులను కాపాడుకోవాలని ఉప అటవీ శాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు వ్యవసాయ భూముల్లోకి రాకుండా కందకాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి ఆ పథకం ద్వారా ఈ పనులను చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం అటవీ శాఖ ఉన్నతాధికారులతో వన్య ప్రాణుల సంరక్షణపై సమీక్షించారు. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ శ్రీ ఎ.కె.నాయక్ ఇటీవల చిత్తూరు జిల్లాలో ఒక ఏనుగు విద్యుత్ షాక్ తో చనిపోయిన ఘటనను వివరిస్తూ ఏనుగులు కుప్పం నుంచి శేషాచలం కొండల వైపు కదులుతూ వ్యవసాయ భూముల్లోకి రావడంతో ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 123 ఏనుగులు కుప్పం, పలమనేరు, చిత్తూరు అటవీ రేంజ్‌ల గుండా సంచరిస్తున్నాయి. ఈ ఏనుగులు రిజర్వ్ ఫారెస్టుల సమీపంలోని వ్యవసాయ భూముల్లోకి ప్రవేశిస్తూ ఉండటంతో పంట నష్టంతోపాటు మనుషులవన్యప్రాణుల ఘర్షణలకు దారి తీస్తోందని పీసీసీఎఫ్, ఫారెస్ట్ ఫోర్స్ అధికారి శ్రీ చిరంజీవి చౌదరి వివరించారు. అంతేకాకుండా పార్వతీపురం మన్యం జిల్లాలో 7 ఏనుగులు ఒక గుంపుగా.. మరో 4 ఏనుగులు ఇంకో గుంపుగా కూడా సంచరిస్తున్నాయని తెలిపారు. అడిషనల్ పీసీసీఎఫ్ వైల్డ్‌లైఫ్ డాక్టర్ శాంతి ప్రియా పాండే మాట్లాడుతూ దాదాపు 50 మంది శిక్షణ పొందిన ఎలిఫెంట్ ట్రాకర్స్, బేస్‌క్యాంప్ వాచర్లతో సహా అటవీ సిబ్బంది ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని.. సంఘర్షణలను నివారించడానికి జంతువులను అడవులలోకి తిరిగి పంపించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లైన్లను ఇన్సులేట్ చేసి తద్వారా వన్యప్రాణులకు.. ముఖ్యంగా ఏనుగులు ఎక్కువగా ఉండే మండలాల్లో విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదాన్ని నివారించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ అధికారులు రూపొందించిన సోలార్ కంచెలను వేలాడదీసే వినూత్న పరిష్కార మార్గాలను అమలు చేయాలన్నారు. రైతుల ప్రాణాలతో పాటు, వన్యప్రాణుల రక్షణకోసం చేపట్టాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలని ఆదేశించారు.

మరో వైపు పొలాల దగ్గర వేసుకున్న విద్యుత్ కంచెలకు వన్య ప్రాణులు చనిపోతున్న క్రమంలోంచారు. ప్రజలను రక్షించడంతోపాటు వన్యప్రాణుల భద్రతను చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

# కార్తిక చివరి సోమవారం శివ నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఈరోజు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. దీంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రముఖ శైవక్షేత్రాలన్నీ శివనామంతో మారుమోగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వదిలారు. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలతో పాటు ప్రముఖ ఆలయాల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. యాదగిరి గుట్టకు భక్తులు పోటెత్తారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి తదితర ఆలయాల్లో కార్తీక సోమవారం రద్దీ కొనసాగుతోంది. భక్తులు నదిలో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ శివాలయం శ్రీశైలంలో భక్తుల రద్దీ నెలకొంది. పాతాళగంగలో భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక స్నానాలు చేస్తున్నారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు స్వామివారం స్పర్శ దర్శనాన్ని రద్దు చేశారు. భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం కల్పిస్తున్నారు. ద్రాక్షా రామం, కుమారారామం, క్షీరారామం, భీమారామం, అమరారామం వంటి పంచారామ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. త్రిపురాంతకం, భైరవకోన, శ్రీకాళహస్తి, కపిలతీర్థం తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శివ నామస్మరణతో ఆలయాలో మారుమోగుతున్నాయి. విజయవాడ పున్నమి ఘాట్ వద్ద, కృష్ణా,గోదావరి సంగమ ప్రాంతంలో నేడు కార్తీక శోభ కన్పించింది. మచిలీపట్టణ(మంగెనపూడి), బాపట్ల సూర్యలంక, పేరుపాలెం బీచ్‌ల దగ్గర కార్తీక సందడి కన్పించింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భక్త జనం భారీగా తరలి వచ్చారు. భీమవరంలో సోమేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి ఆలయాలు కార్తీక శోభ కన్పించింది.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిపాదిత దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కేంద్రం కొత్తగా నిర్మించనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నమూనాను ప్రతిని "వార్త"సేకరించింది. విశాఖ నగరపాలక సంస్థ గతంలో రైల్వే నుంచితీసుకున్న భూములకు ప్రత్యామ్నాయంగా మూడసర్లోవలో 52ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించింది. విశాఖపట్నంలోని మూడసర్లోవలో రూ.149కోట్ల, 16లక్షల, 41వేల, 097రూపాయల,69పైసల వ్యయంతో నిర్మించ తలపెట్టిన దక్షిణ కోస్తా రైల్వే జీఎం కార్యాలయంలో తొలి రెండు బేస్మెంట్‌లను పార్కింగ్ కోసం కేటాయించగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో రియర్‌ఎంట్రి లాబీ, ఆడిటోరియం, కంట్రోల్ రూమ్, మహిళల, పురుషుల రూం, కిచెన్, డైనింగ్, సెక్యూరిటీ విభాగం, స్టోర్లను నిర్మిస్తున్నారు. మొదటి అంతస్తులో కమర్షియల్ విభాగం, వెల్ఫేర్ కార్యాలయం, సిపిఆర్ఓ విభాగం, జోనల్ కార్యాలయం, రెండో అంతస్తులో : ఎఫ్‌అండ్‌సి ఏఓ, ఎస్ఎస్ఇ, సేఫ్టీ, విభాగాలతో పాటు జోనల్ కార్యాలయం, జోనల్ కంట్రోల్ రూమ్, ప్రేమ్ రూమ్, మూడవ అంతస్తులో : స్వర్సా రూం,, స్టోర్ రూం, కంప్యూటర్ రిజర్వేషన్, కిచెన్, డైనింగ్, టెలీ ఎక్ఛైన్ కార్యాలయం, జోనల్ కంట్రోల్ రూమ్, ఫ్రీ కాన్ఫరెన్స్, కాన్ఫరెన్స్ రూములు, ఐటి విభాగం, నాలుగవ అంతస్తులో : ఫైనాన్స్, అకౌంట్స్, ఇంజనీరింగ్ విభాగాలతో పాటు గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీ, ఐదవ అంతస్తులో : ఆపరేటింగ్ విభాగం, కిచెన్ డైనింగ్, స్టాఫ్, స్టోర్, ఎడిజీఎం, డిజిఎం, జనరల్ మేనేజర్ కార్యాలయం, సమావేశ మందిరం, కాన్ఫరెన్స్, ఫ్రీ-కాన్ఫరెన్స్ హాలులు, జీఎం ఆఫీస్ సిబ్బంది, జీఎం ప్రవేశ ద్వారం, జీఎం కార్యదర్శి, ఆరవ అంతస్తులో : ఎస్‌అండ్‌టీ విభాగం, టీ/ కామన్ రూమ్, కార్యాలయ ప్యాసెజ్, ఏడవ అంతస్తులో విపత్తుల నిర్వహణ విభాగం, కార్యదర్శి, ఎంజీఎం సమావేశ మం దిరం, ఎస్‌డిఓఎం గది, చారిత్రాత్మక పత్రాలు, రి కార్డు రూమ్, పాంట్రీ, మెడికల్ స్టోర్ గదులు, ఎనిమిదో అంతస్తులో : పర్సనల్ విభాగం, కిచెన్, క్యాంటీన్, ఎగ్జిక్యూటివ్ డైనింగ్, ఎ స్టోర్ విభాగం, తొమ్మిదో అంతస్తులో : విద్యుత్, మెకానికల్, కాన్ఫరెన్స్, ఫ్రీ కాన్ఫరెన్స్ హాళ్లు



నిర్మిస్తున్నామన్నారు. కార్యాలయ నిర్మాణం పూర్తి అయ్యేసరికి రూ.158కోట్ల, 82లక్షల, 37వేల,727రూపాయల వరకు పెరిగే అవకాశం ఉందని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా రైల్వే జోన్ భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు రెండేళ్లు సరిపోవని ఎంత లేదన్నా మరో ఏడాది పట్టే అవకాశం ఉన్నందున, ఆ నిర్మాణాలకై వేచిఉండకుండ గతంలో నైరుతి రైల్వే జోన్ ప్రారంభించిన సమయంలో అవలంభించిన విధంగా ఖాళీ భవనాలను తాత్కాలికంగా అద్దెకు తీసుకుని కార్యకలాపాలను వెంటనే చేపట్టవలసిన అవసరం ఉందన్నారు.

# కుక్కల నియంత్రణకు ప్రభుత్వం కార్యాచరణ!

### - వాటికి సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు

**విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** వీధి కుక్కల నియంత్రణపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలో ఏటా 2 లక్షల మంది కుక్కల దాడిలో గాయపడుతున్నారు. వీరిలో చిన్నారులో ఎక్కువగా ఉంటున్నారు.పలువురు చిన్నారులు కుక్కలదాడుల్లో బలైపోయారు.రాష్ట్రంలో కృష్ణా ఎన్టీఆర్, విజయనగరం ,తిరుపతి, అనంతపురం, చిత్తూరు , నెల్లూరు అనకాపల్లి , గుంటూరు జిల్లాల్లో వీటి బెడద అత్యంత తీవ్రంగా ఉంది. గత తొమ్మిది నెలల్లో ఒక్కోజిల్లాలో 5 నుంచి 6 వేల మంది బాధితులు నమోదయ్యారుఈ క్రమంలో కుక్కలపై నిర్మూలన చట్ట రీత్యా నేరం కావడంతో వాటిని సంఖ్యను తగ్గించడం తప్పని సరిగా మారింది. కుక్కలను ఉద్దేశపూర్వకంగా వాటిని చంపడం నేరమైనందున జంతు నియంత్రణ నిబంధనలు 2023 ప్రకారం వాటి సంఖ్య పెరగకుండా సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాలి . యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ నిర్వహించాలి. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం రార్టీ ప్రభుత్వం ఈ కార్యక్రమాలు అమలు చేసింది .కొన్ని జిల్లాల్లో సంరక్షణ గృహాలూ నిర్వహించింది.అనంతపురం జిల్లాలో కుక్కలకు వసతి గృహాలు ఏర్పాటు చేసింది. వైకాపా ప్రభుత్వం వీటిని గాలికొదిలేసింది. బిల్లులు చెల్లించని కారణంగా శస్త్రచికిత్సలపై పట్టణ స్థానిక సంస్థలు చేతులెత్తేశాయి. 2022 లో దేశంలో అత్యధికంగా కుక్కకాట్లు నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. 346318 కేసులతో మహారాష్ట్ర 330264 కేసులతో తమిళనాడు మొదటి రెండో స్థానాల్లో ఉంటే 169378 కేసులతో ఏపీ మూడో స్థానంలో ఉంది. రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో వచ్చే ఏడాది మార్చిలోగా 201213 వీధి కుక్కల గర్భనిరోధక శస్త్ర చికిత్సలతో పాటు వ్యాక్సినేషన్ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. నగరాలు, పట్టణాల్లో 433751 వీధి శునకాలు ఉన్నట్లు అంచనా. వీటిలో 232538 కుక్కలకు ఆపరేషన్లు , వ్యాక్సినేషన్ చేసినట్లు గుణాంకాలు చెబుతున్నాయి. సమస్య తీవ్రంగా ఉన్న పట్టణాల్లో వీధి కుక్కలను పట్టుకొని వాటిని ప్రత్యేక వసతి గృహాల్లో సంరక్షించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రయోగాత్మకంగా జిల్లాకు ఒక సంరక్షణ కేంద్రం ప్రారంభించాలని భావిస్తోంది అనంతపురం జిల్లాలో మూతపడిన కేంద్రాలను తిరిగి ప్రారంభించాలని యోచిస్తోంది. వాటి సంఖ్యను అదుపు చేసేందుకు పెద్దఎత్తున గర్భధారణ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాలని నిర్ణయించి ప్రణాళికలూ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే శస్త్రచికిత్సలు చేసిన కుక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించింది. ప్రజలను హడలెత్తిస్తున్న శునకాల కట్టడికి చర్యలు తీసుకుంటోంది.



మీడియా సమావేశంలో సిపిఎం నేత బివిరాఘవులు ఇతరులు

# అదానీ ముడుపుల కేసు ఓ అంతర్జాతీయ కుంభకోణం

### - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అదాని ముడుపుల కేసు ఓ అంతర్జాతీయ కుంభకోణమని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆరోపించారు..భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ, బివి రాఘవులు, ఏపి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదాని ముడుపులు, విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రజల సమస్యలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తదితర అంశాలపై మాట్లాడారు. బివి రాఘవులు మాట్లాడుతూ.. రాజకీయాల్లో అవినీతిని రూపుమాపుతామని ప్రధాని మోడీ ప్రకటించిన సమయంలోనే ఈ కుంభకోణం జరిగిందని ఆయన తెలిపారు. దీనిలో అదానితో పాటు వైఎస్ జగన్ ను కూడా విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న విషయాలకు ఈడి, సిబిఐలను వినియోగించే మోడీ ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున అవినీతి జరిగితే ఇప్పటికీ స్పందించలేదని అన్నారు. అదాని ముడుపులు వలన ప్రజలపై భారీగా భారాలు పడబోతున్నాయని తెలిపారు. రానున్న కాలంలో లక్ష కోట్ల రూపాయిల భారం పడనుందని తెలిపారు. ఈ ముడుపుల కేసులో కేంద్ర ప్రభుత్వం ప్రముఖ పాత్ర వహించిందని అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్లో ఈ కేసుపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఈ ముడుపుల కేసులో జగన్ పై విచారణకు ఆదేశించాలని, అప్పటి ఒప్పందాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు మోపే సెకి ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నాశనం చేసే కుట్రలో భాగంగా అనకాపల్లిలో ఏర్పాటు చేయనున్న మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు.

# రఘురామా కస్టోడియల్ టార్చర్ కేసులో సిఐడి మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నరసాపురం మాజీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలన్న ఆయన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. సుదీర్ఘ వాదనల అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం విజయ్‌పాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సీబీఐ కస్టడీలో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారులపై కేసు నమోదు చేయాలంటూ రఘురామరాజు ఇటీవల గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి, సీఐడీ డీజీ సునీల్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని నగరపాలెం పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం గత నెలలో హైకోర్టును ఆశ్రయించగా విజయ్‌పాల్‌కు అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. బెయిలు ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. తాజాగా, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా ఊరట లభించలేదు.

# డిసెంబర్ మొదటి వారంలో ట్రస్టుబోర్డు!

### సభ్యుల జాబితా వల్ల జాప్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి నియామకం డిసెంబర్ మొదటి వారంలో జరగ వచ్చునని నాయకులు,ఆశావహులు ఊహ లోకాల్లో విహరిస్తున్నారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ పగ్గాలు మాజీ శ్రీకాళహస్తి మార్కెటింగ్ చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడుకు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో చెంచయ్యనాయుడు రెండు సార్లు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును కలసినట్లు సమాచారం.అయితే జనసేన,బిజెపి సభ్యుల జాబితాలను అందించలేదని తెలిసింది .శ్రీకాళహస్తి దేవాలయానికి బోర్డును నియమించాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆది నుంచి ప్రయత్నిస్తున్నారు. అయితే సరుబాట్లు, రిజర్వేషన్లు సమతౌల్యం చేసుకోవాల్సి ఉంది.ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఏ మాత్రం కసరత్తు చేస్తున్నారు. ఎవరెవరికి పదవుల అవకాశం కల్పించాలనే పరిశీలన చేసుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో గతంలో 15 మంది సభ్యులుండే వారు.అయితే ఈ సారి రెండు సభ్యుల సంఖ్య పెరిగింది.ఒకటి నాయిబ్రాహ్మణులకు మరొకటి బ్రాహ్మణ సేవా సమాజానికి అవకాశం కల్పించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి లో అవకాశం కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వత్తిడి పెరుగుతుంది. ముఖ్యంగా తిరుపతి,చిత్తూరు జిల్లాల నుంచి కూడా శాసనసభ్యులు తమకు అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ నాయకులపై వత్తిడి పెంచుతున్నారు.



## కార్తిక మాసం చివరి సోమవారం

# అంచనాలకు మించి భక్తులు

### సంస్కరణలతో ప్రతి భక్తునికి సుదర్శనం

**శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త** కార్తీకమాసం అంటే మహిళా భక్తులకు ఎంతో భక్తిభావం. కార్తీకమాసంలో శివాలయంలో దీపం వెలిగిస్తే ముక్తిమార్గం అని భావిస్తారు. అయితే ఈ ఏడాది కార్తీకమాసం నాల్గవ సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. ఇటీవల కొత్త ప్రభుత్వం కొత్త నాయకుడు పలు సంస్కరణలు చేపట్టారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ టి.బాపిరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణతో దళారుల దందాకు బ్రేక్ పడింది. ఒకే దారితో భక్తులను అనుమతించటంతో గంటల తరబడి గేట్ల వద్ద నిరీక్షిస్తున్న భక్తుల ఓపిక నశించింది. కార్తీకమాసంలో సోమవారాలు ఆలయాలు మహిళా భక్తులతో దీపాల శోభతో కళకళ లాడాయి. నాలుగోసోమవారం భక్తులు సునామిలా తరలి వచ్చారు.ఆదివారం రాత్రి నుంచే శ్రీకాళహస్తికి భక్తులు కదలి తరంగల్లా కదలి వచ్చారు. సోమవారం వేకువ జాము నుంచే ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ కార్తీక మాసం ప్రాధాన్యతను గుర్తించిన ఇఓ బాపిరెడ్డి ముందస్తు ప్రణాళికలు రూపొందించుకున్నారు. తమ సిబ్బందిని అప్రమత్తం చేసారు.తాను స్వయంగా ఓ సామాన్య భక్తుని వలె పరిశీలించుకున్నారు. దాంతో దళారుల ఆట కట్టింది. కనబడితే చాలు జైలే అన్నట్లు వ్యవహారిస్తుండటంతో వచ్చిన భక్తులు సుదర్శనం చేసుకోవాటానికి వీలైంది. పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు శివాలయాలకు నిలయంగా ఉంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీకమాసం నెలరోజులు మహిళా మనోభావాలకు అనుగుణంగా దీపాల ఏర్పాటుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. ప్రత్యేకంగా రెండవ గోపురం వద్ద షెడ్డును ఏర్పాటు చేసారు.

అలాగే భక్తులకు సాంస్కృతిక కళావేదికను ఏర్పాటు చేసి కళాకారులకు ప్రోత్సహించుటకు వేదికను ఏర్పాటు చేసారు.

# 30న స్వర్ణముఖి హారతులకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రంలో జీవనది స్వర్ణముఖి నదిలో 2019 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ' హారతులకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఈ నెల 30న అమావాస్య రోజున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి సోమవారం వివరించారు.ఆలయ ఇఓ పలు మార్లు ఆలయ అర్చకులతో చర్చించిన మీదట తేదీ ఖరారు చేసినట్లు వివరించారు. అమావాస్య పర్వదినాన నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.సోమవారం జలవినాయకుని ఆలయం వద్ద ఘాట్‌లో పందిళ్ళు వేస్తున్నారు. అలాగే గతంలో ముందు గొడుగులు ఏర్పాటు చేసే వారు. ఈ సారి మార్పులు చేర్పులు చేసినట్లు ఇవో బాపిరెడ్డి తెలిపారు.

**ప్రతిష్టాత్మకంగా స్వర్ణమ్మ హారతులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు.ఈ నెల 30 శనివారం భారీ ఎత్తున నిర్వహించుటకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారథ్యంలో ఈ నెల 30న స్వర్ణముఖి నదిలో హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ వారి సహచరులు ప్రణాళికలు రూపొం దించారన్నారు. స్వర్ణమ్మ హారతులు శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఓ స్వర్ణ అక్షరాలతో లిఖించదగినదని ఇఓ అభిప్రాయపడ్డారు. ఈ నెల 30న అమావాస్య రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తారన్నారు.ఈ నేపథ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. రద్దీ రోజుల్లో అందరికి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం సాయంత్రం కూడా మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారన్నారు.



స్వర్ణముఖి నదిలో ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

**ప్రతి ఏడాది స్వర్ణమ్మకు పుష్కరాలే . . .** సాధారణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే జీవనది స్వర్ణముఖి నది కి ప్రతి ఏడాది పుష్కరాలే అన్నట్లు నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసారని 2019లో మొదటిసారి నిర్వహించారన్నారు. ఈ ఏడాది వేలాది మంది తరలి వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా హారతులివ్వటానికి తిలకించటానికి అవకాశం కల్పించబడుతుందన్నారు.కార్తీక మాసంలో నదిలో దీపం వెలిగించాలన్న మహిళల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఇఓ వివరించారు.

వార్త

మేధావులు తమ మేధను చదువుకోవటానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.

-హెచ్.డబ్ల్యు. బీచర్

# అసంపూర్తి! అసంతృప్తి!!

ప్రపంచ పర్యావరణ పరిరక్షణార్థం వర్ధమాన దేశాలకు సహకారం రీత్యా నిధుల పెంపు కార్యాచరణ ఒక అడుగు ముందుకు కదిలింది. పర్యావరణ నిధుల పెంపు, కాల వ్యవధి పొడిగింపు ప్రధాన లక్ష్యంగా అజర్‌బైజాన్ 'బాకూ' పట్టణంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన 'కాప్ 29' సదస్సు నిర్ణయాలు వెలువడ్డాయి. అభివృద్ధి చెందిన దేశాల నుంచి 300 మిలియన్ డాలర్ల నిధులను సమకూర్చేందుకు సమాయత్తమైంది. దీనిపై భారత్, సౌదీ అరేబియాతో పాటు నైజీరియా, బొలీవియా వంటి దేశాలు పలు అభ్యంతరాలను లేవనెత్తాయి. కేవలం ఆర్థిక విషయాలకే పరిమితమౌతుందన్న సదస్సులో సభ్యదేశాలు ఇతరత్రా అంశాలు కూడా లేవనెత్తారు. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న వాతావరణ సవాళ్లను, తీవ్రతను పర్యావరణ ప్యాకేజి ఏమాత్రం పరిష్కరించదని భారత్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ప్రధాన అజెండా అంశాలు పక్కకు జరుగుతాయనే భయపడ్డారు. కానీ తుది నిర్ణయం తీసుకోగలిగారు.

శిలాజ ఇంధనాలపై ఆధారపడకూడదని, బొగ్గు వినియోగాన్ని తగ్గించాలని మిథేన్ లాంటి కర్బన ఉద్గారాలను తగ్గించాలని సదస్సులో చర్చ జరిగింది.

తొలినాటి ఒప్పందం మేరకు వర్ధమాన దేశాలకు సంపన్నదేశాలు 2009లో 100 బిలియన్ డాలర్లు సమకూర్చేందుకు నిర్ణయం జరిగింది. ఆ విధంగా ఇంత వరకు నిధులు అందాయి. కాగా ఆ గడువు 2024తో తీరిపోతుంది. అందుకనే మళ్లీ నిధుల పెంపు గడువు అన్న అంశాలపై చర్చసాగింది. నిధుల పెంపు ఏకపక్షంగా జరిగిందన్న ఆరోపణలపై ప్రతిష్టంభన 'కాప్ 29' తీర్మానాలతో కాస్త చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం నాటికే సదస్సు పూర్తి కావాల్సి ఉండగా అనేక అంశాల మీద చర్చ కొనసాగి ఆదివారం నాడు ముగిసింది. కొత్తగా న్యూ కాంటిఫైడ్ ఆఫ్ క్లైయిమేట్ ఫైనాన్స్ (ఎన్ సిక్యూజి) పేరిట అభివృద్ధి చెందిన దేశాల నుంచి 600 బిలియన్ డాలర్‌లకోసం కేవలం 300 మిలియన్ డాలర్లపైనే నిర్ణయం జరిగింది. భారత్ ప్రతినిధి చందన రైనా ఈ నిర్ణయం ఏకపక్షమని శిలాజ ఇంధనాలు, గత నిర్ణయాల ప్రగతి వంటి అంశాలపై సమగ్ర చర్చ జరగకుండా నిర్ణయించడం సిబిడిఆర్, ఈక్విటీ సూత్రాలకు విరుద్ధమని చెప్పకనే చెప్పారు. ఈ నిర్ణయాలపై మరింత చర్చ అవసరమని అభిప్రాయపడ్డారు. తాజా ఒప్పందానికి దారి తీసిన పరిస్థితులపై విస్తృత చర్చ జరగాల్సి ఉండగా కొన్ని దేశాలకు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

గ్లోబల్ వార్మింగ్ కారణంగా చిన్న ద్వీప దేశాలలో / వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. సముద్రాల ఆటుపోట్ల, ప్రకృతి విపత్తులను తట్టుకోవడం ఆయా దేశాలకు సాధ్యం కాని పని. అందుకే వర్ధమాన దేశాలకు అభివృద్ధి చెందిన దేశాల నిధులు అవసరమవుతున్నాయి. నిధుల కేటాయింపు, సమీకరణ విషయంలో 'కాప్' సదస్సు నిర్ణయాలు రుచించక సదస్సును చిన్న ద్వీపద దేశాల సమాఖ్య ప్రతినిధులు బహిష్కరించారు. ఈ విషయంలో ఇక చర్చలకు తావు లేదన్న విషయం గ్రహించి వారు సభలోనుంచి నిరసనగా బయటకు వెళ్లిపోయారు. సుస్థిర భవిష్యత్తుకు వాతావరణ మార్పుల విషయంలో స్థిర నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ అంశాలను 'కాప్-29' డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పర్యాటకరంగం అభివృద్ధిలో సభ్యదేశాల మధ్య సహకారం ఉన్నట్లే పర్యావరణ పరిరక్షణలో కూడా పరస్పర అవసరాలను గుర్తించాలని 'కాప్' సదస్సు హెచ్చరించింది.

మానవాభివృద్ధిపై పెట్టుబడుల ద్వారా ఇంధన సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. అందుకే వర్ధమానదేశాల పర్యావరణ సమస్యలను పరిష్కరించేందుకు నిధుల అవసరం ఎక్కువగా ఉంటుంది.

80శాతం కర్బన్ ఉద్గారాలు తగ్గిస్తే వాతావరణ భూతాపాన్ని అదుపులో ఉంచవచ్చని కూడా సదస్సులో పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాల వైఖరి స్పష్టమవకపోవడం విశేషం.

ఇండియా స్టాండప్ ఆఫ్ గ్లోబల్ సౌత్ కోసం కొత్త కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ (ఎన్‌క్యూజీ) ప్రవేశ పెట్టడం సభ్యులు ప్రశంసించారు. కొత్త ప్రమాణాలను నిర్ణయించడంలో సభ్యదేశాల పాత్రలను నిర్వచించే విధంగా ఈ సదస్సు జరిగినట్లు భావిస్తున్నారు. వర్ధమాన దేశాల కోసం వనరుల సమీకరణ 2035 నాటికి మరింత పెరగాలని నిర్ణయించింది. వర్ధమాన దేశాలకు తగు మొత్తంలో ఆర్థిక సహాయం అందించేందుకు అభివృద్ధి చెందిన దేశాలు ముందుకు రాకపోవడంపై పలు దేశాలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పర్యావరణ ప్యాకేజీని ప్రకటించే ముందు సభ్యుల సూచనలు తీసుకోవాల్సి ఉందని భారత్ తదితర దేశాలు అభిప్రాయపడ్డాయి.

> రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

> విధిని, వాస్తవాన్ని మరచి దారి తప్పితే అధోగతి తప్పదు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## రియల్ మోసాలు

ప్రజలు తమ కష్టార్జితాన్ని రేపటిపై ఆశతో భూములపై పెట్టుబడి పెడుతున్నారు. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అటువంటి తరుణంలో నేడు చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు ప్రజల్ని మోసం చేస్తున్నారు. మొన్న ఒక రియల్ ఎస్టేట్ కంపెనీ దివాలా తీసింది. నిన్న ప్రముఖ కంపెనీ దివాలా తీసిన సంఘటన చూశాం. ఇలా పేద మధ్య తరగతి ప్రజలు నోరు కట్టుకుని దాచినడబ్బుని కొల్ల గొడుతున్నారు. సదురు రియల్‌వ్యాపారులు. అత్యాశకు పోయి అమ్మిన సైట్లను తిరిగి రిజిస్ట్రేషన్ల చేయడం. అసలు పని మొదలు పెట్టకుండా ప్రి బుకింగ్ అంటూ ప్రజల వద్ద డబ్బు వసూలు చేస్తున్నారు. ఇకపై ఇటువంటి వారిని గుర్తించి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలి. ఇటువంటి వ్యాపారాలకు సినీ నటులు కూడా దూరంగా ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పాదచారుల కష్టాలు

నగరంలో చాలా చోట్ల నడవడానికి ఫుట్‌పాత్‌లు అసౌకర్యంగా ఉంటున్నాయి. చిన్నపాటి వర్షానికే పొడుగుబండ రాళ్ల మధ్య నాసిరకం సిమెంట్ పైకి తేలిన కారణంగా పెచ్చులూడి నడకదారి అస్తవ్యస్తంగాఉంది. పాదచారులకు గాయలై ఆస్పత్రిపాలవుతుంటారు. మరికొన్ని ప్రదేశాలలో ఇటుక, సిమెంట్ కుంగిపోయి ఒడిదడుకులుగా ఉంటుంది. కావున సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించగలరు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## కంచెలతో సమస్య పరిష్కారం అవుతుందా?

మణిపూర్ మండిపోతున్న వేళ కేంద్రం అనుసరిస్తున్న మౌనవ్రత వైఖరి సహేతుకంగా లేదు. పైపెచ్చు మయన్మార్ తోను ,ఆగ్నేయాసియాతో ముఖద్వారంగా ఉన్న మణిపూర్‌లో ఆధిపత్య భావజాలలు కల్పించడం కేంద్రం అనుసరిస్తున్నా అలౌకికవైఖరి దేశానికి శ్రేయస్కరం కాదు. ఆధిపత్య మత భావనలకు చోటివ్వడం అంత మంచిది కూడా కాదు. మైదాన ప్రాంతం 89 శాతం ఉండే మణిపూర్‌లో మయితీలు సకల సౌకర్యాలను పొందుతూ కూడా తమకు గిరిజన హోదా కావాలని కోరడం, శాసన సభలో ఎక్కువ సంఖ్యను కలిగి ఉండి అన్ని తమకే కావాలి అని అడగడం ఆధిపత్య భావజాలనికి దారి తీస్తుంది.

-భారత అవినాష్, జనగామ

## జరభద్రం

నేడు మరింత ఆదాయం కోసం పార్ట్ టైం ఉద్యోగాల వైపు చూస్తున్నారు అనేకమంది. ముఖ్యంగాఇళ్లల్లో ఉండే గృహిణులు,సంబంధిత ప్రకటనలుఇచ్చినవారిని సంప్రదించగానే సైబర్ నేరగాళ్లు రంగంలోకి వచ్చేసి ఒక లింక్ పంపి వాటిపైన క్లిక్ చేసి వాటిలో మీ వివరాలు పొందుపరచమని చెబుతారు. నిజమేనని నమ్మితే ఇక అంతే సంగతులు. మీ అకౌంట్‌లోని డబ్బులు ఊడ్చేస్తారు. మరికొందరు ఉద్యోగం కోసం కొంత సొమ్ము చెల్లించమని అడుగుతారు. అలా ఒకటికి నాలుగుసార్లు డబ్బులు పంపిన తరువాత ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేస్తారు. కాబట్టి నిజమైన సంస్థల్ని గుర్తించి తెలివిగా ఆలోచనచేసి పొరపాటునకూడా ఎటువంటి లింక్‌లపైనా క్లిక్ చేయకూడదు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## కృత్రిమ వర్షం ఎప్పుడు ?

ఢిల్లీ మహానగరం గత కొన్నివారాలుగా వాయుకాలుష్య ద్వారా రాబోయే ముప్పుకు కృత్రిమ వర్షం ఒక మార్గం కావొచ్చు. గానీ వాటి అమలుకు ఏ ఇతర కారణాలు ఉన్న , ఆర్థిక ఆమోదానికి ఇంకా సమయం లేదు. ప్రాణాలు పోతేనే అత్యవసరం కాదు. అయితే పర్యావరణం మనందరి ద్వారా ఇలా మారింది. ఈ నగరమే కాదు ఇతర ముఖ్యనగరాల్లో పరిస్థితికి ముందు చర్యలు అవసరం. కార్పొరేషన్, పర్యావరణ శాఖలు యుద్ధ ప్రాతిపదకన వాటిని చేపట్టి ప్రతీ పౌరుని హెచ్చరించే స్థితిలో నిర్లక్ష్యాన్ని చట్టం ద్వారా కట్టుదిట్టం చేయాలి. ప్రకృతి మన జీవనం కోసం గానీ దాని వినియోగం మన బాధ్యతే.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## భారం పడుతుంది

కొత్త ప్రభుత్వం ఆస్తి పన్నుపై కొత్త నిర్ణయం తీసుకుంది. గతంలో ఆరు నెలలుకు యేడాదికి ఒకసారి చెల్లించే ఆస్తిపన్ను ఇకపై నెలనెలా కట్టాలని ప్రతిపాదించింది. కానీఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.వాటినికూడా పరిగణనలోకి తీసుకోవాలి. పేద, మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారం పడుతుంది. చిన్నాచితకా ఆదాయం వారికి ప్రతీనెలా పన్ను వెసులుబాటు కాదు. అదీకాక మళ్లీ ఈ పన్ను కట్టుటకు మీ సేవలను ఆశ్రయించాలి. దానికి కొంత రుసుము చెల్లించాలి. ప్రతినెలా బిల్లు లు పంపడం, వసూలు చేయడం వల్ల సిబ్బందికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కావునా ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై పునరాలోచించాలి. 6నెలలకు ఒకసారి పన్నులు వసూలు చేయాలి.

-ఎన్.సుధీర్ గౌడ్, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# అమెరికా సబ్సిడీలతో పత్తిరైతుల సంక్షోభం!

**ప్రపంచ వాణిజ్య సంస్థలో ఆమోదానికి అనుగుణంగా అమెరికా వ్యవసాయ సబ్సిడీలను తగ్గించ కుండా మోసపూరితంగా పెద్దఎత్తున తన భూఎస్టేట్దారులకు సబ్సిడీలు ఇస్తున్నది. అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన దేశాలు మాత్రం అంగీకరించిన మేరకు సబ్సిడీలు తగ్గించాలని వత్తిడిచేస్తున్నది. భారతదేశం వ్యవసాయ సబ్సిడీల తగ్గించడం లేదని, మద్దతు ధరల సబ్సిడీలను కూడా ఇస్తున్నదని ఇది అంతర్జాతీయ వాణిజ్యసంస్థ నిర్ణయాలకు వ్యతిరేకమని వాదిస్తున్నది. అమెరికా సబ్సిడీల వల్ల మన దేశ రైతులు నష్టపోతున్నా, భారతప్రభుత్వం మాత్రం ఎటువంటి వ్యతిరేకత వ్యక్తం చేయలేదు. భారత పత్తిరైతాంగంతో పాటు అనేకదేశాల పత్తిరైతుల నష్టాలకు, సంక్షోభానికి అమెరికా పెద్దఎత్తున పత్తికి ఇస్తున్న సబ్సిడీలే కారణం.**

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచవ్యాప్తంగా 3,30,35 హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారు. వంద మిలియన్ల కుటుంబాలకు జీవనోపాధిగా ఉంది. 2030-31సంవత్సరం నాటికి ప్రపంచ పత్తి ఉత్పత్తి1413 మిలియన్ల బేల్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2022-23లోపత్తివ్యాపారం 48.7 మిలియన్ల బేల్లకు చేరింది. ఇది 2031-32 సంవత్సరం నాటికి 53 మిలియన్ల బేల్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 230 మిలియన్ల మంది ఉపాధి పొందుతున్నారు. వెనుకబడిన దేశాల్లోని ఏడుశాతం కార్మికులు ఈరంగంలోనే పనిచేస్తున్నారు. ఈ రంగంలోని 75 దేశాల్లో 150 మిలియన్ల ఉద్యోగులను కలిగి ఉంది. పత్తిఉత్పత్తిలో భారతదేశం, చైనా, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్ దేశాలు మొదటి ఐదుస్థానాల్లో ఉన్నాయి. పత్తిసాగులో భారతదేశం మొదటిస్థానంలో ఉంది. ప్రపంచ పత్తిసాగులో 37శాతం కలిగి ఉంది. తెల్లబంగారంగా పిలవబడిన పత్తి సేద్యం నేడు భారతదేశంతోపాటు అనేక వెనుకబడిన దేశాల్లో తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉండటంతో, ఆదేశాల్లోని రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తిసేద్యం సమస్యగా మారుతున్నది. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలు, పత్తి రైతులకు అమెరికా ప్రభుత్వ పెద్ద ఎత్తున సబ్సిడీలేకారణం. అమెరికాలో 8,100 మంది పత్తి రైతులు ఉన్నారు. పత్తి రైతు సగటు పొలం విస్తీర్ణం 624 హెక్టార్లు. ప్రపంచ పత్తి ఉత్పత్తి, ఎగుమతుల్లో అమెరికా అగ్రస్థానంలోఉంది.2020లో ప్రపంచ పత్తి ఉత్పత్తిలో దాని వాటా 14.5 శాతంకాగా, 85శాతం ప్రపంచపత్తి ఎగుమతిలో 35శాతం అమెరికాదే. అమెరికా పత్తి ఉత్పత్తిదారులకు 1933 నుండి 18వ వ్యవసాయ చట్టం కింద అనేక పద్ధతుల్లో ప్రభుత్వం నుంచి మద్దతు పొందుతూఉన్నారు. 1930, 1933 సంవత్సరాల్లో మహామాంద్యం సమయంలో పత్తి ధరలు తగ్గటం, రైతు ఆదాయం తగ్గటంతో సహాయం అందించేందుకు మొదటి వ్యవసాయ సర్దుబాటుచట్టం చేయబడింది. దీనిద్వారా రైతులకు మద్దతును అందించింది. అది మార్కెట్ రుణాలు, పంటనష్టం చెల్లింపులు, బీమా రాయితీలు, బడ్జెట్ కేటాయింపుల రూపంలో ఉంది. అమెరికా 1995-2020 మధ్యకాలంలో40కోట్ల, 10లక్షల డాలర్ల పత్తి సబ్సిడీలను రైతులకు (భూక్షేత్ర యజమానులకు) అందించింది. సబ్సిడీ పొందిన వారిలో 10శాతంగా ఉన్న పెద్ద భూక్షేత్ర యజమానులు, కార్పొరేషన్లు సబ్సిడీ మొత్తంలో 82శాతం పొందారు. పెద్ద వ్యవసాయ క్షేత్రాలైన ట్రైలర్ఫ్రామ్స్, బల్మోరల్ఫార్మింగ్పార్టనర్షిప్ వంటివి ప్రతిఒక్కటి 20 లక్షల డాలర్లపైగా సబ్సిడీలు పొందాయి. అమెరికాలోని ప్రతి పత్తిరైతు ఏటా 85 లక్షలరూపాయల సబ్సిడీ పొందుతున్నాడు.2014 వ్యవసాయ చట్టం ప్రకారం పత్తి రైతులకు భారీ బీమా రాయితీల ద్వారా భూక్షేత్ర యజమానులకు అమెరికా ప్రభుత్వం మద్దతు అందించింది. అంతర్జాతీయంగా పత్తిధరలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా 2016లో భూయజమానుల నుంచి వత్తిడి పెరగటంతో, పత్తి జిన్నింగ్కాస్టేర్ (సిజీసీఎస్) కార్యక్రమం ద్వారా విత్తన, పత్తిధర నష్టం కవరేజీ (పీఎల్సీ) మార్కెట్ సులభతర కార్యక్రమం వంటి అనేక మద్దతు చర్యలను పత్తిరైతులకు అందించింది. జిన్నింగ్కాస్టేర్కింద, పత్తి జిన్నింగ్ ఖర్చులు తగ్గించటానికి అమెరికా ప్రభుత్వం పత్తి సాగుదార్లకు 3కోట్ల, 26లక్షల డాలర్లు అందించింది. కొవిడ్ సమయంలో ఆర్థిక అనిశ్చిత కారణంగా పత్తి రైతులకు ధరల హెచ్చుతగ్గుల నుండి అదనపు రక్షణ కల్పించింది. పత్తి రైతులకు అమెరికా ఇస్తున్న రాయితీల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో పత్తి ధరలు తగ్గుతున్నాయి. 1995లో పౌండ్ (0.45గ్రా ములు) పత్తిధర



0.981 డాలర్ల నుండి 0.48 అమెరికా డాలర్లకు తగ్గింది. 2020లో కూడా ఇదే పౌండ్కు 0.70 అమెరికా డాలర్లు మాత్రమే. ఇది 25సంవత్సరాల ధరకన్నా తక్కువ. భారతదేశంలో కోటి 29లక్షల, 57ఎకరాల్లో ఉన్న పత్తిసేద్యం ఉంటే 2023 నాటికి 127 లక్షలకు పడిపోయి, 2024 నాటికి 108 హెక్టార్లకు తగ్గింది. దేశంలో 90 లక్షల మంది పత్తిరైతులున్నారు.ఐదు కోట్లమంది ఉపాధి పొందుతున్నారు. సగటు సేద్యపు భూమి 1.2 హెక్టార్లు. పత్తిసాగులో ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉంది.సాగులోమొదటి స్థానంలో ఉన్నా, ప్రపంచ దిగుబడి మాత్రం చాలా వెనుకబడి ఉంది. ప్రపంచ దిగుబడి హెక్టార్కు 800 కిలోలు ఉండగా, భారతదేశంలో మాత్రం 480కిలోలు మాత్రమే. ఒకప్పుడు భారతదేశంలో తెల్లబంగారంగా పిలవబడిన పత్తిసేద్యం నేడుతీవ్ర సంక్షోభంలో ఉంది. సేద్యపు ఖర్చులు నిరంతరంపెరుగుతూ ఉండటం, నాణ్యమైన విత్తనాలు లభించక ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవటం, విదేశీ విత్తనాల వల్ల తెగుళ్ల పంటలకు నష్టం జరగటం, పంటకు న్యాయమైన ధర లభించకపోవటం, ప్రభుత్వ కొనుగోళ్ల సంస్థలు అలంకార ప్రాయంగా మారటం, ప్రైవేట్ పారులు సిండికేట్‌గా మారి ధర తగ్గించటం, ఫలితంగా రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోవటం సంక్షోభ కారణంగా ఉంది. సంక్షోభంలో ఉన్నరైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అమెరికాలో పత్తి సేద్యానికి లక్షల సబ్సిడీలు ఇస్తుంటే, భారత ప్రభుత్వం మాత్రం ఎఫ్‌సిఐ కొనుగోలు చేసిన పత్తివిక్రయించగా వచ్చిన నష్టం మొత్తాన్ని సబ్సిడీ చెబుతున్నది. ధరలు తగ్గినప్పుడు ఆ నష్టాన్నిఅమెరికా ప్రభుత్వం రైతులకు చెల్లిస్తే, భారత ప్రభుత్వం పత్తిని కూడా రైతుల నుండి కొనుగోలు చేయటం లేదు. భారత పాలకుల విధానాలవల్ల అంతర్జాతీయ మార్కెట్లో పత్తి విక్రయాల్లో పోటీపడలేక దేశంలో పత్తి నిల్వలు పేరుకుపోయాయి. వాణిజ్యంపై సాధారణ ఒప్పందం (గాట్) అనేది అనేక దేశాలమధ్య ఒకచట్ట బద్ధమైన ఒప్పందం. దీనిపై 1947న జెనీవాలో23 దేశాలు సంత కాలు చేశాయి. ఇది బడాపెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాల కోసం ఏర్పడింది. 1947-1993 వరకు ఎనిమిది రౌండ్ల వాణిజ్య చర్చలు నిర్వహించింది. ఉరుగ్వేలో 1986 నుండి చర్చలు కొనసాగి 1993న ముగిశాయి. ఈ చర్చల్లో అనేక ఒప్పందాలు జరిగాయి. 1994లో మొరాకోలోని మర్రకేష్లో అధికారికంగా వాటికి ఆమోదం జరిగింది. వాటిల్లో వ్యవసాయ ఒప్పందం కూడా ఒకటి. ఆమోదించిన ఒప్పందాల్లోభాగంగా 1995 ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పడింది. ఒప్పందాల అమలు దీని పర్యవేక్షణ కింద జరుగుతాయి. వ్యవసాయ ఒప్పందం ద్వారా అభివృద్ధిచెందిన దేశాలు 2000 సంవత్సరంలోపు సబ్సిడీలు ఎంతశాతం తగ్గించాలి, అభివృద్ధి చెందుతున్నదేశాలు 2004 ఎంత తగ్గించాలన్న నిర్ణయం జరిగింది.ఎక్కువ వెనకబడిన దేశాలు ఎలాంటి తగ్గింపులు చేయనవసరంలేదు. ప్రపంచవాణిజ్య ఒప్పందంలో వ్యవసాయ సబ్సిడీలు మూడురకాలు గ్రీన్బాక్స్, బ్లూబాక్స్, రెడ్బాక్సు. గ్రీన్బాక్స్ద్వారా ఇచ్చే సబ్సిడీలకు పరిమితిలేదు. ఇవి వ్యవసాయ సబ్సిడీలు, వాణిజ్యపరిమితికి లోబడి ఉండాలి. పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయానికి పెట్టుబడి రాయితీలు, రైతుశిక్షణకార్యక్రమాలు, తెగుళ్ల,వ్యాధుల నియంత్రణ, ప్రకృతి వైపరీత్యాలు, పంటల బీమా వంటి వాటికి పరిమితి లేకుండా సబ్సిడీలు ఇవ్వవచ్చు. అమెరికా ఈగ్రీన్బాక్సు ద్వారాపైన పేర్కొన్న కార్యక్రమాల కోసమని పెద్దఎత్తున తన రైతులకు సబ్సిడీలు అందచేస్తున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థలో ఆమోదానికి అనుగుణంగా అమెరికా వ్యవసాయ సబ్సిడీలను తగ్గించ కుండా మోసపూరితంగా పెద్దఎత్తున తన భూఎస్టేట్దారులకు సబ్సిడీలు ఇస్తున్నది. అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన దేశాలు మాత్రం అంగీకరించిన మేరకు సబ్సిడీలు తగ్గించాలని వత్తిడిచేస్తున్నది. భారతదేశం వ్యవసాయ సబ్సిడీల తగ్గించడం లేదని, మద్దతు ధరల సబ్సిడీలను కూడా ఇస్తున్నదని ఇది అంతర్జాతీయ వాణిజ్యసంస్థ నిర్ణయాలకు వ్యతిరేకమని వాదిస్తున్నది. అమెరికా సబ్సిడీల వల్ల మన దేశ రైతులు నష్టపోతున్నా, భారతప్రభుత్వం మాత్రంఎటువంటి వ్యతిరేకత వ్యక్తం చేయలేదు.భారత పత్తిరైతాంగంతో పాటు అనేకదేశాల పత్తిరైతుల నష్టాలకు, సంక్షోభానికి అమెరికా పెద్దఎత్తున పత్తికి ఇస్తున్న సబ్సిడీలే కారణం. ●

# వైద్యరంగంలో ఏఐ సాంకేతిక పరిజ్ఞానం!

బి.మధుపాళి

మానవాళికి వచ్చే ఏ రోగాన్ని అయిన కనిపెట్టడంలోఇక ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) దే ప్రధాన భూమిక, పాత్ర! ఈ మధ్యకాలంలో భారత వైద్యరంగంలో కృతిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ) సృష్టిస్తున్న ప్రభంజనం, విప్లవం అంతా ఇంతా కాదు. ఎందుకంటే భవిష్యత్‌లో వైద్యరంగం అంతా ఏఐ,మెషిన్ లెర్నింగ్, రోబో టెక్స్‌పైనే ఆధారపడే పరిస్థితులు స్పష్టంగా మన కళ్లముందు కనపడుతున్నాయి. రోగ నిర్ధారణ, సర్జరీ, ఇతర చికిత్సల కోసం ఏఐ టూల్స్‌ను ఈపాటికే మన వైద్యులు వినియోగిస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు ఇక రోగుల రికార్డులు,ఎక్స్ రే, సీటీ స్కాన్, రక్త పరీక్షలు, జన్యుక్రమ విశ్లేషణ వంటి అంశాల్లో వైద్యులు, సిబ్బందికి సహాయకారిగా పనిచేసే ఏఐ ఉపకరణాలెన్నో ఇప్పుడు మనకు అందుబాటులో వుంటున్నాయి. అదేమాదిరి ఇప్పుడు జెట్ స్పీడ్ వేగంతో కూడిన వీర ప్రతాపంతో ఎనలేని సమర్ధతను చూపుతున్న ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానంవైద్యులు, సిబ్బందికి పని ఒత్తిడిని తగ్గించడంలో అత్యంత హితోధికమైన పాత్రను పోషిస్తున్నది అనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం. అంతేకాకుండా క్యాన్సర్, రెటినోపతి, ఊపిరితిత్తుల జబ్బులు, రక్తంలో ఇన్ఫెక్షన్, అరుదైన వ్యాధుల నిర్ధారణలో తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులు అన్ని కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ తమ శ్రమను తగ్గించుకోవడంతో పాటు, సర్జరీల్లో సైతం ఈ రోబోలను వినియోగించడం ఒక సాధారణ విషయంగా మారిపోవడం అనేది నిజంగా రోజు రోజుకు సైన్స్ రంగం కొత్త పుంతలు త్రొక్కుతున్నది అనే వాస్తవాన్నిమనకు బహిర్గతం చేస్తున్నది. ఇంకా చెప్పుకుంటూపోతే జాయింట్ రీప్లేస్‌మెంట్, ఎముకలకు సంబంధించిన ఇతర సర్జరీల్లో




రోబోటిక్ సర్జరీల వినియోగం వల్ల సర్జరీ అనంతరం కూడా రోగికి సహజసిద్ధమైన శరీర ఆకృతి, సర్జరీ సక్సెస్ రేట్ ఎక్కువగా ఉండటాన్ని బట్టి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం యావత్ మానవాళి ఆరోగ్యంగా జీవించడానికి,అమాంతం వారి ఆయుష్షును పెంచడానికి ఎలాంటి వెలకట్టలేని, అజారామమైన సేవలు అందిస్తుందో మనకు చాలా స్పష్టంగా విశదమవుతున్నది. పైగా ఇది మన కళ్లముందు సాక్షాత్కరిస్తున్న ఓ జగమెరిగిన సత్యం కూడా. అదే విధంగా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమా అని మానవాళికి జరుగుతున్న సర్జరీల్లో కచ్చితత్వం, తక్కువ కోతలు, రక్తస్రావం లేకపోవడంతోపాటు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం కూడా తక్కువగా ఉండటం,రోగులకు చేసే సాధారణ చికిత్సలతో పోలిస్తే చాలా త్వరగా వారు కోలుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా వినియోగంలో ఉండటంలో చికిత్సలో కొంత ఎక్కువ ఖర్చు అవుతున్నపరిస్థితి మనకు అయా ఆసుపత్రులలో కనపడుతున్నది. ఏదిఏమైన రానున్నది అంతా ఏఐ సాంకేతిక పరిజ్ఞానమే అనే పచ్చి యదార్థాన్ని రోగుల విషయంలో అవి నిరూపిస్తున్నఊహకు కూడా అందని పలు అద్భుతమైన ఫలితాలను బట్టి మనకు ఏఐ ప్రాధాన్యత దాని సమర్థత ఏ పాటిదో ఉదాహరణలతో సహా మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు. ఏమైనా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఇప్పటికే విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలలోని అనేక ఆసుపత్రుల్లో రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిగతా చిన్న చితక నగరాలకు కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేసే సర్జరీలు అందుబాటులోకి తేగలిగితే ఆయా ప్రాణాంతకర వ్యాధులతో సతమతమయ్యే రోగులకు ఎంతో కొంత ఉపశమనం లభించడం తథ్యం.అన్నింటికి మించి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం మున్ముందు వైద్య రంగంలో మరిన్ని ఊహకు కూడా అందని సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలువడం తథ్యం అనే వాస్తవం మనకు బాగా హితబోధ అవుతున్నది. ●

# ఆత్మహత్యలు వద్దు..ఆత్మస్థైర్యమే ఆయుధం

డాక్టర్. వై. సంజీవ కుమార్

రకరకాల విషయాలలో ఎదో ఒక కారణంతో ఆత్మహత్య చేసుకుంటున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, ఉద్యోగం పోయిందని, ఉద్యోగం రాలేదని సరిగా చదువలేక పోతున్నామని, ప్రేమలో విఫలమయ్యామని జీవితంలో ఏది సాధించలేకపోతున్నామని ఇలా ఒక్కటి ఏమిటి ఎన్నో ఎన్నెనో కారణాలు, ఎన్నో ఆలోచనలు, ఎన్నో సమస్యలు. ఆలోచన చిన్నదిగా ఉన్నప్పుడు ఎవరికీ వాళ్ళకి వాళ్లదే పెద్ద సమస్యనే, కాదనడానికి లేదు. కానీ అది ఎంతవరకు తీవ్ర మైనది అనేది ఆలోచించాల్సిన విషయం. పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితమే కోల్పోయినట్టు కాదు, మరోసారి కష్టపడి చదివి మళ్లీ పరీక్ష రాసి విజయం సాధించవచ్చు.చాలాసార్లు పరీక్షలు రాసి విఫలమైనవాళ్లు అత్యున్నత స్థాయికి చేరుకు న్నారు, మరి మీరు ఎందుకు భయపడుతున్నారు, ఎవ్వరో ఏమో అనుకుంటున్నారు అని ఆలోచించడం, అనుకోవడం మానేసి, నేను ఏంటో నిరూపిస్తాను అని కష్టపడిచదవండి, విజయం సాధించండి మిమల్ని ఎగతాళిగా చూసినవాళ్ళకి, చులకనగా మాట్లాడినవాళ్ళకి మీ విజయమే ఒక గుణపాఠం అయ్యేలా సాధించండి. అంతే కానీ చనిపోవడం పరిష్కారం కాదు, మిమ్మల్ని కని పెంచినందుకు అల్లారుముద్దుగా ప్రేమను పంచి, మీరే సర్వస్వం అనుకొని మీకు కష్టం అనేది తెలియకుండా పెంచుకున్న తల్లిదండ్రులను అనాథలుగా మార్చకండి, వాళ్లను సమాజం ముందు తలదించుకునేలా నిర్ణయాలు తీసుకోకండి. మరికొందరు ప్రేమలో విఫలం అయ్యామని ఆత్మహత్యలు చేసుకుంటారు, ప్రేమ జీవితంలో ఒక భాగం మాత్రమే, ప్రేమనే జీవితం కాదు, జీవితమంటే మిమ్మల్ని మీరు ప్రయోజకులుగా మార్చుకోవడం, మిమ్మల్ని కనిపెంచిన తల్లిందండ్రులకు ధైర్యాన్ని ఇవ్వండి, వాళ్లు గర్వంగా తలెత్తుకొని బ్రతికేలా చేయడం, మీ స్నేహితులు, బంధువులు గర్వంగా నా బంధువు, నా స్నేహితులు అని చెప్పుకునేలా బ్రతకడం. ఎదుటివారు మీ ప్రేమను కాదన్నారు అంటే వదిలేయాలి. మిమ్మల్ని వదులుకునేందుకు వాళ్లు బాధపడేలా మంచి స్థాయిలో నిలబడేలా బ్రతుకు. జన్మకు సార్థకత లభిస్తుంది. మరికొందరు అనవసరమైన వాటికి అప్పులు చేసి దుబార ఖర్చులు చేసి అప్పులపాలు అవుతున్నారు,మరికొందరు బెట్టింగులకు బానిసలుగా మారి డబ్బులను పోగొట్టుకున్నారు. లోన్స్‌అప్స్ ద్వారా డబ్బులను తీసుకోని దుబార ఖర్చులు చేసినష్టపోతున్నారు, ఆడబ్బులు తీర్చలేక అప్పుల వారివేధింపులకు,లోన్స్ యాప్స్



వాళ్ల వేధింపులకు అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. ఒక్క క్షణం ఆలోచించండి డబ్బులు వేటికోసం తీసుకుంటున్నాము, వేటికోసం ఖర్చు చేస్తున్నాము అనేది. తెలిసో తెలియకనో తప్పులు జరగడం సహజం వాటికోసంప్రాణాలు తీసు కోవడం మూర్ఖత్వమే అవుతుంది. జరిగింది జరిగిపోయింది. వదిలేయండి, మారండి. మీ జీవితం మీకన్నా మీ కన్నవాళ్లకు చాలావిలువైనది,ఆవిలువైన ప్రాణాన్ని తీసుకునే హక్కు మీకు లేదు. మరికొందరు ఉద్యోగాలు పోతున్నాయి అని చనిపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్థికమాంద్యం వలన పెద్ద పెద్ద కంపెనీలు కూడా నష్టాల బారిన పడుతున్నాయి. మరికొన్ని దివాళ తీసిపోతున్నాయి. మరికొన్ని కంపెనీలు ముందు జాగ్రత చర్యలుగా కొందరిని తీసేసి వాళ్ల లాభనష్టాలను చూసుకుంటున్నారు. మీ ఉద్యోగం పోవడం వలన కొంత ఇబ్బంది ఉండొచ్చు అంతమాత్రాన ఈ ఉద్యోగమే మీకు జీవితం కాదు. ఈ ఉద్యోగం కాకపోతే మరో ఉద్యోగం మీవద్ద ప్రతిభ ఉంటే ఎక్కడైనా ఉద్యోగం చేయగలరు. కాకపోతే జీతం తక్కువ కావొచ్చు. ఖర్చులను తగ్గించుకుంటే బ్రతకడం కష్టంకాదు. ఉద్యోగం కష్టం అనుకుంటే మీకు అవగాహన ఉండేచిన్న వ్యాపారాన్ని ప్రారంభించండి. మీరే మరొకొందరికి ఉద్యోగాలు ఇవ్వగలరు. క్షణికావేశంలో మీకు, మీరుగా నిర్ణయాలు తీసేసుకొని మరణిస్తే మీ తల్లి దండ్రుల బాధను ఎవరు తీర్చాలి, మీ పిల్లల భవిష్యతు ఏమిటి ?మిమల్ని నమ్ముకున్న వాళ్ళ పరిస్థితేమిటి? చావడానికి చేసే ఆలోచనను, బ్రతకడం కోసం ఆలోచించండి. కష్టం, నష్టం తాత్కాలితమే ధైర్యంగా బ్రతకండి, మిమల్ని నమ్మిన వాళ్లకి జీవితాంతం తోడుగా ఉండండి. మరికొందరి సమస్య ఉద్యోగం రాలేదు అని చనిపోవడం. ఉద్యోగం లేకపోతే బ్రతకలేరా. మీ ముందు తరాలవాళ్ళు ఉద్యోగాలు చేసే మనల్ని పోషించారా, వాళ్ల కష్టంతో అవకాశం ఉన్న పనులను చేస్తూ మనల్ని చదివించి ప్రయోజకులుగాచేసారు. మరి మీరేం చేస్తున్నారు, ఏది సాధించలేం అని ఒక్కఉద్యోగమే జీవితం అనుకునేలా ఉంటూ జీవితాన్ని కోల్పోతూ మీ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్నారు. చదివిన చదువుకు ఉద్యోగం కావాలని చూడకు దొరిందిచిన్న పనైనా, పెద్ద పనైనా మొహమాటం పడకుండా నిజాయితీగా కష్టపడి బ్రతకాలి అనుకుంటే లక్ష మార్గాలు, తప్పించుకోవాలి అనుకుంటే నాకు ఉద్యోగం దొరకలేదు, నేను చేయలేను, చేతకాదు, ఈ మూడు మాటలు పక్కన పడేసి ఆలోచించు మీముందు అనేక మార్గాలు కనిపిస్తాయి. మార్పు మీనుంచే మొదలు కావాలి. మీ బ్రతుకు ఇతరులకు మార్గదర్శం అవ్వాలి, సమాజం చైతన్యవంతం అయ్యేలా బ్రతకండి. జీవితం ఒక అద్భుతం పరిపూర్ణంగా జీవించాలి. ●

గుంటూరు వార్త


## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**వెల్దుర్తి, నవంబరు 25 (ప్రభాతవార్త):** మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 27 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.34 లక్షల విలువ కలిగిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### శివనామ స్వరంతో మారుమోగిన

# అమరేశ్వర ఆలయం



**అమరావతి, నవంబర్ 25 ప్రభాతవార్త:** పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయం కార్తీక నాలుగవ సోమవారం భక్తులతో పోటెత్తింది. అమరేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం కనుక శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ అర్చకస్వాములు స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నాలుగవ కార్తీక సోమవారం కనుక తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో కార్తీక నది స్నానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించి భక్తులు భక్తిని చాటుకున్నారు. సోమవారం కావడంతో ఆలయ ఈవో సునీల్‌కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది చూశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పంచారామం లా బస్సులు రాత్రి 12 గంటల నుండి మెయిన్ రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మహిళా సంరక్షణే మాసంకల్పం : కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 25,ప్రభాతవార్త :** మహిళలను చూసేదృష్టికోణం కుటుంబ సభ్యుల నుంచే మార్పు వస్తేనే సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికశాతం పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ తెలిపారు.స్థానిక పోలీసు కవాతు మైదానంలో జిల్లా పోలీసు ఆధ్వర్యంలో "మీ








సంరక్షణ మా సంకల్పం" అనే నినాదంతో అమలుచేస్తున్న " మహిళా మీకోసం " కార్యక్రమం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు తో కలసి పాల్గొన్నారు.తొలుత జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించి శాంతికపోతాలను రంగురంగుల బెలూన్లు ఆకాశంలోనికి ఎగురవేశారు. మహిళా మీకోసం వాహనాలు జెండా ఊపి ప్రారంభించారు.సభలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ఎస్పీ సతీష్‌కుమార్ ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో ప్రశంసనీయమన్నారు.ఒక మహిళ రాత్రి సమయంలో ఏదైనా ప్రయాణం చేయాలన్నప్పుడు కొన్నిసార్లు ఆలోచిస్తామని,ఆ సమయంలో ఎవరైనా మేమున్నాం అని భరోసా ఇస్తూ ముందుకు వస్తే మహిళగా మాకు ఎంతో ధైర్యంగా ఉంటుందని,అలాంటి భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని జిల్లా పోలీసులు చేపట్టేందుకు ధన్యవాదాలు భవిష్యత్తులో మహిళలు సమాజంలో ధైరంగా ఉండేందుకుఉ మరిన్ని ప్రాయోజిత కార్యక్రమాలు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ మహిళా ..మీకోసం కార్యక్రమం ఆవిష్కరణ కోసం నెల రోజుల నుండి ఎంతో శ్రమించామన్నారు.జిల్లాలో మహిళల సంరక్షణ ప్రధాన ధ్యేయంగా కార్యక్రమాన్ని ప్రారంభించి రాత్రి సమయంలో ప్రయాణించే మహిళలు ఏవైనా ఇబ్బందులకు గురైతే ఆ సమయంలో వారికి ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే విధంగా,విద్యార్థులను ర్యాగింగ్‌టీజింగ్ బారిన పడకుండా కాపాడటానికి వారంలో ఒకరోజు విద్యాసంస్థల్లో నే విద్యార్థినుల భద్రత గురించి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు.మహిళలు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు 97 4641 4641 అనే నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా పోలీసువారి సహాయాన్ని పొందవచ్చన్నారు.జిఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్ళినప్పుడు కొన్నిసార్లు కొందరు మహిళలు తమ ప్రాంతంలో కొంతమంది అకతాయిలు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆ మార్గంలో ప్రయాణించాలంటేనే ఎంతో ఇబ్బంది ఉంటుందని చెప్పినప్పుడు వీరికి ఏదైనా చేస్తే బాగుంటుందని ఆలోచన వస్తూంటుందని ఆ ఆలోచననే కార్యరూపంలో మహిళా మీ కోసం అంటూ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ రూపకల్పన చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో పోలీసు శాఖ తరపున మహిళల రక్షణార్థం మరిన్ని కార్యక్రమాలు చేపట్టి మహిళలకు భరోసా కల్పించాలని మనవి చేస్తున్నామన్నారు.వివిధ రంగాల్లో ప్రతిభా పాటవాలు చాటి ధైర్యంగా నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళిన మహిళలను దుశ్శాలువా, మహిళా మీకోసం జాపికతలతో గౌరవంగా సత్కరించారు.సభలో మహిళలను చైతన్య పరుస్తూ సాంప్రదాయ నృత్యాలు,లఘు నాటికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణమూర్తి,గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు,డిఎస్పీలు,సిఐలు,పోలీసు సిబ్బంది, నగర ప్రముఖులు వివిధ పాఠశాలలు కళాశాలల నుండి ఎంతోమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గుణాత్మకంగా పరిష్కరించాలి : కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 25,ప్రభాతవార్త :** ప్రజల తమ సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ లో అందించిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లిప్తత చూపకుండా వాటిని గుణాత్మకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మీ,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,డిఆర్ఓ ఖాజావలి,డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి,గంగరాజు,గుంటూరు ఆర్డిఓ శ్రీనివాసరావు ప్రజల నుండి 166ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి అర్జీని నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువులోగా ఎట్టి పరిస్థితుల్లో పరిష్కరించాల్సి ఉందన్నారు.



**దివ్యాంగుల వద్దకే వెళ్ళి పిటిషన్లు స్వీకరించిన కలెక్టర్ నాగలక్ష్మీ :** తమ సమస్యల పరిష్కారానికి పిటిషన్లు అందించేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్న దివ్యాంగులు శాసన పాములు,పులిపాక శివకుమార్ ల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు పంపి పరిష్కార చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి కలెక్టర్ భరోసా కల్పించారు.సర్వీసు రిక్వెస్టులు తక్కువుగా ఉన్నాయని సిబ్బంది కలెక్టర్‌కు ఈ సందర్భంగా వివరించారు.ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం పిజీఆర్ఎస్ తోపాటు సర్వీసు రిక్వెస్టుల నమోదుకు వారానికొక సచివాలయం నుండి ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సచివాలయ సిబ్బందికి తెలిపారు.

**ప్రోటోకాల్ తప్పక పాటించాలి :** ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని,శిలాఫలకాలపై తమ పేర్లు లేవని,సరైన సమాచారం అందడం లేదని సభ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రోటోకాల్‌కుసంబంధించి స్పష్టమైన ఉత్తర్వులు చేసి ఉందని ఆ మేరకు అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాల్సిందేనని కలెక్టర్ సూచించారు.సమావేశంలో సిపిఓ శేషశ్రీ,డ్వామాపిడి శంకర్,జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు ,గ్రౌండ్ వాటర్ డిడి వందనం,మత్స్యశాఖ ఏడి గాలి దేముడు,డిఎస్ఓ కోమలి పద్మ, డిఈఓ రేణుక,డిసిఓ విరాచారి,డిడి సోషల్ వెల్ఫేర్ మదుసూదనరావు,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ చైర్‌ను సందర్శించిన లిడ్ క్యాప్ చైర్మన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త :** వర్సిటీలోని బాబు జగ్జీవన్‌రామ్ చైర్‌ను సోమవారం ఏపి లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్‌రామ్ చైర్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.ఈ చైర్ నుంచి శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు.అనంతరం చైర్ ప్రొఫెసర్ ఆచార్య పి.రత్నాకర్ తోకలసి విసి ప్రొఫెసర్ కె.గంగాధరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మాదిగలకు గుర్తింపు ఇవ్వాలని,ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్,డాక్టర్ ఇశ్రాయేల్,డాక్టర్ సాంబశివరావు,డాక్టర్ రవిబాబు, పరిశోధకులు పిడతల అభిషేక్,సునీల్,శాస్త్రి, కుటుంబరావు, రోహిణి,సాంసన్ పాల్గొన్నారు.



# 46వ రోజు ప్రజా దర్బార్‌లో వినతుల వెల్లువ

**మంగళగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త :** విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు విన్నపాలు వెల్లువెత్తాయి. నెల రోజులకుపైగా విరామం తర్వాత ఉండవల్లిలోని నివాసంలో 46వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు.దీంతో ఉదయం




నుంచే ప్రజలు బారులు తీరారు.మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు విన్నవించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి సమస్యలను ఆయా శాఖలకు పంపి పరిష్కారం కొరకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**తనఖా భూమిని స్వాధీనం చేసుకున్నారు...న్యాయం చేయండి :** కుటుంబ అవసరాల కోసం తనఖా పెట్టిన తమ 3.10ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని అన్యాయం చేశారని తాడేపల్లికి చెందిన గరుకు కృష్ణకుమారి మంత్రి లోకేష్‌ను కలసి ఫిర్యాదు చేశారు. స్త్రీ ధనం కింద నా తల్లిదండ్రులు చిలువూరులోని 3.10ఎకరాల భూమిని రాసిచ్చారు.ఆర్థిక ఇబ్బందులు,పిల్లల చదువుల నిమిత్తం సదరు భూమిని ఇప్పటం గ్రామానికి చెందిన మున్నంగి మధుసూదన్ రెడ్డి తాకట్టు పెట్టి రుణం తీసుకున్నాం.కరోనా సమయంలో తీసుకున్న రుణానికి వడ్డీ చెల్లించలేకపోయాం. ఇప్పుడు వడ్డీతో సహా రుణం చెల్లిస్తామని తమ భూమి పత్రాలు అప్పగించాలని కోరాగా,భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని మున్నంగి మధు సూదనరెడ్డి బెదరిస్తున్నారని మంత్రి వద్ద కన్నీటి పర్యంతమయ్యారు.భూమి విలువ పెరగడంతో అన్యాక్రాంతం చేశారని వాపోయారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

-అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు ఇంటి స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన షేక్ రోజా విజ్ఞప్తి చేశారు.

-తీసుకున్న అప్పుకు పొలం రాసివ్వాలంటూ పెదవడ్లపూడి కి చెందిన అన్నే కృష్ణహర్ష,అన్నే కృష్ణవినోద్ వైసీపీ నేత దేవినేని అవినాష్ పేరు చెప్పి బెదిరిస్తున్నారని చినవడ్లపూడికి చెందిన వెనిగళ్ళ వెంకట శివరావు ఫిర్యాదు చేశారు. అక్రమ కేసులతో వేదిస్తుండడంతో మానసిక వేదన అనుభవిస్తున్నామని,విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు.

-ఉన్నత చదువులు చదివిన తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తాడేపల్లికి చెందిన బెజ్జం రామకృష్ణారావు విజ్ఞప్తిచేశారు.

-దివ్యాంగుడినైన తాను కుటుంబ పోషణ కోసం ఏదైన చిన్నవ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సాయం చేయాలని యర్రబాలెంకు చెందిన మంద్ర నాగేశ్వరరావు కోరారు.

-విజయవాడలో నోట్‌బుక్స్ తయారీ పరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులను ఎదురొ్కంటుందని ఈ పరిశ్రమపై ఆధారపడ్డ పదివేల కుటుంబాలను తగిన విధంగా ఆదుకోవాలని విజయవాడ బుక్ బైండింగ్ లేబర్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## జగన్ పాలనలో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టింది : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ



**వినుకొండ,నవంబర్25,ప్రభాతవార్త:** ఐదేళ్ల నిరంకుశ పాలనలో జగన్ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని నేడువిద్యార్థుల సమస్యలు, ఫీజురియంబర్స్ మెంట్ అంటూ జగన్ రాద్ధాంతం చేయడం హాస్యాస్పదంగా ఉందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ వైఖరిని తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు జగన్ చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఐదేళ్ళు పరిపాలించి 50 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లిన ఘనత జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. జగన్ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

# మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేయాల్సిన బాధ్యత సిసిఐదే : ప్రత్తిపాటి

**యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :** పత్తి కొనుగోలు విషయంలో కేంద్రంపై సీసీఐపై తెచ్చిన ఒత్తిడి ఫలించిందని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలోని తిరుమల కాటన్ మిల్లులో ఉన్న సీసీఐ కేంద్రాన్ని సోమవారం అయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పత్తి కొనుగోళ్ల తీరుపై రైతులను అడిగి వివరాలు



తెల్సుకున్నారు. పత్తి రైతుల ఇబ్బందులపై తాను అసెంబ్లీలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేంద్రంతో మాట్లాడమని కోరటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు కూడా సీఎం చంద్రబాబు ద్వారా కేంద్ర జౌళి శాఖ మంత్రికి లేఖ రాశారని తెలిపారు. తమ పోరాటం ఫలితంగా కేంద్రం నిబంధనలు సడలించి 15శాతం వరకు తేమ ఉన్నప్పటికి కొనుగోలుకు అంగీకరించిందని చెప్పారు. ఇప్పటికే కాటన్ మిల్లులన్నీ దెబ్బతిన్నాయని, సరైన మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టానికి గురిచేస్తే రైతులు పత్తి పంట వేయటం మానేస్తారన్నారు. కాబట్టి కేంద్రం కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా పత్తి రైతులను అదుకోవాలన్నారు. ఎటువంటి షరతులు లేకుండా చివరి క్వింటాలు వరకూ కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా రైతులకు అయన భరోసా ఇచ్చారు. అయనతోపాటు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలి



**బాపట్ల, నవంబర్25,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సూచించారు.జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి డిసెంబర్ 7వ తేదిన హాజరుకానున్నారని అన్నారు.అధికారిక సమాచారం వచ్చినందున అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులందరూ తప్పని సరిగా హాజరయ్యేలా చూడాల్సి న బాధ్యత విద్యాశాఖ అధికారులు,మున్సిపల్ అధికారులపై ఉందన్నారు.ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకుండా సమగ్ర ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు.అధికారులంతా సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు అందుతాయన్నారు.ఆయా శాఖల అధికారులు చేపట్టాల్సి న పనులను వివరించారు.సిఎం పర్యటనకు పది రోజుల గడువు ఉన్నందున మంచి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్,అన్ని శాఖల జిల్లా అదికారులు,ఆర్‌డిఓ పి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్

## -ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకరరావు

**గుంటూరు క్రైమ్,నవంబర్ 25,ప్రభాతవార్త :** ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంగా పనిచేస్తానని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్



కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకరరావు అన్నారు.సోమవారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. దేశంలో పరిశ్రమలకు దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ఉండేలా నా బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు.ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజన్‌కు చేరుకునేలా పనిచేస్తామన్నారు.ఇప్పటికే 792సంస్థలకు లోన్ సదుపాయం అందించామన్నారు. తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్,ఎండి వి.రఘునాథ్ ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది ఎం.రామ కృష్ణ,వైఎస్ఎస్ సురేష్,సిహెచ్ దుర్గాప్రసాద్,వై.కృష్ణ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు భారత రాజ్యాంగ 75వ దినోత్సవ వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని నవంబర్ 26, 2024సంవత్సరానికి 75 సంవత్సరానికి చేరుకున్న సందర్భంగా విశ్వవిద్యాలయ న్యాయవిభాగం,డాక్టర్ అంబేద్కర్ చైర్‌లు సంయుక్త నిర్వహణలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తెలిపారు.ఈ సందర్భంగా న్యాయ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎల్.జయశ్రీ మాట్లాడుతూ 26వ తేది మంగళవారం ఉదయం వర్సిటీలోని ప్రొఫెసర్ వి.బాల మోహన్‌దాస్ సెమినార్ హాల్లో రాజ్యాంగ దినోత్సవం,రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతలపై మాజీ రిజిస్ట్రార్,న్యాయ విభాగపు బోర్డుఆఫ్ స్టడిస్ ప్రస్తుత చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రంగయ్య కీలక ఉపన్యాసం చేస్తారని, న్యూఢిల్లీకి చెందిన మిని స్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ లోని డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ సమర్పణలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగాధరరావు,రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం,ఆర్ట్స్ కామర్స్ లా కళాశాలల ప్రిన్సిపాల్ ఎం.సురేష్‌కుమార్‌తోపాటుగా అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్ వివిధ విభాగాల అధిపతులు,ఆయా చైర్ల డైరెక్టర్లు,అధ్యాపకులు విద్యార్థులుపాల్గొంటారు.కార్యక్రమానికి న్యాయ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎల్.జయశ్రీ అధ్యక్షత వహిస్తారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కాపూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. శ్రీమతి అతుకూరి నాగమణి,** భర్త: శ్రీనివాసరావు, నివాసం : డి.నెం.96-33, రామిరెడ్డిపేట, పాత ఐసి ఆఫీస్ రోడ్డు, రామిరెడ్డిపేట, నరసరావుపేట - 522601. **2. శ్రీ అతుకూరి అమరేష్,** తండ్రి : శ్రీనివాసరావు, నివాసం : డి.నెం. 10-5-52, అరండల్‌పేట, నరసరావుపేట - 522601. **3. శ్రీమతి అతుకూరి నాగమణి,** భర్త : శ్రీనివాసరావు, నివాసం : PMAY (U) -YSR జగనన్న నగర్, బ్లాక్ నెం.బి42, ఫ్లాట్ నెం.జిఎఫ్5, క్రింది అంతస్తు, చిలకలూరిపేట రోడ్డు, మున్సిపల్ భూమి, నరసరావుపేట, పల్నాడు జిల్లా - 522601. **4. శ్రీ అతుకూరి అమరేష్,** తండ్రి : శ్రీనివాసరావు, నివాసం : PMAY (U) -YSR జగనన్న నగర్, బ్లాక్ నెం.బి42, ఫ్లాట్ నెం.జిఎఫ్5, క్రింది అంతస్తు, చిలకలూరిపేట రోడ్డు, మున్సిపల్ భూమి, నరసరావుపేట, పల్నాడు జిల్లా - 522601. **(అకౌంట్ నెం.189510NT00000103)** వారు **తేది.31-07-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,74,899.10 పై** (అక్షరాల మూడు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయల పది పైసలు మాత్రమే) + **తేది.01.08.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.08-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు **తేది.22.08.2024న దినపత్రికలలో** ప్రచురించబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.22-11-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోవడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 31-07-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,74,899.10 పై** (అక్షరాల మూడు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయల పది పైసలు మాత్రమే) + **తేది.01.08.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: నరసరావుపేట (189510)** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సెక్యూరిటీల వివరములు

**(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.22924/2022, తేది.21.09.2022 ప్రకారం శ్రీమతి అతుకూరి నాగమణి, భర్త : శ్రీనివాసరావు గారి పేరున గల ఆస్తి): ఐటమ్ నెం.1:** పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో, నరసరావుపేట, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253 లోని మొత్తం ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** బ్లాక్ నెం.బి41, **ఉత్తరం :** బ్లాక్ నెం.బి35, **పడమర :** బ్లాక్ నెం.బి43, **దక్షిణం :** 12.00 మీ॥ల వెడల్పు రోడ్డు.

**ఈ హద్దులలోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల స్థల విస్తీర్ణం మొత్తంలో 19.00 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమి మాత్రమే.**

**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.253 లోని పైన తెలిపిన ఆస్తిలోని క్రింది అంతస్తు నందు 365.00 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలోని దామాషా వాటాతో సహా)తో గల బ్లాక్ నెం.బి42 లోని ఫ్లాట్ నెం.జిఎఫ్ - 5 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** బ్లాక్ నెం.బి41, **దక్షిణం :** ఫ్లాట్ నెం.జిఎఫ్-6(బ్లాక్ నెం.బి42), **పడమర :** ఫ్లాట్ నెం.జిఎఫ్-4 (బ్లాక్ నెం.బి42), **ఉత్తరం :** బ్లాక్ నెం. బి35.

**తేది : 22-11-2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : నరసరావుపేట పంజాబ్ నేషనల్ బ్యాంక్

# నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి




దుర్గి, నవంబర్ 25, (ప్రభాతవార్త): నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం దుర్గి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి బాధ్యతను గుర్తించి పని చేయాలన్నారు. నాగార్జున సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా తమకు ఎటువంటి ప్రయోజనం లేదని పల్నాడు ప్రాంత ప్రజలు సాగరకు కాపాలావారులుగా మిగిలారన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ఎన్ని అడ్డంకులు ఎదురైనా వరికపూడిశెల పూర్తి చేస్తామన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. గతంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు ప్రతీకారంతో కాకుండా నిలిచిన బిల్లులు అందరికి చెల్లించాలన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు కలిపించినప్పుడే సామాజిక న్యాయం నెరవేరుతుందన్నారు. సమాజాన్ని నూతన ఒరవడితో బేషజాలు లేని సమాజాన్ని నడపాలన్నారు. గ్రామాలలో ఉపాధిహామి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్మశాన వాటికలు, గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రాలకు నాణ్యత లేని గుడ్లు, ఉపాధ్యాయుల కొరత తీరుస్తామన్నారు. ముఖ్యంగా బాలికల పాఠశాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, చర్యలు అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. ఉద్యోగులు గురుతర బాధ్యతతో వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ బోర్లను గుర్తించి రానున్న వేసవికాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపిపి ఏపూరి సునీతాసాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవహరించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎంపిడిఓ శివ ప్రసాద్, తహశీల్దార్ ఫణీంద్రకుమార్, పలుశాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వ నమోదు ప్రతి కుటుంబానికి అండగా ఉంటుంది: ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ళ, నవంబరు 25 ప్రభాతవార్త: టీడీపీ సభ్యత్వ నమోదు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని జానపాడు రోడ్డులో గల శుభమస్తు కళ్యాణ మండపంలో టీడీపీ క్రియాశీలక సభ్యత్వ నమోదుపై పార్టీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదుతో ఎంతో ప్రయోజనం ఉందన్నారు. ప్రమాద భీమా రూ. 5 వరకు వర్తిస్తుందన్నారు. సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదులో గురజాల నియోజకవర్గాన్ని ప్రథమంగా నిలపాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. కూటమి రాకతో పల్లెలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు. సీసీ రోడ్లు, సైడు కాలువలు, వీధి దీపాలు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామన్నారు. ప్రతి కుటుంబానికి ఆసరాగా నిలుస్తామన్నారు. కూటమి నేతలంగా ఐక్యంగా ఉంటూ సంయమనం పాటించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో గురజాల నియోజకవర్గంలోని అన్ని మండలాల, పట్టణాల పార్టీ కన్వీనర్లు, నేతలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, ఐటీడీపీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

చిలకలూరిపేట, నవంబర్25,ప్రభాతవార్త: పట్టణ ఆర్యవైశ్య సంఘానికి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని వారు శాలువాతో సత్కరించారు. నూతన కార్యవర్గ సభ్యులందరికి ప్రత్తిపాటి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాచుమల్లు సూర్యారావు, కోశాధికారి భవనాశి కోటేశ్వరరావు, ఆత్మకూరి శ్రీనివాసరావు, బచ్చు వెంకటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, మద్ది వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# చౌకధరల దుకాణాలకు ధరఖాస్తులు : తహశీల్దార్



దుర్గి, నవంబర్ 21, ప్రభాతవార్త : దుర్గి మండలంలో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాలకు శాశ్వత డీలర్ల నియమకానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు తహశీల్దార్ ఫణీంద్రకుమార్ తెలిపారు. రిజర్వేషన్ల ఆధారంగా అడిగొప్పల 07, 19, 038 డిపోకు ఓసి మహిళా అభ్యర్ధులు, అడిగొప్పల 07, 19,039 బీసీ-డి మహిళా అభ్యర్ధులు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒబులేశునిపల్లె 07, 19, 037 ఎస్సీ వికలాంగులు, కోలగట్ల 07, 19, 036 ఓసి, కౌలర్ల 07, 19, 015 బీసీ-బి, కంచరకుంట 07, 19, 016 ఓసి(ఈడబ్ల్యూయస్), దుర్గి 07, 19,01 చౌకధరల డిపోకు ఓసి అభ్యర్ధులు డిసెంబర్ 4వ తేదీలోపు రెవెన్యూ డివిజన్ అధికారి గురజాల వారి వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ధరఖాస్తుతో పాటు ఇంటర్మీడియట్, 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, వయస్సు తెలియచేసే ధృవపత్రం, విద్యార్హత వివరణ పాఠశాల, కళాశాల ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ నివాస, కులధృవీకరణ పత్రం, ఆధార్కార్డు, రేషన్కార్డు జిరాక్స్తో పాటు నిరుద్యోగిగా ఉన్నట్లు స్వీయ ధృవీకరణ పత్రం జతచేయాలని, వికలాంగులు వికలాంగుల సర్టిఫికెట్ జతచేయాలని కనీసం 40శాతం అంగవైకల్యం కలిగి ఉండాలన్నారు. అర్హులైన ఆసక్తి అభ్యర్ధులు ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్లు తెలిపారు.

# 20వ వార్డులో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

చిలకలూరిపేటటౌన్,నవంబర్25,ప్రభాతవార్త: పట్టణంలోని 20వ వార్డు జామియా మసీదు వద్ద సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు టిడిపి సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ సమద్ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, గౌడ కార్పోరేషన్ డైరక్టర్ కందుల రమణ, పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ మజీద్, సయ్యద్ వహాబ్, మస్తాన్వలి, బాజీబాష, మటన్ సుభాని, శ్రీను తదితర వార్డు నాయకులు పాల్గొన్నారు.



# రైతులు వరి కోతలు కోయవద్దు : ఎఓ లోకేశ్వరి



అమృతలూరు, నవంబర్ 25, ప్రభాతవార్త: ఈ నెల 27 నుండి 29వ తేది వరకు వర్ష సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించిందని రైతులు తొందరపడి వరి కోతలు కోయవద్దని ఎఓ వి.లోకేశ్వరి తెలిపారు. ఇంతకు ముందు వరి కోతలు కోసిన రైతులు కుప్పలు వేసి పంటలను కాపాడుకోవాలని కోరారు. హార్వేస్టర్ ద్వారా వరి కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని సూచించారు. వాతావరణం అనుకూలించే వరకు రైతులు అ ప్రమత్తంగా ఉండాలని ఎఓ తెలిపారు.

# రత్నా మెడినీడ్స్ మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట,నవంబర్25,ప్రభాతవార్త: పట్టణంలోని కెబి రోడ్ యంవియస్ చౌల్ట్రీ నందు నూతనంగా ఏర్పాటుచేసిన రత్నా మెడినీడ్స్(హోల్సెల్ అండ్ రిటైల్) షాపున స్థానిక శాసనసభ్యులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : కార్తీక మాసం చివరి సోమవారం కావటంతో తెల్లవారుజాము నుండే శివాలయాలు భక్తులతో నిండాయి. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. దేవాలయాల వద్ద కార్తీక దీపోత్సవాలను నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని శివాలయాలు సోమవారం భక్తులతో నిండాయి. ఉదయం నుండే ప్రత్యేక పూజాకార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించారు. వంకాయలపాడు గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలో పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# రెవెన్యూ సహకారంతో సర్వే ప్రారంభిస్తాం

యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : గతంలో నిల్చిపోయిన విద్యుత్ లైన్కు సంబంధించిన టవర్ల పరిధిలోని భూ సర్వే



పనులను రెవెన్యూ సహకారంతో త్వరలోనే ప్రారంభిస్తామని ఏపి జన్కో గుంటూరు డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ విజయశ్రీని కలసి రైతుల భూములకు సంబంధించి సర్వే పూర్తిచేసేందుకు సంబంధిత అధికారులను కేటాయించాలని, వారి సమక్షంలో సర్వే పూర్తిచేసి రైతులకు పరిహారాన్ని అందించటానికి వీలుకలుగు తుందని కావున సర్వే సిబ్బందిని కేటాయించాలని వినతి పత్రం అందజేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ టవర్ టూ టవర్ పరిధిలో ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అయా రైతులకు విస్తీర్ణాన్ని నిర్ణయించి వారికి గతంలో ప్రకటించిన పరిహారాన్ని అందజేయటం జరుగతుందన్నారు. గతంలో మైదవోలు గ్రామం వరకు వచ్చి అగిపోయిందని, అక్కడ వరకు సంబంధిత రైతులకు నష్టపరిహారంకూడా అందజేయటం జరిగిందని తెలిపారు. రెండు రోజులలో సర్వే ప్రక్రియ ప్రారంభించి రైతుల భూముల విస్తీర్ణాన్ని గుర్తించటం జరుగుతుందన్నారు.

# సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్లో తిరుమల విద్యార్థుల ప్రతిభ



నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్లో తిరుమల విద్యార్థులు మంచి ప్రతిభ చూశారు. 38వ యాన్వల్ సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్ ఈ నెల 24న నిర్వహించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. కుంగ్ఫూ కరాటే, యోగా, భరతనాట్యం పోటీలలో 600 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు పి.ఏసుమరియమ్మ, జి.కపిల్కుమార్, నటరాజ్ ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నారు. పాఠ్యాంశాలతో పాటు ఇతర అంశాలలోనూ విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టల్ వై.వి.నారాయణ తెలిపారు. యోగ టీచర్ రంగలక్ష్మిని అభినందించారు.

# ఏఎంరెడ్డి కళాశాలలో సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు

రొంపిచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి కళాశాలలో సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, కె.కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సైబర్ క్రైం ఆఫీసర్ కొత్తపల్లి ప్రదీప్ సైబర్ నేరాలు పెరుగుతున్న తీరును వివరించారు. సైబర్ భద్రత ముఖ్యమన్నారు. నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగమని కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# మంత్రి లోకేష్ను కలిసిన డాక్టర్ శ్రీనివాస్



గురజాల, నవంబరు 25 ప్రభాతవార్త: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ను సోమవారం గురజాల పట్టణానికి చెందిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ కలుసుకున్నారు. ఉండవల్లిలోని లోకేష్ గృహంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు విషయాలపై చర్చించారు.

# ఎంవిరెడ్డి హాస్పటల్ వైద్య సేవలను అభినందిచిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్బాబు

నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : సత్తెనపల్లిరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన



ఎం.వి.రెడ్డి కంటి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డైరెక్టర్ సృజనలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు అభినందించారు. నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్బాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కపలవాయి విజయ్కుమార్, డాక్టర్ ఎ.రామలింగారెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ సుధీర్ భార్గవ్రెడ్డి, డాక్టర్ రాజనందారెడ్డి కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ వివేకానందరెడ్డి మాట్లాడుతూ తమ హాస్పటల్లో కంటి వైద్యానికి సంబంధించి అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో కంటి వైద్య చికిత్స విభాగంలో తాము అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సృజన విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

నరసరావుపేట టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. సత్తెనపల్లిరోడ్డులో నూతన భవనంలో ఏర్పాటు చేసిన ఎం.వి.రెడ్డి ఐ హాస్పటల్ను ఆయన ప్రారంభించారు. అదే విధంగా పట్టణంలోని 5వ వార్డులో క్రిష్టియన్పేటకు చెందిన వైకాపా నాయకులు పున్నయ్య మాతృమూర్తి బందారి అక్కమ్మ మృతిచెందారు. సమాచారం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు ఉన్నారు.



# ఘనంగా కాపు సామాజిక వర్గ కార్తీక వనసమారాధన



రాజుపాలెం, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని కొత్త బోధనం గ్రామంలో (చౌటపాపాయ పాలెం) పరుచూరి స్కూల్ వెనుక మామిడితోటలో ఆదివారం కాపు తెగల కుటుంబ కార్తీక వన సమారాధన ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమం, సభా కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటల నుండి విందు కార్యక్రమాలను నిర్వహించారు. గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలపాటి పెద్దరాజు, సర్పంచ్ పులిబండ్ల అశోక్, ఆసుల జగన్, పి.సాంబశివు, తోట శ్రీనివాసరావు, అంచుల నరసింహారావు, మోహన్రావు, తోట నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మేయర్ కన్నా నాగరాజును సంఘం నాయకులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కర్మయోగి వట్టికూటి వెంకటసుబ్బయ్య

గుంటూరు కల్చరల్,నవంబర్ 25,ప్రభాతవార్త : జీవిత పరమార్ధం ధనము కూడబెట్టుట కాదని భావించి జీవిత పర్యంతము,సంఘ సేవా కార్యదీక్షా బద్ధుడైన నిష్కామ కర్మయోగి గుంటూరు గాంధీ వట్టికూటి వెంకట సుబ్బయ్య అని సంస్మరణ కార్యక్రమంలో నివాళులర్పించారు.స్థానిక లక్ష్మీపురంలోని గుంటూరు గాంధీ విగ్రహం వద్ద జరిగిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన అభిమానులు,వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని నివాళులరి ్పంచారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ శ్రేయస్సు కన్న సమాజ సేవమిన్న అని భావించి జీతితాంతం తాను నమ్మిన సిదా ్ధంతాలకు కట్టుబడి భావితరాలకు ఆదర్శవంతంగా మసలిన మహామనిషీ వట్టికూటి వెంకట సుబ్బయ్య అన్నారు.గుళ్ళపల్లి సేవా సంస ్థ అధ్యక్షులు గుళ ్ళపల్లిసుబ్బారావు మాట్లాడుతూ పెద్దలు ఇచ్చిన సంపదతో సోమరితనము పెంచుకోనక శరీరానికి కొవ్వు పట్టకుండా పలుగుపార భుజాన వేసుకొని కొద్దిపాటి అంగవస్త్రము,తలపాగాతో నిరాడంబరంగా ఉంటూ గాంధీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి జీవిత పర్యంతం అంకితభావంతో జీవించిన మరోగాంధీ ఈ గుంటూరు గాంధీ అన్నారు.తొలుత గాంధీ సుబ్బయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# 17న మహారాణా ప్రతాప్సింగ్ విగ్రహావిష్కరణ

నకరికల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని కోటప్పకొండ వద్ద ఉన్న మహారాణా ప్రతాప్సింగ్ బొందిలి అన్నదాన సమాజ అధ్యక్షులు కె.విజయ్ప్రతాప్సింగ్ అధ్యక్షతన సోమవారం కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17న సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో కోటప్పకొండ వద్ద మహారాణా ప్రతాప్సింగ్ విగ్రహావిష్కరణ జరిగిందన్నారు. కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశామన్నారు. అయితే ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై తోపులాట జరిగిందన్నారు. ఈ సమయంలో దాతలు అందించిన విరాళాలకు చెందిన ఒర్జినల్ రశీదు పుస్తకం పోయిందన్నారు. ఎంత వెతికినా కనిపించలేదని దీనిపై రూరల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చామన్నారు. రశీదు బుక్ ఎవరికైనా దొరికితే తెచ్చి ఇవ్వాలని వారు కోరారు.

# సర్వమత, సర్వేకుల సహపంక్తి భోజనాలు

వినుకొండ,నవంబర్25,ప్రభాతవార్త: పట్టణంలోని కొత్తపేట నందు గల కాశీ విశ్వేశ్వరాలయం నందు సర్వమత, సర్వేకుల సహపంక్తి భోజన కార్యక్రమాలు సోమవారం జరిగాయి. ముఖ్య అతిథిగా తెదేపా



నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల సమాజంలో అంతరాలు దూరమై సోదరభావం ఏర్పడుతుందని భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. లాయర్ రామకోటేశ్వరరావు, కౌన్సిలర్ షకీలా తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల కేటాయింపుకు దరఖాస్తులు ఆహ్వానం

వినుకొండ,నవంబర్25,ప్రభాతవార్త: మండలంలోని పెదకంచర్ల, ఏనుగుపాలెం, ఉప్పరపాలెం, శెట్టుపల్లి, చీకటీగలపాలెం,నాగులవరం, వినుకొండ టౌన్కు సంబంధించిన పలు రేషన్ షాపుల ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన నియామకం చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నర్సరావుపేట రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో వచ్చే నెల నాల్గవ తేదిలోపు అందజేయాలని సంబంధిత అధికారి పేర్కొన్నారు.

# స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్గా డాక్టర్ పారా లక్ష్మయ్య ఎన్నిక

వినుకొండ,నవంబర్25,ప్రభాతవార్త: ఏపీ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్గా డాక్టర్ పారా లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్యాలంపాడులోని వెటర్నరీ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు లక్ష్మయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు



లక్ష్మయ్యకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ దామోదర్నాయుడు, తిరుపతి వెటర్నరీ యూనివర్శిటి వైస్ చాన్సలర్ ప్రొ॥ రమణ, వెటర్నరీ కౌన్సిల్ రిజిస్టార్ డాక్టర్ ఈశ్వర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మండల మాజీ తెలుగు యువత మృతి



బెల్లంకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త : మండల మాజీ తెలుగుయువత మాజీ హోంగార్డు బాషా మృతిచెందారు. బెల్లంకొండ గ్రామానికి చెందిన ఎస్ఎం భాష ఆదివారం గుండెపోటుతో కనుమూశారు. ఆయనకు కరుడుగట్టిన తెలుగుదేశంపార్టీ నాయకునిగా ఎంతో గుర్తింపు ఉంది. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ నాయకులు సోమవారం బాషా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు బాషా మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో చంద్రికకు బంగారు పతకం




తాడేపల్లి,నవంబర్ 25,ప్రభాతవార్త : సదరన్ రైల్వే సెలమ్ డివిజన్ స్పోర్ట్ ్స అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి 24వ తేది వరకు తమిళనాడు రాష్ట్రంలోని సెలంలో నిర్వహించిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బొల్లినేని చంద్రిక బంగారు పతకాన్ని సాధించింది.స్క్వాట్ 250కేజీలు,బెంచ్ప్రెస్ 110కెజీలు,డెడ్లిఫ్ట్ 200కేజీలు,మొత్తం 560కేజీల బరువును ఎత్తి స్ట్రాంగెస్ట్ ఉమెన్ ఇన్ సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ -2024 అవార్డును కైవశం చేసుకుంది.సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో బంగారుపతకం సాధించిన చంద్రిక కు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రబంధమణి భూషణం గ్రంధావిష్కరణ

గుంటూరు కల్చరల్,నవంబర్ 25,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని త్యాగరాజ స్వామి కళావేదిక పై అజో..విభో..కందాళం ఫౌండేషన్ సంస్కృతి సంగీత సాహిత్యనృత్య నాటక సంస ్థ సంయుక్తాధ్వర్యంలో ప్రముఖ పండితులు కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ,కందుకూరి సత్య సూర్యనారాయణ మూర్తిలచే ప్రతి పదార్ధ తాత్పర్య సహిత వ్యాఖ్యానం రాసిన కావ్యం ప్రబంధమణి భూషణం గ్రంధావిష్కరణఇ సభ జరిగింది.తొలుత సంస్కృతి నిర్వాహకులు సర్రాజు బాలచందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్తలు గరిమెళ్ళ అత్యుత సత్య శేషగిరి సోమయాజుల శర్మ గ్రంధాన్ని ఆవిష్కరించారు.సభలో సాహితీ వేత్తలు డాక్టర్ సూర్యదేవర రవికుమార్,దేశం పాపిరెడ్డి అజోవిభో కంధాళం ఫౌండేషన్ అధ్యక్షుడు ఆచార్య అప్పా జోస్యుల సత్యనారాయణ,రంగ స్థల సినీ నటుడు రచయిత దర్శకుడు వైఎస్ కృష్ణే ్ణశ్వరరావు తదితరులు పాల్గొని గ్రంధ వ్యాఖ్యతలు కందుకూరి రామకృష్ణ, సూర్యనారాయణ,కందుకూరి సత్య సూర్యనారాయణ మూర్తిలను ఘనంగా సత్కరించారు.



## బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటుతో పేద విద్యార్థులకు ఎంతో మేలు : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటుతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బిసి స్టడీ సర్కిల్‌ను సోమవారం ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిభతో ఉన్న పేద విద్యార్థులను ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు సహకరించిన పల్నాడు జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు. లక్షల ఉద్యోగాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ప్రతి ఇంటి నుండి ఒకరు చదువుతున్న మేధావి బయటకు రావాలన్నదే చంద్రబాబు కార్యక్రమాల లక్ష్యమని ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, పులిమి రామిరెడ్డి, బాదుగున్నల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మునిసిపాలిటిలో అవినీతి,అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదు

**బావట్ల, నవంబర్25, ప్రభాతవార్త:** మున్సిపాలిటిలో అవినీతి,అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు.బాపట్ల మున్సిపాలిటి అభివృద్ధిపై సమీక్షా సమావేశం సోమవారం స్థానిక మున్సి పాలిటి కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలోని ఉద్యోగులు జవాబుదారితనం,బాధ్యతతో పారదర్శకంగా పనిచేయాలని అన్నారు.మున్సి పాలిటీ నుంచి ప్రజలకు మంచి సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రజల సంతృప్తిని మరింత పెంచేలా చూడాలన్నారు.మీరు ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటున్నందుకు కష్టపడి పని చేయాలని మంచి పేరు సంపాదించుకోవాలని హెచ్చరించారు.చట్టబద్దంగా పన్నులు చెల్లించడానికి వచ్చే పౌరుల నుంచి నగదు వసూలు చేయడం దుర్మార్గమైన చర్యఅని అసహనం వ్యక్తం చేశారు.పలు ఆరోపణలు వస్తున్నాయని ఉద్యోగులు పద్ధతి మార్చుకోకపోతే ఇంటికి వెళ్లడం తప్పదన్నారు. అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని మండిపడ్డారు.నిధులు లేకపోతే ప్రభుత్వానికి నివేదిక పంపాలి లేదా నిధులు తెప్పించేందుకు కలెక్టర్ కి వివరించాలన్నారు.పురపాలక సంఘంలోని అధికారులు ఉద్యోగులు నిబద్ధతో పనిచేసే ప్రజలకు మంచి సేవలు అందించాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.ప్రజలకు మంచి సేవలతో మేలు చేయాలనే దృక్పదంతోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు.పలు విభాగాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వ అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరింది : కొమ్మాలపాటి

**నరసరావుపేట టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వ అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరిందని, గత ప్రభుత్వం చేసిన అక్రమాలు, దోపిడీ వెలుగులోకి వస్తున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. విద్యుత్ ఒప్పందాలలో రూ.1750 కోట్ల క్విడ్‌ప్రోకో జరిగిందని అమెరికా దర్యాప్తు సంస్థ నిర్ధారించడం జరిగిందన్నారు. అప్పటి ఒప్పందాల కారణంగానే రాష్ట్ర ప్రజలు ఇప్పుడు విద్యుత్ భారాలను మోసే పరిస్థితి వచ్చిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి మాజీ సిఎం జగన్ రూ.8 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఐదేళ్ల సంవత్సరాల వెనక్కి నెట్టారని, ఈ భారం ప్రతి ఒక్కరి నెత్తిపై అప్పును తెచ్చిందని జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్, చంద్ర ఆంజనేయులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు వేజండ్ల విద్యార్థిని

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు చేబ్రోలు మండలం, వేజండ్ల జడ్పీహైస్కూల్ విద్యార్థిని కోట్ల నాగమల్లేశ్వరి(8వ తరగతి) ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన అండర్-14 ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గుంటూరు జిల్లా నుండి నాగమల్లేశ్వరి ప్రాతినిధ్యం వహించారు. ఆ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు ద్వితీయస్థానం సాధించింది. ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన నాగమల్లేశ్వరి జాతీయస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన నాగమల్లేశ్వరిని పాఠశాల పిఎంసి చైర్మన్ పఠాన్ రబియా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



## హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

**నిజాంపట్నం, నవంబరు 25, ప్రభాతవార్త:** హింసకు కులమత లింగబేధంలేదని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కలసికట్టుగా ఒకే స్వరం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హింసను ప్రోత్సహించరాదన్నారు. ఆడవాళ్ళు మగవాళ్ళను హింసించినా, మగవాళ్ళు ఆడవాళ్ళను హింసించినా నేరమన్నారు. ఈ సందర్భంగా స్వయంసహాయక సంఘాల సభ్యులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మస్తాన్‌రావు, సిసిలు శేషగిరిరావు, గాంధీ, శేషావతారం, ఆనంద్, నాగలక్ష్మీ, మండల విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



**మూడు నెలలు పింఛన్ తీసుకోవచ్చు :** ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులు తదితరులకు అందించే పింఛన్‌ను మూడునెలలకు ఒకసారి తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఎంపిడిఓ నాగలక్ష్మీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ అనివార్యకారణాలవలల ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌లను రెండు నెలలు తీసుకోకపోయినా మూడవ నెలలో మొత్తం తీసుకోవచ్చని ఆమె తెలియజేశారు. మూడు నెలలు పింఛన్ తీసుకోకపోతే పింఛన్ రద్దు అవుతుందన్నారు. పింఛన్‌దారుడు మరణిస్తే మరణధృవీకరణ పత్రాన్ని అందజేస్తే తర్వాత మృతుని భార్యకు వితంతు పింఛన్ అందిస్తామన్నారు.

## అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

**రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 25, ప్రభాతవార్త:** ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు ఏలా తీర్చాలో తెలియక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కైతేపల్లిలో జరిగింది. సిఐ మల్లికార్జునరావు కథనం ప్రకారం మండలంలోని కైతేపల్లికి చెందిన మేరుగ రవిబాబు(24)కు నాలుగు సంవత్సరాల క్రితం పేటేరుకు చెందిన షారూన్‌తో వివాహం జరిగింది. ఇరువురి దంపతులకు ఒక మగ సంతానం. ఇల్లు కట్టుకునేందుకు అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, తీర్చగలనోలేదో అని మనస్తాపానికి గుర్తై ఈనెల 23న గడ్డి మందు తాగాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. సోమవారం గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలియజేశారు.



## 29న తృతయ వార్షికోత్సవ మహోత్సవాలు

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** జిబిసి రోడ్డులోని కట్టెంపూడి శ్రీ నాగేంద్రస్వామి దేవస్థానం ఎదురుగా వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామివారి మందిర తృతీయ వార్షికోత్సవ మహోత్సవాలు ఈ నెల 29వ తేదీన జరుగుతాయని నిర్వాహకులు కొల్లిప సాంబశివరావు, పబ్బిశెట్టి త్రినాథగుప్త చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున ఉదయం 8గంటలకు స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకాలు, 9గంటలకు స్వామివారికి విశేషార్చనలు,10గంటల నుండి భజన కాలక్షేపాలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12గంటలకు కార్తీక సమారాధన(అన్నప్రసాద వితరణ) కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివార్ల ఆశీస్సులు అందుకోవాలని వారు కోరారు.

## ప్రజల నుంచి వస్తున్న పిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బావట్ల, నవంబర్25, ప్రభాతవార్త:** ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా మా సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు విన్నవించారు.తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కారమార్గం చూపారు .మిగిలిన వాటిని తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు నాణ్యతతో పరిష్కరించాలని అన్నారు.అధికారులు బాధ్యతతో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు.పురోగతిలో బాపట్ల జిల్లా వెనుకకు వెళ్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా రెవిన్యూ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. గృహాల జియో ట్యాగింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ హెచ్చరించారు.జియో ట్యాగింగ్ పై నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.జియో ట్యాగింగ్ ప్రక్రియలో అత్యంత వెనుక బాటలో ఉన్న ఆరుగురు ఎంపిడివోలకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు.



**రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి:** రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగం పీఠికను ఆయన ప్రతిజ్ఞ చేయించారు.ఈనెల 26వ తేదిన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలో ప్రదర్శన ఉంటుందన్నారు.తదుపరి వేడుకలు జరుగుతాయని జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.పౌరులందరికీ సాంఘిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో సమానత్వం తీసుకురావడానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.స్వాతంత్రం రాగానే రెండేళ్లకు పైగా కష్టపడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు.1949నవంబర్ 26వ తేదిన రాజ్యాంగాన్ని ఆమోదించడంతో రాజ్యాంగ అమల్లోకి వచ్చిందన్నారు.నాటి నుంచి వేడుకలు జరుపుకోవడం శుభ పరిణామన్నారు.నేడు దేశంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు.ప్రజలలో జాతీయ సమైఖ్యతను సంరక్షిస్తూ సౌభాగ్యత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంతో ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు ఆర్డివో పి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాలు పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలి

**యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలో అనేక పురాతన అలయాలు ఉన్నాయని, అవన్నీ పూర్వవైభవాన్ని సంతరించుకోవాలని, ఈ ప్రాంతంలో అధ్యాత్మిక అభివృద్ధి జరిగి ప్రజలకు సంతోషాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు పుడమి బిల్డర్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు,అరుణకుమారి దంపతులు.





సోమవారం యడ్లపాడు గ్రామంలోని వారి స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామివారి పూజా కార్యక్రములు నిర్వహించారు. అనంతరం యడ్లపాడు సమీపంలోని విశ్వనాధ కండ్రిక కొండపై కొలువైఉన్న శివాలయంలో స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కేంద్రపాలిత ప్రాంత మైన పుదుచ్చేరిలోని కారైకల్ జిల్లా తిరునల్లార్ గ్రామంలో శనీశ్వరన్ అలయంగా ప్రసిద్ధ చెందిన దర్భణేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రాజాస్వామినాథ గురుకుల్ బృందాన్ని యడ్లపాడు గ్రామస్తులు ఘనంగా అహ్వానించారు. గుంటూరు జిల్లాలో కృష్ణమందిరం నిర్మాణ ప్రక్రియలో భాగంగా వెళ్తూ ఇక్కడికి రావటం జరిగింది. వీరిని హైదరాబాద్ పుడమిబిల్డర్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు, అరుణకుమారి దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా పూజలు నిర్వహించి గ్రామస్తులకు అశీర్వచనాలు అందజేసారు. కార్యక్రమంలో శివాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, రామసుబ్బారావు, ముత్తవరపు రామారావు, రవీంద్ర, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన

**నాదెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ ఆధ్వర్యంలో మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న చుండి రంగనాయకుల కళాశాల నందు కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టుకింద పూజలు చేసి, గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులతో కలసి కార్తీక మాసం వనభోజనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, డైరక్టర్లు చుండి లలిత, పి రమాదేవి, డాక్టర్ మధులత, సాదినేని పద్మావతి, రాజ్యలక్ష్మీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో కర్పూర జ్యోతి

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెం రామ మందిరం వద్ద కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కర్పూర జ్యోతిని వెలిగించారు. తొలుత ధర్మకర్తల మండలి సభ్యులు సుమారు 25కిలోల కర్పూరాన్ని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజల అనంతరం జీబిసి రోడ్డుపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్దకు ఊరేగింపుగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా కార్తీక మాసంలో చివరి సోమవారం నాడు కర్పూర జ్యోతిని వెలిగిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని అత్యంత రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కర్పూర జ్యోతిని తిలకించారు. ఇందుకు సంబంధించిన పూజాధికార్యక్రమాలను అర్చకస్వాములు చిలకపాటి లక్ష్మణ రామాచార్యులు, దేవరాజస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, అల ్లం సాంబశివరావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపిన ముస్లీం మత పెద్దలు

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** అపరిష్కృతంగాఉన్న రిజిస్ట్రేషన్స్ సమస్యకు టిడిపి మూడు నెలల్లోనే పరిష్కారం చూపినందుకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు, ప్రభుత్వానికి ముస్లీం మత పెద్దలు, నాయకులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం 25వ వార్డులోని నూర్ మసీద్ సమీపంలో ఉన్న ఇళ్ళ స్థలాలు, ప్లాట్లు, మసీదు సర్వే నెంబర్ కింద ఉండడంతో ఆ ప్రాంతంలోని ముస్లీంలు వారికి చెందిన ఇళ్ళు, స్థలాలు కొనుగోలుకు, అమ్మకాలకు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించిన నరేంద్రకుమార్ సమస్య పరిష్కారం చేశారు. దీంతో ముస్లీం మత పెద్దలు, నాయకులు నరేంద్రకుమార్‌ను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంతం వాడినని, ఈ ప్రాంత ప్రజల బాగోగులే తనకు ముఖ్య మన్నారు. ఈ ప్రాంతప్రజలకు ఎలాంటి చిన్న సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుంటా నని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ఆదరా భిమా నాలను మరువలేనన్నారు. ఈ కార్యక్ర మంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, సాలెహబేగ్, జానీ, మహమ్మద్‌బేగ్, షేక్ సిలార్‌బాషా, అమానుల్లా, షేక్ ఖాజా, షేక్ బాషా, షేక్ కరీముల్లా, మగ్బుల్‌బేగ్, సయ్యద్‌గౌస్ తదితరులున్నారు.



## చోరీ కేసులో నిందితుల అరెస్టు

**పిట్టలవానిపాలెం, నవంబర్25, ప్రభాతవార్త:** ఇంటికి కన్నం వేసి చోరిచేసిన కేసులో ముద్దాయిలను సోమవారం అరెస్టు చేశామని చందోలు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ తెలిపారు.ఈనెల 22వ తేది నాడు పిట్టలవానిపాలెం మండలంలోని మంతేనవారిపాలెం హరిజనవాడలో కర్లపూడి రాజశేఖర్ అను వ్యక్తి తన అత్త హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు మంతెనవారిపాలెంలో గల తన ఇంట్లో తాళాలు పగులగొట్టి ఇంట్లో వాడుకొనే వస్తువులైన మిక్సి,ఇత్తడి బిందెలు,రైస్ కుక్కర్ తదితర గృహోపకరణ్యాలు విలువ రూ.40వేలు చోరికి గురి అయ్యినట్లు ఫిర్యాదు అందుకున్న చందోలు పోలీస్ స్టేసన్ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాపునత చేసి ఈ కేసులో నేరానికి పాల్పడిన ముగ్గురు నిందులు తెనాలికి చెందిన గుంజి శ్రీను,కట్టా వెంకటేశ్వర్లు మరియు పొన్నూరు కి చెందిన దేవరకొండ కృపరాజులను అరెస్ట్ చేసి సదరు చోరి సొత్తును కూడా స్వాధీనము చేసుకొని ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం బాపట్ల ఎజెసిజె కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని తెలిపారు.




## వామ పక్ష పార్టీలు దిస్సనాయకే విధానాలను అధ్యాయనం చేయాలి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 25,ప్రభాతవార్త :** గత సెప్టెంబర్‌లో శ్రీలంక అధ ్యక్షుడిగా అనూహ్య విజయం సాధించిన అనూర కుమార దిస్సనాయకే తాజాగా పార్లమెంట్ ఎన్నికల్లో సైతం మూడింట రెండొంతులు సీట్లు గెలుచుకోవడం గొప్ప విషయమని శ్రీలంక 77సంవత్సరాల చరిత్రలో ఎవరికీలేని ఘన విజయం ఇదని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.నూతన రాజ్యాంగాన్ని రూపొందిస్తానని ఎగ్జిక్యూటివ్ అధ్యక్ష స్థానాన్ని పూర్తిగా తొలగిస్తానని దిసన్నాయకే వాగ్దానం చేశారని ఆర్థిక వ్యయాన్ని తగ్గించడం కోసం తక్కువ మంది మంత్రులను తీసుకున్నారని ఉద్యమకారిణి డాక్టర్‌హరిణి అమరసూర్యను ప్రధానమంత్రిగా తీసుకోవడం మంచి పరిణామమని అవగాహన సంస ్థ హర్షం ప్రకటిస్తుంది.

## పోలేరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డు కోండ్రుపాడు గ్రామంలో సోమవారం జంగా వినాయకరావు మరియు ఫ్రెండ్ సర్కిల్ పోలేరమ్మ దేవస్థానంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనాలలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జంగా సుజాత, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారవేదికకు 12 అర్జీలు

**రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపరిష్కాం వేదికకు 12 అర్జీలువచ్చాయని ఆర్‌డిఓ రామలక్ష్మీ తెలిపారు. సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రజల నుంచివచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీలను ఆయాశాఖలకు పంపి పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్‌ను సత్కరించిన తెదేపా నాయకులు

**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** గుంటూరు నుండి దాచేపల్లిలో జరిగే కార్యక్రమానికి వెళ్తున్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్‌ను సత్తెనపల్లి పట్టణంలో టిడిపి ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముస్తఫా అహ్మద్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశంపార్టీ హయాంలోనే ముస్లింలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన అన్న నందమూరి తారక రామారావు నుండి నేటి నారా చంద్రబాబునాయుడు వరకు పార్టీలో పదవుల్లో ముస్లింలకు ప్రముఖ ప్రాధాన్యత ఇస్తున్నారని, నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేస్తానని తెలిపారు.



## ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొత్త రామకృష్ణ

**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొత్త రామకృష్ణ ఎన్నికయ్యారు. ఇండిస్ట్రియల్ మినిస్టర్ టి.జి.భరత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా ఎన్నో సేవలు అందించిన కొత్త రామకృష్ణకు పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో ఎప్పుడు ముందుండే రామకృష్ణ రాష్ట్రస్థాయిలో పదవి రావడం సంతోషమన్నారు. ఆర్యవైశ్య సంఘం యువజన నాయకులు అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దేదీప్య మానంగా కార్తీక దీపోత్సవం

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా పెద్ద ఎత్తున కార్తీక దీపాలను వెలిగించారు. తొలుత భక్తులు శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ సహస్రలింగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలోని సహస్రలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సహస్రలింగాలకు గంధం, కుంకుమార్చనలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలను సహస్రలింగాలపై ఉంచి, కర్పూరాన్ని వెలిగించి, నారికేళాన్ని సమర్పించారు. అనంతరం సహస్ర దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, ఆకుల చినవెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, ఆకుల రామమోహన్ దంపతులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం కావడంతో దేవాలయానికి ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తుల తాకిడి బాగా పెరిగింది. భక్తుల తాకిడికి తగ్గట్లుగా దేవాలయం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## సైనికులకు అన్ని విదాలుగా సహకరించాలి

**బావట్ల, నవంబర్25, ప్రభాతవార్త:** దేశ సరిహద్దులలో ప్రాణాలకు తెగించి దేశానికి ప్రజలకు అండగా నిలుస్తున్న సైనికులకు అన్ని విదాలుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.సైనికుల సహాయార్థం నిధుల సేకరణలో భాగంగా రూపొందించిన స్టిక్కర్లను సోమవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దులు,ప్రకృతి విపత్తులలో ప్రజలను రక్షించడానికి సైనికులు అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలను దేశ భద్రతను కాపాడుతున్నారన్నారు.దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన సైనిక కుటుంబాలకు మరియు ఉద్యోగ విరమణ చేసిన సైనికులకు సహాయం చేసుందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన సైనికులకు డిసెంబర్ 7వ తేదిన ఆర్మిఫ్లాగ్ డే లో నివాళులు అర్పిస్తూ వారి కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణ జరుగుతుందన్నారు.ఇటీవల బాపట్ల జిల్లాకు చెందిన సైనికులకు నివాళులర్పిస్తామన్నారు.సైనిక కుటుంబాల సహాయార్థం నిధుల సేకరణ నిమిత్తం జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారు రూపొందించిన రూ.2లు మరియు రూ.5లు విలువ గల ఆర్మ్‌డ్ ఫోర్స్ యంత్రాలు,చిహ్నాల స్టిక్కర్లను ఆయన విడుదల చేశారు.ప్రతి ఒక్కరూ ఆ స్టిక్కర్లు కొనుగోలు చేసి సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్,రెవిన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,జిల్లా సైనిక సంక్షేమ శాఖ అదికారి గుణశీల ఇతర అధికారులు పాల్గొన్నారు.




## అదాని వేలకోట్లు ..ముట్టజెప్పడంపై సమగ్ర విచారణ జరపాలి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 25,ప్రభాతవార్త :** లాభాదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టు పొందేందుకు ఆదాని గ్రూప్ వేలకోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల్లోని పెద్దలకు ముట్టచెప్పటం విధానపరమైన అవినీతి అని కాబట్టి దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.అదాని గ్రూప్‌పై అమెరికా లో నమోదైన కేసు కారొ ్పరేట్ అవినీతికి మాత్రమే పరిమితం కాదని ఇది కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న వ్యాపార విధానాలకు నిదర ్శనమని దీంతో వినియోగదారులను నిలువునా ముంచేసు ్తన్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో సి.సి.రోడ్డుకు ఆయన శంఖుస్థాపన చేశారు. స్మశానం నుండి గ్రామంలోకి రూ.15 లక్షలతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ప్రభుత్వ ఆశయసాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గంగుల పెద్దిరెడ్డి, జనసేన వీర మహిళ మిరియాల సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మిరియాల గ్రామానికి చెందిన గంటనపల్లి పుల్లయ్య, నాగెండ్ల నాగేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2 లక్షలు చెక్కులను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, గోళ్ల సురేష్, బొల్లినేడి శ్రీనివాసరావు, మునుకోటి సత్యం, కటికల బాలకృష్ణ, బాలునాయక్, ఎస్‌వీఆర్ కృష్ణ, నాగవరపు రాముడు, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేదలు వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. మండల పరిధిలోని శలపాడు గ్రామానికి చెందిన గద్దం అర్జున్‌కు రూ.58,129 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలోకి తీసుకెళ్ళడంతోపాటు సంక్షేమాన్ని, ప్రజల ఆరోగ్యానికి కూడా పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తుందన్నారు. అర్హులందరికీ పథకాలను అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, నాయకులు పాల్గొన్నారు.



## లింగ వివక్షను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

**బావట్ల, నవంబర్25,ప్రభాతవార్త:** లింగ వివక్షను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ స్థాయి జెండర్ ప్రచారంలో భాగంగా రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాలని అన్నారు. ఈనెల 25వ తేది నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు లింగ వివక్షకు వ్యతిరేకముగా ప్రచార కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. గృహహింస నిరోధక చట్టాన్ని ఉపయోగించుకొని మహిళలు రక్షణ పొందాలన్నారు. ఇది జాతి స్థాయిలో జరిగే కార్యక్రమం కాబట్టి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో చక్కగా నిర్వహించాలని, మహిళల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని జెండర్ ఆధారత హింసకు వ్యతిరేకంగా పాల్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి పద్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ జిల్లా హెచ్‌డి యాంకర్ పర్సన్ బి శ్రీనివాసులు జిల్లా సమైక్య ఆఫీస్ బేరర్లు, ఏసిలు ఏపిఎంలు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి

### -జైభీం సమూహం నాయకుడు ఎద్దు శామ్యూల్‌రాజ్

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని విద్యార్థులు తెలుసుకొని నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జైభీం సమూహం నాయకుడు ఎద్దు శామ్యూల్ రాజ్ సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిడుబ్రోలు మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు రాజ్యాంగం–ప్రాథమిక హక్కులు అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్‌రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి తెలియజెప్పేందుకే ఇలాంటి కార్యక్రమాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరీముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగ పీఠికను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ ప్రజలకు కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలు ప్రతి ఒక్కరూ గుర్తెరిగా ఉండాలన్నారు. విజేతలకు ఈ నెల 26వ తేదీన విజేతలకు బిఆర్ అంబేద్కర్ సెంటర్‌లో బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జైభీం సమూహం సభ్యులు ఎడ్ల వందనం, గుమ్మడి రోశయ్య, మంద్రు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



## రహీంసాహెబ్‌కు ఉత్తమ పురస్కారం

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గాయకుడు, కవి రహీంసాహెబ్‌కు లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారం దక్కింది. అనంతపురంలో జరిగిన శతాధిక కవి సమ్మేళనంలో రహీంసాహెబ్ కవిత మానవా.... .ఆలోచించు అనే కవితా గానానికి ఉత్తమ పురస్కారం దక్కింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు, సాహితీవేత్తలను ఫౌండేషన్ నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి తొలి జానపద అధ్యక్షుడు హరికృష్ణ, లేపాక్షి ఫౌండేషన్ సభ్యులు వడ్డి సుధాకర్, గంధం అశోక్ చిన్నారి, సునీల్‌కుమారి, ప్రముఖ కవయిత్రి ఉషారాణి, విజయవాడకు చెందిన హనీఫ్, తెలుగువెలుగు సాహిత్యవేదిక అధ్యక్షులు టీవీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సన్మానితులను అభినందించారు.



## ప్రకృతి వ్యవసాయంతో ఎంతో ప్రయోజనం

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి గ్రామంలో తెలంగాణా రాష్ట్రం నల్గొండ, వరంగల్ జిల్లాలకు చెందిన రైతులు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సోమవారం సందర్శించి మెలకువలను తెలుసుకొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పంటలు పండించి విజయాలను సాధిస్తున్న స్థానిక రైతులను కలిసి మెలకువలను తెలుసుకొన్నారు. వడ్లమూడికి చెందిన రైతులు సూర్యదేవర ఉమామహేశ్వరరావు, పాటిబండ్ల శ్రీధర్ సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల్లో వరి పంటలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి పండించడం వల్ల వరిలో వరు వ్యవస్థ దృఢంగా ఉంటుందన్నారు. రసాయన వ్యవసాం చేసే వాళ్ళ యొక్క పొలం వేరు వ్యవస్థను పరిశీలించారు. వరిలో ఏ గ్రేడ్ మోడల్‌లో ప్రధానంగా వరి ఒకటే కాకుండా గట్ల మీద రకరకాల కూరగాయలు పండించడం, తదితర అంశాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, యూనిట్ ఇన్‌చార్జిలు అభిలాష్, అదుష రైతులు పాల్గొన్నారు.



### ప్రారంభమైన క్రిస్మస్ పండుగ నెల

**కర్లపాలెం, నవంబర్25,ప్రభాతవార్త:** క్రైస్తవులు అత్యంత ఘనంగా భారీగా జరుపుకునే క్రిస్మస్ పండుగ నెల నవంబర్ 25వ తేది నుంచి ప్రారంభమవుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే ఈ పండుగను ఒక నెల రోజులు ముందు నుంచే గ్రామాల్లో ఉన్న ప్రార్థనా మందిరాల మీద ఇళ్లమీద క్రైస్తవులు యేసు క్రీస్తు పుట్టకకు చిహ్నంగా నక్షత్రాన్ని ఏర్పాటు చేసుకుంటారు. సోమవారం అర్ధరాత్రి నుంచే కర్లపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ప్రార్థనా మందిరాల మీద భారీ అలంకరణతో నక్షత్రాలను ఏర్పాటు చేశారు. నేటితో ప్రారంభమై డిసెంబర్ 25వ తేది క్రిస్మస్ పండుగ రోజు జరిగే ప్రత్యేక ఆరాధనతో క్రిస్మస్ పండుగ ముగుస్తుంది.

## ఫిర్యాదుదారుల సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి

**బావట్ల, నవంబర్25,ప్రభాతవార్త:** ఫిర్యాదుదారుల సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిషనల్ ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకొని వారి వ్రాతపూర్వక అర్జీలను క్షుణంగా పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్దిష్ట గడువులోపు వాటిని పరిష్కరించి బాధితులకు త్వరితిగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై మొత్తం 33 మంది అర్జీదారులు వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటుగా పిజి ఆర్ ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వాములకు మండల కాలం సద్ది కార్యక్రమం

**కర్లపాలెం, నవంబర్25,ప్రభాతవార్త:** కర్లపాలెం అయ్యప్పస్వామి దేవాలయంలో మాల ధరించిన అయ్యప్ప, శివ, భవానీ స్వాములకు దాతల సహకారంతో మండల కాలం పాటు చద్ది అందించే కార్యక్రమం సోమవారం ప్రారంభమైనది. ఈ సందర్భంగా వినాయకుడు, కలియుగ దైవం, వెంకటేశ్వర స్వామి, విష్ణుమూర్తి లక్ష్మీ, శివుడు పార్వతి, కనకదుర్గమ్మ, అయ్యప్ప స్వాములకు అష్టోత్తర పూజలు, పడి పూజలను పెదమల్లు ఉదయ చంద్రరావు సుజాత, బి సాయి మహేంద్ర వెంకటజ్యోతి, ఎం ఆంజనేయ ప్రసాద్ చాందిని, శిఖా కొల్లు గోవిందరాజులు అరుణ దంపతులు చేశారు. అనంతరం స్వాములకు చద్ది అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుమెత్స శ్రీనివాసరావు, మెడతాటి శేషగిరిరావు, రాపర్ల కృష్ణప్రసాద్, గాజుల శ్రీనివాసరావు, ఆట్ల వేణు మోహనరెడ్డి, పరిమి దత్తాత్రేయశర్మ, నాయుడు వెంకటనారాయణ, తునుగుంట్ల వెంకటసుబ్బారావు, కన్నానాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏట్రావారిపాలెంలో అంతర్గత రహదారులు నిర్మాణానికి శంకుస్థాపన

**బాపట్ల, నవంబర్25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎట్రావారిపాలెం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన 320మీటర్ల సిమెంట్ రోడ్డుకు గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వం లో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆట్ల నాగలక్ష్మీ, చీరాల శ్రీనివాసరెడ్డి, ఇంఛార్జీ సెక్రటరీ ఆట్ల మురళి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## స్త్రీలపై హింసను అరికట్టాలి

**కర్లపాలెం, నవంబర్25,ప్రభాతవార్త:** సమాజంలో మహిళల మీద జరుగుతున్న హింసను అరికట్టాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో సెర్ప్ సౌజన్యంతో ఎంపిడివో కార్యాలయం నుండి లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో మహిళలు చే మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దార్ సుందరమ్మ, ఎంపిడివో అద్దురి శ్రీనివాసరావు, డిటి శ్రీదేవి, సూపర్టెండెంట్ రజని, ఎపిఎం శ్రీనివాసులు రెడ్డి, సిసిలు, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.




## సమాఖ్య కార్యాలయంలో జెండర్ మహోత్సవాల శిక్షణ




**కొల్లూరు, నవంబరు 25 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని మండల సమైఖ్య కార్యాలయంలో సోమవరం జెండర్ మహోత్సవాల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ ఈ శిక్షణలో పిల్లలపై జరిగే లైంగిక వేదింపులు చట్టం లింగ వివక్షత లేకుండా అందరికీ విద్యను అందించడం అనే కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం రాము మాట్లాడుతూ 26వ తేది నుండి మండల పరిధి గ్రామాల్లో జెండర్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం జెండర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ క్రమంలో కొల్లూరు ఎంపీడీవో నరసింహారావు, ఏపిఎం గాలి రాము, పీపీలు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే గ్రీవెన్స్

**కొల్లిపర, నవంబరు 25 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించటం కోసమే ప్రతి సోమవారం గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్థ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు ధరఖాస్తులు రావటంతో వాటిని పరిష్కరించాలని సంభంధిత అధికారులను తహశీల్దార్ ఆదేశించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో పెట్టిన ప్రతి ధరఖాస్తును పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మీ, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, ఈవోపిఆర్‌డి భార్గవ్, ఎంఈవో సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక వన భోజనాలతో ఆత్మీయతానురాగాలు

### -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** కార్తీక వన సమారాధనల వల్ల ప్రజల్లో ఆత్మీయతానురాగాలు బలపడతాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి క్వారీ శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి సన్నిధానంలో ఎంపిటీసి మునియ్య ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో అంబటి ముఖ్య అతిథిగా పాల్గొనానరు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కార్తీక మాసం అతి పవిత్రమైనదన్నారు. హరిహరులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా అంతా సుఖాలు, సుభాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలకు, అనాధలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**గుంటూరు విద్య, నవంబర్ 25,ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలోని రెండో డివిజన్ మణిపురంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కె.ఎం.సి.ఈ వ్యవస్థాపకులు షేక్ అబ్దుల్ సత్తార్ తన 93వ పుట్టినరోజును పురస్కరించుకొని పేదలకు, నిరాశ్రయులకు, అనాధలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసి తన సహృదయతను చాటుకున్నారు. తండ్రికి తగిన తనయుడిగా ఏఐఎంఐఎం నగర అధ్యక్షులు షేక్ బాజిత్ భాషా కూడా ఐ ఫౌండేషన్‌ను స్థాపించి విస్తృత రీతిలో ప్రజాసేవలో పాలిభాగస్తులు కావడం ఎంతైనా అభినందనీయం. ఈ సందర్భంగా అబ్దుల్‌సత్తార్ మాట్లాడుతూ దేశభక్తిని మించిన భక్తి మరోకటి లేదన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే దేశసేవ దేశభక్తిని అలవర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు అని సాంఘిక సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ అన్నారు. రామకృష్ణాపురం గ్రామంలోని గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్స్ జాన్సన్, శైలజా ఆధ్వర్యంలో వైజ్ఞానిక చిత్రకళ ప్రదర్శన నిర్వహించారు.



ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్‌తో పాటు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఉండే ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, విజ్ఞాన ప్రదర్శనలు అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించి లబ్ధిపొందాలి

**రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 25, ప్రభాతవార్త:** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలద్వారా ప్రభుత్వానికి విక్రయించి లబ్ది పొందాలని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్‌యార్డులోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి సకాలంలో నగదు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామలక్ష్మీ, వ్యవసాయశాఖ ప్రతినిధులు, మార్కెట్‌యార్డు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

**చెరుకుపల్లి, నవంబరు 25, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు, ఖాతాదారులకు మెరుగైన బ్యాంక్ సేవలు కల్పించాలనే లక్ష్యంతో ఎల్లప్పుడూ తమ శాఖ పనిచేస్తుందని చైతన్య గోదావరి గ్రామీణబ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఆధునిక సౌకర్యాలతో, సేవలతో కూడిన నూతన శాఖా కార్యాలయాన్ని సోమవారం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్య గోదావరి గ్రామీణబ్యాంక్ చెరుకుపల్లి శాఖలో ఇప్పటి వరకు 18కోట్ల రూపాయలమేర డిపాజిట్‌రూపంలో నగదు ఉందని అయినప్పటికీ ఖాతాదారులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో 50 కోట్ల రూపాయలకు పైగా రుణాలను అందించామన్నారు. నూతన బ్యాంక్ కార్యాలయంలో నేటి నుంచి డిజిటల్, మొబైల్, పూర్తిస్థాయి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ కృష్ణారావు, బ్యాంక్ ప్లానింగ్ మేనేజర్ కె ఆంజనేయులు, క్యాషియర్ మృదుల, నాయకులు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, రావూరి ఆంజనేయులు, దివి రాంబాబు, బ్యాంక్ సిబ్బంది భాస్కరరావు, టిఎన్ సాయి, పూడివాడ అనిల్‌కుమార్, పలువురు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అవగాహన ర్యాలీ

**నరసరావుపేట క్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త :** రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిఎస్పీ కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో పట్టణంలో సోమవారం అవగాహన ర్యాలీ జరిగింది. ట్రాఫిక్ సి.ఐ. సి.హెచ్.లోక్‌నాధం, పట్టణ టూటౌన్ సి.ఐ. హైమారావు పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలకు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడమే కారణం అన్నారు. నిబంధనలు పాటించకపోవడం, వ్యతిరేక దిశలో ప్రయాణించడం, హెల్మెట్, సీటు బెల్ట్ లేకపోవడం, అతివేగం, యూటర్న్ తీసుకునే సమయంలో వాహనాలను గమనించకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడవద్దని వారు సూచించారు. ట్రాఫిక్ ఎస్.ఐ. వేణు, ఎస్.ఐ. అరుణ, స్కూల్ హెచ్‌ఎం రవికాంత్ పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కరాటే పోటీలలో కెరిడ్జ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**రొంపిచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్త :** జాతీయ స్థాయి కరాటే పోటీలలో కెరిడ్జ్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూశారు. వివరాలను ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం పాఠశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమంలో తెలియజేశారు. నవంబర్ 24న జిల్లా స్టేడియంలో జాతీయస్థాయి కరాటే పోటీలలో తమ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పి.నమస్వి, మధుహరణి, 11వ సంవత్సరాల విభాగంలో నిక్షేప్, తేజ్‌రాహుల్, గురుహంసిని లు, 12వ సంవత్సరాల విభాగంలో సి.హెచ్.నిరీక్షణ, సాత్విక, హర్షిణి, 13 సంవత్సరాల విభాగంలో చైతన్య పవన్‌కుమార్, నరసింహారెడ్డి, 14 సంవత్సరాల విభాగంలో జి.సందీప్‌లు బహుమతులు గెలుచుకున్నారు. విజేతలను నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ కె.నాసరయ్య, కె.బాపూజీ, ప్రిన్సిపాల్ బర్నబాస్ అభినందించారు.



## ఈవిఎంలపై పార్లమెంట్‌లో పోరాటం చేయాలని ఎంఐఎం నాయకుల వినతి

**నకరికల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త :** దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి ఈవిఎంలతో ఓటర్లను మోసం చేస్తుందని, దీనిపై పార్లమెంట్‌లో పోరాటం చేయాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి అన్నారు. సోమవారం ఎం.పి.అసవుద్దీన్ ఒవైసికి వినతిపత్రం అందజేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఎంఐఎం 16 స్థానాలలో పోటీ పడితే 15 చోట్ల 700 లోపు ఓట్లు రావడం దారుణంగా ఉందన్నారు. దేశంలో ప్రతిపక్షం లేకుండా బిజెపి కుట్ర చేస్తుందన్నారు. అదే విధంగా మహారాష్ట్ర తరహాలోనే ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అరుణాచల్, గుజరాత్, మణిపూర్, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాలలో ఈవిఎంలతోనే బిజెపి గెలిచిందని మౌలాలి ఆరోపించారు.

## కలెక్టర్ కార్యాలయానికి ప్రజా సంఘాలు, బిసి సంఘాలు వినతిపత్రాలు అందజేత

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని నాయకులు అందజేశారు. సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు మాట్లాడుతూ బిసి కుల జనగణన జరిపించాలన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగాలలో బిసిలకు సమన్యాయం జరిగేందుకు గణన అవసరమన్నారు. బిసి సంరక్షణ చట్టం అమల్లోకి తేవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళి, సిద్ధయ్య, రమేష్, కొండల గౌడ్ పాల్గొన్నారు.

**వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ...**

వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో సోషల్ యాక్టివిస్ట్ ఈదర గోపిచంద్ నాయకత్వంలో జిల్లా అధికారులకు వినతిపత్రం సోమవారం అందించారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లకు రూ.10 వేలు జీతం చేస్తామని చెప్పి అన్యాయం చేశారన్నారు. కూటమి నాయకులు ఇటువంటి మోసానికి పాల్పడటం దారుణమన్నారు. హామీలు అమలు చేయాలంటే తనకు భయమేస్తుందని సిఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందని వాలంటీర్ల సంఘం నాయకులు అన్నారు.

**ఎన్ఎస్‌పి కాలువలకు మరమ్మత్తులు చేయాలి...**

ఎన్ఎస్‌పి కాలువలకు మరమ్మత్తులు చేయాలని పీడిఎం నాయకులు రామకృష్ణ, వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, మస్తాన్‌వలిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి నుండి విఠంరాజుపలి సాయిబాబా గుడి ప్రక్కగా వెళ్ళే కాలువ పూర్తిగా మూసుకుపోయిందన్నారు. రైతులకు సాగు నీరు లేక పంటలు పండించలేకపోతున్నారని తెలిపారు. గతంలో ఇచ్చిన అర్జీలను అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

26-11Pg5.qxd:26-11Pg5.qxd 01/01/01 8:02 AM Page 1



# సంభాల్ అల్లర్లలో సమాజ్‌వాది ఎంపి

# 25 మంది అరెస్టు, 400 మందిపై కేసులు




**సంభాల్(యుపి), నవంబరు 25:** సంభాల్‌మసీదు సర్వేకు వెళ్లిన అధికారుల బృందంపై రాళ్లురువ్వడం ఆపై కాల్పులుజరిగిన ఘటనలో మొత్తం పోలీసులు ఇప్పటివరకూ 25 మందిని అరెస్టు చేసారు. సుమారు 400 మందిపై ఏడు కేసులు నమోదుచేసారు. వారిలో సమాజ్‌వాదిపార్టీ ఎంపి జియావుర్ రహమాన్ బార్క్ కూడా ఉన్నారు. ఆయన పార్టీ సన్నిహితుడు ఇక్బాల్ మహమూద్ సన్ నవాబ్ సుహైల్ ఇక్బాల్‌లు కూడా కేసులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో నిర్వహించ తలపెట్టిన సర్వే సందర్భంగా స్థానికులు పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ముఘల్ కాలం నాటి షామి జామా మసీదులో ఆదివారం ఉదయం సర్వే సందర్భంగా పెద్ద ఎత్తున ఘర్షణలు చెలరేగియా. ఇపుడు ఈ మసీదును దేవాలయం కూల్చి కట్టారన్న అభియోగాలతో కోర్టు సర్వేకు ఆదేశించింది. నిరసనకారులు కొన్ని వాహనాలను కూడా దగ్ధంచేసి పోలీసులపై రాళ్లురువ్వారు. ఈ సందర్భంగా పోలీసులు అల్లరిమూకను చెదరగొట్టేందుకు టియర్‌గ్యాస్‌ను కూడా ప్రయోగించారు. 20మందికిపైగా పోలీస్ సిబ్బంది గాయపడ్డారు. వీరిలో ఒక కానిస్టేబుల్ పరిస్థితి విషమంగా ఉంది. ఎస్‌పి కిషన్‌కుమార్ మాట్లాడుతూ నిరసనకారులను డ్రోన్‌ఫుటేజి ద్వారా గుర్తించినట్లు తెలిపారు. జాతీయ భద్రతాచట్టం పరిదిలో వీరిపై కేసులు నమోదు చేసామన్నారు. దీనిపై సమాజ్‌వాదిపార్టీ ఎంపి బార్క్ మాట్లాడుతూ ఈసంఘటనకు పూర్తిగా పోలీసులే బాధ్యులని ఆరోపించారు. తమపై దాడి కుట్రలో భాగమేనన్నారు. పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని, ప్రైవేటు ఆయుధాలతో వచ్చి తమపై కాల్పులు జరిపారని, ప్రభుత్వ ఆయుధాలు కానే కావన్నారు. ఈకుట్రలో ముస్లింలను చేర్చారని వారిపైనే కాల్పులు జరిపి హతమార్చాలని చూసారన్నారు. ముస్లింలపై జరిగిన దాడి ప్రభుత్వదాడి అని సమాజ్‌వాదిపార్టీచీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. దాడి సంఘటన జరిగిన రోజున మా ఎంపి జియావుర్ రెహమాన్ ఆప్రాంతంలో లేనేలేరని అయినా కూడా ఆయనపై కేసు నమోదుచేసారని, మావద్ద అన్ని వీడియోలున్నాయని, ఇది కేవలం ప్రభుత్వం చేసిన దాడి మాత్రమేనని ఆరోపించారు. సంభాల్‌లో సమాజ్‌వాదిపార్టీకి ఉన్న పట్టును నిస్తేజ పరిచేందుకు ప్రభుత్వం ఈ కుట్రలుచేస్తోందని ఆరోపించారు. యుపిలోనికన్నౌజ్‌నుంచే ఎంపి అయిన యాదవ్ బిజెపిప్రభుత్వం ఒక వ్యూహాత్మకంగా కుట్రచేస్తోందనిఆరోపించారు. సంభాల్ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసారు. సోమవారం 12వ తరగతివరకూ ఉన్న స్కూళ్లన్నింటినీ మూసివేసారు. ఈ సంఘటనపై నడుస్తున్న కేసులో న్యాయవాది మాట్లాడుతూ 1529లో ముఘల్ చక్రవర్తి బాబర్ ఇక్కడ ఉన్నదేవాలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించినట్లు రికార్డులు చెపుతున్నాయని అన్నారు. చరిత్రాత్మక నిజాలనున దాచిపెడుతున్నారని, ప్రార్థనామందిరాల పవిత్రతను దెబ్బతీస్తున్నారని 1991లో ఆరాధనా మందిరాలచట్టం ప్రకారం వీటిపవిత్రతను కాపాడాలని ఉందన్నారు. న్యాయవాది విష్ణుశంకర్‌జైన్ మాట్లాడుతూ సర్వేబృందం ఈస్థలంలో సమగ్ర సర్వేచేసిందని, విడియో, ఫోటోలు కూడా తీసారని కోర్టుమార్గదర్శకాలను అనుసరించినట్లు చెప్పారు. నివేదిక ఈనెల 29వ తేదీకల్లా కోర్టుకు అందచేయడం జరుగుతుందన్నారు.

## మహారాష్ట్ర పిసిసీచీఫ్ నానాపాటోల్ రాజీనామా

### కాంగ్రెస్ ఓటమికి నైతికబాధ్యతగా వైదొలగుతున్నట్లు ప్రకటన



**ముంబయి, నవంబరు 25:** మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్ పిసిసి చీఫ్ పదవినుంచి వైదొలిగారు. మహావికాస్ అగాఢి ఇటీవల జరిగిన అసెంబ్లీఎ న్నికల్లో ఘోరంగా దెబ్బతినడం దీనికితోడు కాంగ్రెస్ పార్టీకి సైతం విఘాతం కలగడంతో ఈ ఓటమికి నైతిక బాధ్యతవహిస్తూ వైదొలుగుతున్నట్లుప్రకటించారు. నానాపాటోల్‌కూడా తన నియోజకవర్గం సకోలి నుంచి అతితక్కువ మెజార్టీ అంటే 208 ఓట్ల తేడాతో గెలిచారు. 2021లో పాటోల్ మహారాష్ట్రచీఫ్‌గా బాధ్యతలుచేపట్టారు. ఆనాడు బాలా సాహెబ్ తోరట్‌నుంచి పిసిసి చీఫ్ పదవిని చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు చూపించిన కాంగ్రెస్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చతికిలపడింది. మొత్తం 17 స్థానాల్లో పోటీచేస్తే 13 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. ఎంవిఎ మిత్రులందరికంటే ఎక్కువ సీట్లు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సీట్ల పెంపకం కుదరకపోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ దెబ్బతిన్నదని పాటోల్ చెపుతున్నారు. శివసేనథాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలమధ్య సీట్ల పంపకంలో తేడాలే పార్టీ ఓటమికి కారణమయిందని కాంగ్రెస్‌నేతల వాదనగా ఉంది. టీమ్‌థాకరే అయితే పాటోల్ సీట్ల పంపకాల్లో జోక్యంచేసుకోవడాన్ని సుతారము ఇష్టపడలేదు. ఎన్నికల ఫలితాలకు రెండురోజుల ముందుకూడా పాటోల్ ఎంవిఎ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ ఆధ్వర్యంలోనేనడుస్తుందని చెపుతూ వచ్చారు. ఈ వ్యాఖ్యలు శివసేన థాకరే నేత సంజయ్‌రౌత్ ఎంతమాత్రం అంగీకరించలేదు. బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ఈసారి ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. 235 స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఎంవిఎ సుదూరంగా నిలిచింది. కేవలం 49 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది.

## షిండేసేన శాసనసభా పక్షనేతగా ఏక్‌నాథ్‌షిండే



**ముంబయి, నవంబరు 25:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తాజాగా షిండేసేన శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయానయరు. 57 మంది ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముంబయిలోని సబర్బన్‌లో ఒక హోటల్‌లో సమావేశం అయిన ఎమ్మెల్యేలంతా షిండేను తమ నేతగా ఎన్నుకున్నారు. అనూహ్య విజయానికి షిండే కృషి కీలకమని ప్రశంసిస్తూ ఒక తీర్మానం, ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షాలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు చెపుతూ మరో తీర్మానం ఆమోదించారు. మహాయుతి అలయన్స్‌పై మహారాష్ట్రప్రజలు ఎంతో నమ్మకం ఉంచి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మూడో తీర్మానం ఆమోదించారు. నియోజకవర్గాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంపై ముందు శ్రద్ధచూపించాలని ఇప్పటినుంచే నియోజకవర్గాలకు వెళ్లాలని షిండే ఎమ్మెల్యేలనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. ఓటర్లపట్ల ఎంతో నిజాయితీగా ఉండాలని, ముంబయి చుట్టూ తిరగడం మానేసి నియోజకవర్గాల్లో కృషిచేయాలని ఆయన కోరారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, మనకు భారీమెజార్టీ ఇచ్చిన వారిని మనం ఆదరించాలని ఆయన చెప్పారు. మహాయుతి ఇపుడు మరింత శక్తివంతంగా మారిందని, మిత్రులపై ఎవ్వరూ ఎలాంటి వ్యాఖ్యలు విమర్శలు చేయవద్దని అపోహలకు దారితీస్తుందని చెప్పారు. లడ్కీబహిన్ యోజన కింద మహిళలకు 2100 రూపాయలు తమ ప్రభుత్వం ఇస్తుందని ఇదే కూటమి విజయానికి దోహదం చేసిందన్నారు. నన్ను ఎన్నుకోవడంపట్ల సోదరీమణులందరికీ రుణపడి ఉన్నానన్నారు. మీకు హామీ ఇచ్చినట్లే రూ.2100 అందరికీ ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తమ ప్రభు త్వం సామాన్య ప్రజల ప్రభుత్వమని మహారాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని షిండే చెప్పారు.

## మందుపాతరల వినియోగాన్ని నిలిపివేయండి

### ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్



**కాంబోడియా, నవంబరు 25:** అనేక దేశాల్లో మందుపాతరల ఉత్పత్తి, వినియోగం పెరుగుతుండడంపై ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. యాంటీపర్సనల్ ల్యాండ్‌మైన్స్ ఉత్పత్తిని, వినియోగాన్ని నిలిపివేయాలని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్, పోప్ ఫ్రాన్సిస్ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. కాంబోడియాలో ఏర్పాటు చేసిన ఓ సదస్సులో గుటెరస్ మాట్లాడుతూ ఒట్టావా ఒప్పందం అమలు చేయని కొన్ని దేశాలు వాటి వినియోగాన్ని పునరుద్ధరించుకోవడం వల్ల ముప్పు మరింత పెరుగుతోందన్నారు. రష్యా, మయన్మార్, ఇరాన్, ఉత్తర కొరియా దేశాల్లో మందుపాతరల వినియోగం ఇంకా కొనసాగుతోంది. వీటితోపాటు కాంబోడియా, భారత్, మయన్మార్, పాకిస్థాన్, గాజాలోనూ వీటిని వినియోగిస్తున్నారు. మందుపాతర కారణంగా గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 5,757మంది మృతి చెందడం లేదా గాయపడినట్లు 'లాండ్‌మైన్ మానిటర్' నివేదిక వెల్లడించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ వీటి వినియోగం భారీగా కనిపిస్తోంది. ఉక్రె యిన్‌లో పుతిన్ సైన్యం వీటిని భారీగా వినియోగిస్తుండగా ఇటీవల ఉక్రెయిన్‌కు యాంటీపర్సనల్ ల్యాండ్‌మైన్స్‌ను ఇవ్వాలని అమెరికా కూడా నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ల్యాండ్‌మైన్స్ వాడకంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఐరాస చీఫ్ గుటెరస్.. వీటి ద్వారా పౌరులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందన్నారు. ఘర్షణలు ముగిసినప్పటికీ ఈ ఆయుధాల ముప్పు తర్వాతి తరాలను భయాందోళనలకు గురి చేస్తాయన్నారు.

## భీకరంగా మారిన ఉక్రెయిన్ యుద్ధం..

### వందల కొద్దీ గ్లైడ్ బాంబులు ప్రయోగిస్తున్న రష్యా

**కీవ్, నవంబరు 25:** రష్యా తమపై వందలకొద్దీ గ్లైడ్ బాంబులను ప్రయోగిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ వెల్లడించారు. గత వారం 800 కెవిబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువున్న బాంబులతో దాడులు చేసినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు మెరుగైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఇండిపెండెంట్ పత్రిక కథనంలో పేర్కొంది. 'ఉక్రెయిన్ కొత్త ఆయుధాల పరీక్షా కేంద్రం కాదు. కానీ, రష్యా మాత్రం మా ప్రజలను చంపడం కొనసాగిస్తోంది. భయభ్రాంతులను సృష్టించడంతోపాటు బలహీనపరుస్తోంది' అని జెలన్‌స్కీ పేర్కొన్నారు. గతవారం రష్యా ఓరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణితోపాటు ఖండాంతర క్షిపణితో కూడా ఉక్రెయిన్ నగరాలపై దాడులు చేసింది. దీంతో యుద్ధం మరింత తీవ్రమైంది.



**రష్యాపై విరుచుపడిన స్ట్రామ్ షాడోలు:** కొన్నాళ్ల క్రితం బ్రిటన్ అందించిన స్ట్రామ్ షాడో క్షిపణులతో ఉక్రెయిన్ దళాలు రష్యాపై దాడులు చేశాయి. విమానం నుంచి దాదాపు 12 క్షిపణులు ప్రయోగించడంతో 500 మంది ఉత్తర కొరియా సైనికులు చనిపోయినట్లు డెయిలీ మెయిల్ కథనంలో పేర్కొంది. దీంతోపాటు ఒక లెఫ్టినెంట్ జనరల్ స్థాయి అధికారితో సహా 18 మంది రష్యా ఆఫీసర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై మాస్కో నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉత్తర కొరియాకు చెందిన ఓ జనరల్ కూడా గాయపడినట్లు తెలుస్తోంది. రష్యా లోపలి భూభాగాలను లక్ష్యంగా చేసుకొని ఈ క్షిపణులను ప్రయోగించడం ఇదే తొలిసారి. మరియినో అనే ప్రాంతంలో ఈ దాడది జరిగింది. అమెరికాకు చెందిన గ్లోబల్ డిఫెన్స్ కార్పొరేషన్ కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. ప్రస్తుతం 10,000 మంది ఉత్తర కొరియా సైనికులు రష్యాలో పోరాడుతున్న విషయం తెలిసిందే.

## రోప్‌వే ప్రాజెక్టుతో మాకు ఉపాధికరవు

### వైష్ణోదేవి మందిర ప్రాంతంలో ఆందోళనలు



**కాట్రా, నవంబరు 25:** వైష్ణోదేవి మందిరానికి వెళ్లే రోప్‌వే ప్రాజెక్టు స్థానికుల్లో తీవ్ర ఆందోళనలు రేకెత్తించింది. చిన్నపాటి షాప్ కీపర్లు, గుర్రపు సవారీలు, కార్మికులు, స్థానిక వర్తకులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జమ్ములోని కాట్రా బేస్ క్యాంప్‌లో ఈ నిరసన ప్రదర్శననిర్వహించారు. జమ్ముకాశ్మీర్‌లోని రైసీ జిల్లాలో జరిగిన ఈనిరసన ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో అనేకమంది గాయాలపాలయ్యారు. శ్రీమాతావైష్ణోదేవిబోర్డు 250 కోట్లతో ప్యాసింజర్ రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీకారంచుట్టింది. తారా కోటే మార్గ్‌నుంచి సంజిచాట్‌కు ఈ రోప్‌వే నిర్మించనున్నది. 2.4కిలోమీటర్ల రోప్‌వే సాయంతో కేవలం ఆరునిమిషాల్లోనే మందిరానికి చేరుకునే అవకాశం కలుగుతోంది. దీనివల్ల యాత్రీకులకు మేలుజరుగుతున్నది. ప్రత్యేకించి వయోవృద్ధులకు ఎంతో మేలు చేస్తుందని చెపుతుంటే స్థానికులు మాత్రం ఈప్రాజెక్టువల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని వాదిస్తున్నారు. వందలాదిమంది షాప్‌కీపర్లు, పోర్టర్లు, పోనీ సర్వీస్‌రైడర్లు ఈ బైఠాయింపు నిరసనలో పాల్గొన్నారు. భారత్‌మాతాకి జై అంటూ తమ నిరసనను తెలియజేసారు. ఈప్రాజెక్టు సాంప్రదాయంగా వస్తున్న రూట్‌ను బైపాస్‌చేస్తుందని దీనివల్ల తమకు ఉపాధి కరవవుతుందని చెపుతున్నారు. షాప్‌కీపర్ల సంఘం అధ్యక్షుడు ప్రభాత్ సింగ్ మాట్లాడుతూ ఈ రోప్‌వే ప్రాజెక్టును మేం ఆమోదించబోమని, అమలు కానీయబోమని స్పష్టంచేసారు. మూడేళ్లుగా ఈప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సిఆర్‌పిఎఫ్ వాహనాన్ని కూడా నిరసనకారులు అడ్డగించారు. కాట్రాలోని ప్రధాన బస్‌స్టాప్‌ను కూడా నిలిపివేసారు. ఇక్కడినుంచే వైష్ణోదేవి మందిరానికి వెళ్లాల్సి ఉంటుంది. ఏటా 80 లక్షలమందికిపైగా యాత్రీకులు వైష్ణోదేవి మందిరానికి వస్తుంటారు. ఈనెల 22వ తేదీనుంచే ఈసంఘాలు 72 గంటల బంద్‌కు పిలుపుపిచ్చాయి. మరోరోజు పొడిగించాయి. ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయాలని, ఆర్థికనష్టాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేసారు. ఇప్పటివరకూ 13 కిలోమీటర్ల ట్రెక్కింగ్ రూటులో మందిరానికి వెళ్లాల్సి వచ్చేది. ఇపుడు ఈ రోప్‌వే సాయంతో కేవలం ఏడు నిమిషాల్లోనే మందిరప్రాంతానికి చేరుకునే వీలు కలుగుతున్నది.

## ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి పక్షపాత ధోరణి తగదు


### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**లక్నో, నవంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే నిర్వహిస్తుండగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ స్పందించారు. అధికారంలో ఉన్న బిజెపిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంభాల్‌లో జరిగిన హింసాత్మక ఘటనపై విచారణ వ్యక్తం చేస్తున్నా. బిజెపి ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రజలు అధికారం ఇచ్చింది చీలికలు సృష్టించడానికేనా? దేశ ప్రయోజనాలను మరిచి, మతాలు, వర్గాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి చూపడం ఆందోళనకరం. దయచేసి ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అన్ని పార్టీల సలహాలు తీసుకోకుండా పాలనా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇది ప్రస్తుత పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్రజల మరణాలకు దారి తీసింది. ఈ ఘటనపై బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని రాహుల్ డిమాండ్ చేశారు. కుల, మత ద్వేషాలు లేకుండా భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని రాజ్యాంగం చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కాగా జిల్లా కేంద్రం సంభాల్‌లో ఓ ప్రార్థనా మందిరాన్ని సర్వే చేయాలంటూ కోర్టు ఆదేశించింది. ఈ సర్వే కొనసాగుతున్న సమయంలో అల్లర్లు చెలరేగాయి. స్థానికులు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. అక్కడ జరిగిన ఘర్షణల్లో ముగ్గురు యువకులు మృతిచెందగా, మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తాజాగా స్పందించిన రాహుల్ గాంధీ బిజెపిపై నిప్పులు చెరిగారు.

## సామ్యవాద,లౌకిక పదాలు తొలగించలేం

### రాజ్యాంగపీఠిక పిటిషన్ల విచారణపై సుప్రీం తీర్పు




**న్యూఢిల్లీ,నవంబరు 25:** రాజ్యాంగప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలయిన పిటిషన్లను కొట్టివేసింది. సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం తీర్పు చెప్పింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ బిజెపి నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేసారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చ జరగలేదని వారు వాదించారు. అత్యవసర పరిస్థితి సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈపిటిషన్లపై వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబరు 22న తీర్పు రిజర్వుచేసి తాజాగా ఆపిటిషన్లను కొట్టి వేసింది. ఈపదాలకు వివిధ వివరణలున్నాయని వేరువేరుగా అన్వయించుకుం టున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. సోషలిజం అంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలని సమానత్వం అనే అంశాన్ని ప్రతిబింబిస్తుందని పిటిషనర్లు మరో విధంగాచూడకూడదని అప్పుడు వేరే అర్థం కూడా స్ఫురిస్తుందని అన్నారు. ఇక సెక్యూలర్ పదం కూడా ఇపుడు అం తేనని సుప్రీం ధర్మాసనంవ్యాఖ్యలు చేసింది. 1976 ఇందిరాగాంధీ ప్రభు త్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యంగ పీఠికలో సెక్యూలరిస్టు సోష లిస్టు సమగ్రత పదాలను చేర్చారు. అయితే రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోష లిస్టు అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్ చేస్తూ పిటిషనర్లు సుబ్ర హ్మణ్య స్వామి, విష్ణుశం కర్‌జైన్, బలరాం సింగ్, అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్‌లు సర్వో న్నత న్యాయస్థానంలో సవాల్ చేసారు. రెండు పదాలను తొలగించాలని కోరారు.

1975 నుంచి 1977 మధ్య అత్యవసర సమయంలో జరిగిన సవరణ చట్టబద్ధతను వారు ప్రశ్నిం చారు. పిటిషన్లపై వాదనలు విన్న న్యాయ స్థానం ఈ పిటిషన్లను తోసిపుచ్చుతూ తీర్పు నిచ్చింది.



## షిండేశివసేనలో చేరిన కాంగ్రెస్ రెబల్

**ముంబయి, నవంబరు 25:** అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన కాంగ్రెస్ రెబెల్ మనోజ్‌షిండే ఎన్నికలు ముగిసిన వెంటనే శివసేన గూటికి చేరారు. షిండేచేతిలో ఓడిపోయిన మనోజ్‌షిండే ఇపుడు ఆయన సమక్షంలోనే శివసేన తీర్థం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే కోప్రీ పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానంనుంచి షిండేవర్గం సేన అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే ఆస్థానంనుంచి మనోజ్‌షిండే కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు. దాంతో ఆయన స్వతంత్రునిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో నామినేషన్ ఉపసంహరింపచేసేందుకు కృషిచేసినా వినలేదు. దాంతో పార్టీ ఆయన్ను ఆరేళ్ల పాటు సస్పెండ్ చేసింది. ఇక ఎన్నికల్లో ఆ నియోజకవర్గంనుంచి సీఎంఏక్‌నాథ్‌షిండే ఘన విజయం సాధించారు.

## వాయుకాలుష్యం తగ్గేవరకూ నిబంధనలు సడలించలేం

### ఢిల్లీ పరిస్థితిపై సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశరాజధాని ఢిల్లీతోపాటు ఎన్సీఆర్‌పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్-4 ఆంక్షలను సడలించలేమని సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది. గాలినాణ్యత మెరుగుపడేవరకూ ఆదేశాలు సడలించలేమని సుప్రీం స్పష్టంచేసింది. యాక్షన్‌ప్లాన్-4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులుకోల్పోయారని, ఈక్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని, ఎన్సీఆర్‌పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందడంలేదని, ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునఃప్రారంభించే అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని సుప్రీం బెంచ్ ఆదేశించింది. కమిషన్ ఫర్ ఎయిర్‌క్వాలిటీమేనేజ్‌మెంట్ తక్షణ కార్యాచరణప్రారంభించాలని సూచించింది. ఢిల్లీలో వాయునాణ్యత స్వలనపంగా మెరుగుపడింది. అయితే చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 12వ తరగతి వరకూ అన్ని పాఠశాలలను మూసివేసారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కాలుష్యానికి పొగమంచుకూడా తోడుకావడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఈ క్రమంలో జనం శ్వాస తీసుకోడానికి సైతం ఇబ్బందిపడుతున్నారు. కాలుష్యనేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితేకాని బయటకు రావద్దని ఆదేశించారు. ఢిల్లీ పర్యావరణ అధికారులుసైతం మార్గదర్శకాలు జారీచేసారు. గ్లోవ్స్, మాస్కులు తప్పనిసరి అని ఆదేశించారు. ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీ ఉండాలని, బయటిప్రాంత కాలం చెల్లిన వాహనాలను అనుమతించవద్దని, భారత్-6 వాహనాలు మినహా మరే ఇతర వాహనాలు వద్దని అధికారులు హుకం జారీచేయడంతో సరిహద్దుల్లో భద్రత పటిష్ఠంచేసారు. అదేవిధంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో కూడా ప్రజలను ఈ మంచుప్రభావం చలిపులి వణికిస్తోంది. గురుగ్రామ్‌లో కూడా ఇప్పటికే 12వ తరగతివరకూ క్లాసులను నిలిపివేసారు. అదేవిధంగా నోయిడా ప్రాంతంలో కూడా ఇదేపరిస్థితి నెలకొంది. యుపిసరిహద్దుల్లో ఉన ఘజియాబాద్‌ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉందని ఢిల్లీసరిహద్దులను మాత్రం పటిష్టంగా ఉంచాలని అధికారులతోపాటు సుప్రీంకోర్టుసైతం మార్గదర్శకాలు జారీచేసింది. అయినా కూడా ప్రతికూల వాతావరణపరిస్థితులు నెలకొంటుండటంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.



## పెళ్లికొడుకు మెడలోని కరెన్సీదండతో ట్రక్‌డ్రైవర్ మాయం

### వెంబడించి మరీ దండను తెచ్చుకున్న వరుడు



**మీరట్, నవంబరు 25:** రాష్ట్రంలోని మీరట్‌లో మరికొద్దిసేపట్లో పెళ్లి జరుగుతుందనగా ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. వరుడు ఎంతో ఉత్సాహంగా గుర్రంపై ఊరేగింపుగా వేదిక వద్దకు బయలుదేరాడు. మెడలో కరెన్సీ దండలతో డప్పువాయిద్యాలు, డాన్సుల మధ్య ఎంతో ఉత్సాహంగా వెళుతున్న క్రమంలో ఊహించని అనుభవం ఎదురయింది. అటుగా వెళుతున్న ఒక మినీ ట్రక్కుడ్రైవర్ వరుడి మెడలోని కరెన్సీ మాలను లాక్కెళ్లిపోయాడు. ఈ ఘటనమీరట్‌లో చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తం అయిన వరుడు పెళ్లిమండపానికి బదులు మాలకోసం ఆట్రక్‌డ్రైవర్ వెంట పరిగెత్తాడు. గుర్రం దిగి బైక్ ఎక్కాడు. హైవే వెంబడి ట్రక్‌ను వెంబడించాడు. సినిమా స్టైల్‌లో ట్రక్‌పైకి ఎక్కి క్యాబిన్‌లోకి దూరాడు. తన డబ్బుల దండను డ్రైవర్‌నుంచి లాక్కున్నాడు. అనంతరం వాహనం ఆపి సదరు డ్రైవర్‌ను చితక్కొట్టాడు. ఇంతలో వరుడి బంధువులు కూడా అక్కడికి చేరుకుని అంతా కలిసిట్రక్‌డ్రైవర్‌కు దేహశుద్ధి చేసారు. ఈ సంఘటన పూర్తి వివరాలతో వైరల్ ఇపుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

26-11Pg6exHMNWJQE.qxd:26-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:59 AM Page 1



# కలెక్టరేట్లో వ్యక్తి ఆత్మహత్యయత్నం

**నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త**
సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కావలి , బుడంగుంట పంచాయతీకి సంబంధించి వెంగయ్యశెట్టి బాలయ్య ,అనే వ్యక్తి నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలో పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కావలి బుడంగుంటలో కొందరు నేతలు అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపణ చేసారు. మారుమూడి కృష్ణమూర్తి, హరిబాబు, వీఆర్ఏలు భాస్కర్, వెంకయ్యలు తీవ్ర వేధింపులకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2007లో తనకి ఇళ్ల స్థలం పట్టా ఇవ్వగా, ఇళ్లు నిర్మించుకుంటే తమదంటున్నారంటూ అయిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని, ఎక్కడైనా తమ న్యాయం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడే ఉన్న ఒకటో పట్టణం పోలీసులు జోక్యం చేసుకొని అతనిని హుటాహుటిగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మరణంలోనూ కలిసే ప్రయాణం
## భర్త అనారోగ్యంతో దంపతుల బలవన్మరణం

**పుంగనూరు రూరల్,నవంబరు 25 ప్రభాతవార్త :**
బతికున్నంతకాలం దంపతులుగా జీవించడమే కాదు. మరణంలో కూడా కలిసే ప్రయాణం చేద్దామని దంపతులిద్దరు ఐక్యంగా బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇంతకాలం తనకు అండగా ఉన్న భర్తకు రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ వంటి ఖరీదైన వైద్యం చేయించుకోలేక భార్యాభర్తలిద్దరూ ఉరివేసుకుని మరణించిన హృదయవిదారక సంఘటన పుంగనూరు మండలంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కొంతకాలం బెంగళూరులో టైలరింగ్‌చేసి మండలంలోని మేలుందొడ్డిలో భార్యాభర్తలు నీలమ్మ,శ్రీనివాసులు స్థిరపడ్డారు. గ్రామంలో కూడా టైలరింగ్ చేస్తూ జీవించేవారు. అయితే,ఇటీవల శ్రీనివాసులుకు అనారోగ్యం మొదలైంది. రెండు కిడ్నీలు చెడిపోయాయి. డయాలసిస్‌చేసుకోవాలని వైద్యులు సూచించారు. అయితే,ఈదారుణ కష్టాన్ని తను పడలేనని శ్రీనివాసులు నీలమ్మకు చెప్పగా ఇద్దరూ ఒకేసారి మృతిచెందాలని నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. గ్రామం నుంచి బైరేబండకు వెళ్ళే దారిలో చెట్టుకు ఉరివేసుకుని వీరు మరణించారు. ఈవిషాద సంఘటన ప్రజలను కలచివేసింది. పోలీసులు పంచనామా నిర్వహించి దర్యాప్తు చేపట్టారు.


కలెక్టర్ డా జి లక్ష్మిషా దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ఇంద్రకీలాద్రిలో ఆలయస్వీపర్ల నిజాయితీకి ప్రశంసలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 25, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారికి హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఈనెల 27వ తేదీ లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. - స్వీపర్ల నిజాయితీకి ప్రశంసలు: దుర్గమ్మ ను దర్శించుకోడానికి హైదరబాద్‌నుండి వచ్చిన జి పూజిత సాయి తన రు.2లక్షల విలువైన బ్రాస్లెట్‌ను సోమవారం జారవిడుచుకోవడం జరిగింది. ఆబ్రాస్లెట్ దుర్గమ్మ ఆలయంలో స్వీపర్లుగా పనిచేసే డి దుర్గాదేవి, డి మంగతాయారు లకు దొరికింది. దానిని ఆయా భక్తులకు ఆలయ డిప్యూటి ఇఓ ద్వారా తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా స్వీపర్లకు దుర్గమ్మవారి పసాదాన్ని అందించారు.

- వేదోక్తంగా కార్తీకమాస పూజలు: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సోమవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30 గంటల నుం డి సా యంత్రం 7 వరకు సహస్ర లిం గార్చ న, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను కార్తీకమాసం సోమవారం సందర భంగా నిర్వహించారు. ఈ బిల్వార్చనను 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

- దుర్గమ్మ సేవలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్: దుర్గమ్మను సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా నూతన కలెక్టర్ డా జి లక్ష్మిషా సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- ఈనెల 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం: దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

- ఆకట్టుకున్న హరికథాగానం: దుర్గమ్మ వారికి సోమవారం గుడిపాటి జయరామ సుధాకర్ అందించిన భక్త మార్కండేయ హరికథాగానం ఆకట్టుకుంది. ఆయనకు డిప్యూటి ఇఓ దుర్గమ్మ చిత్రపటం, ప్రశంసాపత్రం, ప్రసాదం అందించారు.

# తిరుమల సమాచారం

## వచ్చే జనవరిలోనూ పదిరోజుల వైకుంఠద్వార దర్శనమే

### - భక్తులకు సౌకర్యాలు, దర్శనాలపై అదనపు ఇఓ వెంకయ్య సమీక్ష



**తిరుమల,నవంబర్ 25ప్రభాత`వార్తప్రతి నిధి:** ధనుర్మాసంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మోక్ష మార్గం వైకుంఠద్వార దర్శనం తిరుమల శ్రీవారి ఆలయంలో 2025 జనవరి లోనూ పదిరోజులు పాటు తెరచి వుంచాలని టిటిడి అధికారులు నిర యించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, భక్తులకు దర్శనాలు, సౌకర్యాలపై, ఆలయంలో చేపట్టాల్సిన అలంకరణలపై టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సోమవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, రిసెప్షన్ డిప్యూటీ ఇఓ భాస్కర్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులతో కలసి సమీక్షించారు. రానున్న జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచివుంచి భక్తులకు అనుమతిఇవ్వనున్నారు. వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఎక్కువ దర్శన సమయం కేటాయించి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జనవరిలో 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు మిగిలిన అన్ని రోజులు అన్ని ఆర్జితసేవలు రద్దుచేశారు. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు, జనవరి 10వతేదీ స్వర్ణరథం, 11న చక్రస్నాన మహోత్సవం ఆగమోక్తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా, భారతీయ క్రీడాషూటర్స్ బంగారుపతకం గ్రహీత ఎలవనిల్ వలరివన్ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నవీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆక్రమణలు తొలగించండి

### - భక్తులకు సాఫీగా మార్గాలు - అదనపు ఇఓ చౌదరి



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో దుకాణాలకుకేటాయించిన స్థలాల్లోనే వ్యాపారాలు చేసుకోవాలని, స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పదని టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. దుకాణాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని, దుకాణాల వద్ద శుభ్రత ఉండాలన్నారు. లైసెన్స్ కలిగి ఇష్టానుసారం వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పదన్నారు. హెచ్‌టి కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఫాస్టుఫుడ్‌కేంద్రాలు, హోటళ్ళు, దుకాణాలను సోమవారం మధ్యాహ్నం ఆయన అధికారులతో కలసి తనిఖీ చేశారు. రామ్‌భగీచా బస్టాండ్ వద్ద ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసి బస్సులను క్రమపద్ధతిలో ఆపిఉంచాలన్నారు.

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా?: బాలినేని సవాల్

**ఒంగోలు, ప్రభాతవార్త** తాను విలువలతో రాజకీయాలు చేసే వ్యక్తినని, జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనకు రాజకీయ బిక్ష పెట్టినట్లు జనసేనలో చేరినప్పుడే చెప్పానన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మెప్పు కోసమే తాను మాట్లాడినట్లు వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బాలినేని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్‌పై అభిమానంతో ఆయన మరణం తరువాత మంత్రి, ఎమ్మెల్యే పదవులు వదులుకుని వైకాపాలోకి వెళ్ళానని బాలినేని గుర్తు చేశారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబం అంటే జగన్ ఒక్కరేనా..? విజయమ్మ, షర్మిల కాదా అని ప్రశ్నించారు. వారిపై అసభ్య పోస్టులు పెడితే ఆ కుటుంబం కానట్లు పట్టించుకోరా అని బాలినేని నిలదీశారు. తాను ఎవరి మెప్పు కోసం పని చేయడం లేదని, ఈ విషయాన్ని చెవిరెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. తిట్టిన వాళ్ళకే టిక్కెట్లు ఇస్తామనే సాంప్రదాయం ఎవరు కొనసాగిస్తున్నారో తెలుసునని వ్యాఖ్యానించారు. ఎవరిని విమర్శించను అని చెప్పా, అలా చేస్తే నేను కూడా వాస్తవాలు చెప్పాల్సి వస్తుందన్నారు. ఆదానితో విద్యుత్ ఒప్పందాల్లో 1750 కోట్ల లంచం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పట్లో విద్యుత్ మంత్రిగా ఉన్నందున ఏమి జరిగిందో చెప్పాను. సకీతో ఒప్పంద అంశాలు నాకు ఏ మాత్రం సంబంధం లేదు. సీఎండీ ఫైల్ కూడా నా వద్దకు రాలేదు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఏం తెలుసునని మాట్లాడుతున్నారు. నేను వ్యక్తిగత విమర్శలు చేస్తే ఎవరు తట్టుకోలేరన్నారు. పవన్ వెంట ఉంటూ కూటమితో కలిసి పని చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. చిత్తూరు జిల్లా అధ్యక్షుడిని తీసుకువచ్చి ఒంగోలులో టిక్కెట్ ఇస్తారా.. అలా చేయడం నాకు నచ్చలేదు. అందుకే దానిని అంగీకరించలేదు. వైకాపా నుంచి ఎందుకు బయటకు వెళ్లాల్సి వచ్చిందో మొత్తం చెప్తా, ధైర్యం ఉంటే చెవిరెడ్డి ధైర్యంగా చర్చకు రావాలి అని బాలినేని సవాల్ విసిరారు. జగన్ కాలు పట్టుకున్న వ్యక్తి చెవిరెడ్డి అని యద్దేవ చేశారు. మాగుంట శ్రీనివాసులురెడ్డికి కాకుండా చెవిరెడ్డికి ఎంపీ సీటు ఎందుకు ఇచ్చారని ఆయన నిలదీశారు. కేవలం చెవిరెడ్డి మాదిరి భజన చేయలేదని ఆయనకు సీటు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఎక్కడో చిత్తూరు నుంచి చెవిరెడ్డిని తెచ్చి మరి సీటు ఇవ్వాల్సిన అవసరం ఏంటని బాలినేని ప్రశ్నించారు. చెవిరెడ్డి నా గురించి కామెంట్ చేసే అంతటి వాడా అంటూ బాలినేని మండిపడ్డారు.

# సిఎం చంద్రబాబుపై రాళ్ల దాడి కేసులో మొండితోక బ్రదర్స్‌పై కుట్ర కేసు!

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్,ఆయన సోదరుడు మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావులను విపక్షనేతగా ఉన్న సందర్భంలో సీఎం చంద్రబాబుపై జరిగిన రాళ్ల దాడికేసులో కుట్రదారులుగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం.ఈ ఘటనకు వీరు ఉద్దేశపూర్వకంగా కుట్ర చేసారని పోలీసులు అభియోగిస్తున్నారు.వైకాంగ్రెస్ అధినేతకు అత్యంత సన్నిహితంగా ఉన్న వీరు చంద్రబాబు కార్యక్రమం జరగకుండా దాడి చేయించారని తెలుగుదేశం వర్గాలు ఆరోపిస్తున్నాయి.రెండేళ్ళ కితం బాదుడే,బాదుడే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నందిగామలో పర్యటించారు.రైతుబజారు-పోలీసు స్టేషన్ల నడుమ చంద్రబాబు కాన్వాయ్ వెళ్తుండగా ఆకస్మికంగా టాపులేని వాహనంపై ఉన్న చంద్రబాబు వైపు రాళ్ళు దూసుకుని వచ్చాయి.అయితే ఆ రాళ్ళు అంగరక్షక అధికారి తలకు తగిలి నెత్తుటి గాయమైంది.ఈ దీనిపై టీడీపీ అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది.చంద్రబాబుపై హత్యాయత్నంలో భాగంగా ఈ ఘటన జరిగినట్లు ఆ ఫిర్యాదులో అభియోగించింది.ఐపిసి 326 తదితర సెక్షన్లతో వేఫ్ఐఆర్ కుడా నమోదు చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి దారి తీసిన ఈ కేసును అప్పటి పోలీసు కమీషనర్ కాంతిరాణా తాతా అది రాయి దాడి కాదని ప్రకటించారు.చెట్టు కొమ్మ తగిలి అంగరక్షక అధికారి తలకు గాయమైందని వెల్లడించారు.ఇటీవల ఈ కేసుపై పోలీసులు తిరిగి విచారణ ప్రారంభించారు.కేసులో గతంలో ఆపాదించిన సెక్షన్లలతో పాటు హత్యాయత్నం,ఇతర అభియోగాలకు సంబంధించిన ఐపిసి సెక్షన్లు చేర్చారు.ఇటీవలే ఘటనకు సంబంధించి 13మంది వరకు కేసులో నిందితులుగా ఉన్నట్లు ప్రకటించారు.వారిలో నలుగురిని శనివారం అదుపులోకి తీసుకుని,విచారణ తరువాత అరెస్ట్ చూపించారు.మేజిస్ట్రేట్ ఎదుట ఆదివారం తెల్లవారు జామున హాజరు పరిచారు.వారికి వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మేజిస్రేట్ మంజూరు చేసారు.అయితే ఈ కేసులో కీలక నిందితులుగా మొండితోక సోదరులను పోలీసులు తాజా నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. చంద్రబాబు కార్యక్రమం విజయవంతం కాకుండా అడ్డుకునే క్రమంలో వారు దాడి ఘటనకు వ్యూహరచన చేసారని పోలీసులు చెబుతున్నారు.

# గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

## 22 కేజీల గంజాయి స్వాధీనం

**రేణిగుంట నవంబర్ 25 ప్రభాతవార్త** తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి సూచనలతో,రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ప్రణాళికల మేరకు, రేణిగుంట రూరల్ సీఐ మురళీకృష్ణ పర్యవేక్షించగా గాజుల మండ్యం ఎస్సై సుధాకర్ తమ సిబ్బందితో సోమవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించి ముగ్గురు అంతర్ జిల్లా గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోకుండా వాటి ఉత్పత్తి, రవాణాపై ఉక్కు పాదం మోపిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పోలీసులకు అందిన పక్క సమాచారంతో రేణిగుంట సంత గేటు వద్ద గాజుల మండ్యం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సంత గేటు సమీపంలో ముగ్గురు యువకులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు అతి కష్టం మీద వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగుల్లో 22 కేజీల గంజాయిని గుర్తించారు. 22 కేజీల గంజాయితో పట్టుబడ్డ చిత్తూరు జిల్లా నగరి కి చెందిన సతీష్, వైజాగ్ కు చెందిన పాత్రో ఉగాది, వడ్డీ కారుణ్య తేజ లను అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు విచారించగా నర్సీపట్నం చెందిన ఓ మహిళ వద్ద గంజాయిని తెచ్చి నగిరి, తమిళనాడు రాష్ట్రం తిరుత్తణి ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు.

## నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కంబదూరు, నవంబర్ 25 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యోమని కళ్యాణదుర్గం కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. కంబదూరు మండల పరిధిలోని కోటగుడ్డం గ్రామం వద్ద కంబదూరు-పేరూరు నూతన రహదారి నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని నిధులు మంజూరు చేయాలని తాను అసెంబ్లీలో అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కంబదూరు మండల క ఏంద్రం నుంచి 13.2 కిలోమీటర్ల రోడ్డునిర్మానానికి 23 కోట్లు నిధులతో ప్రతిపాదన రూపొందించమన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు తక్కువగా ఉండడంతో కాంట్రాక్టు పనులు చేయలేని పరిస్థితి సొంత కంపెనీని ఒప్పించి పనులు చేపట్టేందుకు ముందుకొ చ్చామన్నారు. వచ్చే 14 నెలల్లో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొ న్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.వి.రమేష్, కన్వీనర్ శివన్న, రాష్ట్ర రైతు కార్యదర్శి మాజీ ఎంపిపి లక్ష్మినారాయణ, దండా వెంకటేషులు, మాజీ సర్పంచు శ్రీరాములు, మాజీ వైస్ ఎంపిపి తలారి ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు ఆవుల తిప్పేస్వామి, లింగా సురేంద్ర తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వర్చువల్ విచారణకు హాజరవుతానని వర్మ ముందే చెప్పారు

## - థర్డ్ డిగ్రీకి వర్మ భయపడడు: న్యాయవాది

**ఒంగోలు, ప్రభాతవార్త** దర్శకుడు రాంగోపాలవర్మపై నమోదైన కేసులో ఏపీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్దకు చేరి అరెస్టు పేరిట హడావుడి చేశారు. అయితే వర్మ తాను ఫిజికల్‌గా హాజరయ్యేందుకు సమయం కోరిన విషయాన్ని ఆయన లాయర్ బాల మీడియాకు వివరించారు. విచారణకు రెండు వారాల సమయం కోరాము. ఈ లోపు వర్చువల్‌గా విచారణకు తాను హాజరవుతానని వర్మ ఇదివరకే చెప్పారు. ఫిజికల్‌గా విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం కావాలని అన్నారని న్యాయవాది తెలిపారు. అయితే ఇప్పటి వరకు పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీ అందించలేదని ఆయన చెప్తున్నారు. అంతే కాదు తమకిచ్చిన నోటీసుల్లోనూ ఎలాంటి ఆధారాలు చూపలేదని తెలిపారు. రాంగోపాల్‌వర్మ తన సినిమా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారని, అందువల్లే డిజిటల్ విచారణకు హాజరవుతామని పోలీసులకు ముందే సమాచారం ఇచ్చామని న్యాయవాది స్పష్టం చేశారు. అయితే ఈ లోపే ఏపీ ప్రకాశం జిల్లా పోలీసులు సోమవారం హైదరాబాద్‌లోని రాంగోపాల్‌వర్మ ఇంటికి వచ్చారు. ఆయన కోసం వేచి చూస్తూ మీడియాలో హడావుడి ప్రదర్శించాక అక్కడి నుంచి వెనుతిరిగినట్లు సమాచారం. ఒంగోలు పోలీసులు సీరియస్ యాక్షన్‌కు సిద్ధమయ్యారు. వర్మను అరెస్టు చేసి ఒంగోలుకు తీసుకువచ్చేందుకు రంగం సిద్దం చేసినట్లు సమాచారం. డిజిటల్ మోడ్‌లో విచారణకు హాజరవుతానని రాంగోపాల్‌వర్మ రిక్వెస్టు చేసిన అవకాశం ఇచ్చేది లేదంటున్నారు. విచారణ అధికారిగా పోలీసులకు ఉన్న పవర్ దృష్ట్యా డిజిటల్ విచారణకు అంగీకరించలేమంటున్నారు. ఆయన కోరిన విదంగా రెండు సార్లు విచారణకు హాజరయ్యేందుకు అవకాశం కల్పించినా రాంగోపాల్‌వర్మ సద్వినియోగం చేసుకోలేదంటూ పోలీసు అధికారుల నోటీసులు దిక్కరించారు. కాబట్టి చట్టప్రకారం రాంగోపాల్‌వర్మను అరెస్టు చేస్తామని పోలీసు వర్గాలు చెప్తున్నట్లు సమాచారం. రాంగోపాల్ వర్మ మొబైల్ ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉండటంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. రాంగోపాల్‌వర్మను ట్రాక్ చేసేందుకు తెలంగాణ పోలీసుల సాయం కోరనున్నారు. దీనిపై రాంగోపాల్‌వర్మ లాయర్ బాల స్పందించారు. దేశం ఇంత అభివృద్ధి చెంది ముందుకు దూసుకుపోతుందన్న కారణంగా ఫిజికల్‌గా కాకుండా వర్చువల్‌గా హాజరవుతానని చెప్తున్నారు. బిజీ డైరక్టర్ కావడంతో ఆ సదుపాయం కోరినట్లు చెప్తున్నారు. అయితే థర్డ్ డిగ్రీకి వర్మ భయపడ్డారా అని ఒక మీడియా ప్రతినిధి అడిగిన సమాధానికి.

# డిసెంబర్ 31నుంచి సింగిల్ విండో విధానం ద్వారా భవన నిర్మాణాలు: మంత్రి నారాయణ



**సచివాలయం, నవంబర్ 25,ప్రభాతవార్త :** భవనాలు,లేఅవుట్ల అనుమతులు సులభతరం చేస్తూ ఏపి సర్కార్‌కీలక నిర్ణయం తీసుకుంది.టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై వేసిన కమిటీ రిపోర్టుకు సీఎం ఆమోద ముద్రవేశారు.15మీటర్ల ఎత్తు వరకు భవనాల నిర్మానాల ప్లాన్‌లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదు.రాష్ట్రంలో వచ్చేనెల 31నుంచి వివిధ భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను మరింత సులభతరం చేయడం ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రా ష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ వెల్లడించారు.రాష్ట్రంలో అమృత్ 2.0ను రేండళ్ళలో పూర్తిచేయాలని సిఎం ఆదేశించారని ఆప్రకారం తగిన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు.ఐదు ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ,హైకర్టు డిజైన్లను నార్మన్‌పోస్టర్ సంస్థ గతంలోరూపొందించిందని అయితే గత ప్రభుత్వం నార్మన్‌పోస్టర్స్ సంస్థ టెండర్‌ను వారి డిజైన్లను రద్దుచేసిందని గుర్తుచేశారు.అందుకే మళ్ళీ ఈ భవనాల డిజైన్ల కోసం టెండర్లు పిలవగా ఆ టెండర్లు మర లా నార్మన్ పోస్టర్స్ సంస్థకే వచ్చాయని సీఆర్డీఏ అథార్టి సమావేశంలో వాటికి ఆమోదాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు.రాజధాని ప్రాంతంలో నిరా ్మణాలకు సంబంధించిపనులు మొదలవుతాయని అన్నారు.

# యువత సోషల్ మీడియాలో మంచిని అనుసరించాలి, చెడుని విస్మరించాలి: మంత్రి కొలుసు పార్థసారధి




**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** యువతీ, యువకులు సోషల్ మీడియాలో ఉన్న చెడు వైపు వెళ్లకుండా మంచిని అనుసరిస్తూ తమ జీవితాలను సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలని సమాచార పౌర సంబంధాలు.గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఎస్ఆర్ఆర్ మరియు సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాలలో సోమవారం ఏర్పాటు చేసిన సోషల్ మీడియా దుర్వినియోగం,బాధ్యులు కావటంపై అవగాహన కల్పించడం, సైబర్ బెదిరింపు,వాటి ప్రభావంపై అవగాహన పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా దుర్వినియోగంపై యువతలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్కోసారి నాకే వ్యక్తిగతం స్మార్ట్ ఫోన్ ను తీసి పారెయ్యాలని పిస్తుంద న్నారు... దీనివల్ల మానవ సంబంధాలు చాలా దెబ్బతింటున్నాయన్నారు.. గతంలో కుటుంబ మంతా కలసి ఎంతో ఆనందంగా గడిపేపే వాళ్లమని, ఇప్పుడు ఎవరి రూముల్లో వారు స్మార్ట్ ఫోన్ తో ఉండటానికి ఇష్టపడుతు న్నామన్నారు.. అంతేకాకుండా మానవ సంబంధా లు బలహీనపడుతున్నాయన్నారు.. మనకు తెలియ కుండానే మనం సోషల్ మీడియాకి ఎడిక్ట్ అయిపోతున్నామన్నారు.. ఒకసారి నాకే మా అబ్బాయి గురించి ఫేక్ వార్త రాగా ఆ ప్రయత్నాన్ని నేను గట్టిగా తిప్పికొట్టానన్నారు.. అదేవిధంగా ఇటీవల నా నియోజకవర్గంలో రిటైర్డ్ అయిన ఒక నర్సు అకౌంట్ లోంచి దాదాపు రూ. 40 లక్షలు సైబర్ నేరగాళ్ల దోచుకున్నారన్నారు.. ఏలూరు ఎస్పీ ఆధ్వర్యంలో వేగంగా విచారణ జరుగుతుందన్నారు.. అదేవిధంగా సూరత్ లో ఒక వ్యాపారి కుమార్డు గురించి ఫేక్ న్యూస్ చెప్పి దోచుకోవాలని చూశారు కాని వ్యాపారి అప్రమత్తంగా ఉండటంతో సైబర్ నేరగాళ్ల ఏమీ చేయలేకపోయారన్నారు. యువతీ, యువకులు తప్పు చేసి మీ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.. కుటుంబాల మీదకు తీసుకువచ్చి ఇబ్బందిపడవద్దన్నారు. నేను వ్యక్తిగతంగా సోషల్ మీడియా చూడను, పాలోకాను.. కాని చాట్ జీపీటీ ను చూస్తాను.. ఏదైనా సబ్జెక్ట్ కు సంబంధించిన సమాచారం కోసం వాడతానన్నారు. సైబర్ క్రైమ్స్ పై ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా యువతీ యువకులను కాపాడాలని ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారన్నారు. రాజకీయాల్లో సోషల్ మీడియా గురించి ఎక్కువగా తెలిసిన వ్యక్తి, ఎంతో దూర ధృష్టితో విజనరీ ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అందుకే స్వర్ణాంధ్ర 2047 కు అడుగులు చేస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు ఎక్కువగా సోషల్ మీడియాను వాడుతున్నారని, మంచి విషయాల కంటే చెడు విషయాలకే సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారన్నారు.

## పల్నాటి వీరారాధనోత్సవాలకు సమన్వయంతో పనిచేయాలి

### - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్త:** ఏళ్ల చరిత్ర కలిగిన పల్నాటి వీరారాధనోత్సవాలకు



అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీరారాధనోత్సవాలకు వచ్చిన ఆచార వంతులకు, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. మహిళల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నాగులేరులో పూడిక పనులు చేపట్టి సాగర్‌నీటిని నాగులేరు అందేవిధంగా ఎన్ఎస్పీ అధికారులకు ఆదేశించారు. ఉత్సవాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసు శాఖ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, ఉత్సవాలకు విఐపీలు ఉన్నతాధికారులు వస్తారని పార్కింగ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పల్నాటి వీరారాధనోత్సవాల్లో డిసెంబరు 2న జరగనున్న చాపకూడుకు విశేష భక్తులు వస్తారని దానికి సంబంధించి పార్టీ కార్యకర్తలు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకొని చాపకూడును విజయవంతం చేయాలన్నారు. 3వ తేదీన జరిగే కోడిపోరు ఘట్టం విజయవంతం చేయాలన్నారు. విద్యుత్తు శాఖ అధికారులు వీరుల గుడి ప్రాంగణంలో విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అవసరమైన జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులతో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్, తెదేపా నాయకులు పంగులూరు అంజయ్య, బొల్నేటి శ్రీనివాసరావు, పంగులూరు పుల్లయ్య, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, కర్నా సైదారావు, ముసుగోటి సత్యం, బాలునాయక్, శ్రీవత్స సిమెంటు ఫ్యాక్టరీ మేనేజరు బాలాలమురళీకృష్ణ, తహశీల్దారు పుల్లారావు, ఏఓ యలమందారెడ్డి, కరెంటు ఏఈ పంచాయతీ ఏఈ, ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమాదేవి, వెలుగు ఏఈ శివకుమార్, కోటిరెడ్డి, వైద్యాధికారి లక్ష్మీమౌనిక, సీహెచ్ఓ మల్లయ్య, సచివాలయం సిబ్బంది వెంకటేశ్వర్లు నాయక్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

### - బాలుర విభాగంలో వరుసగా గుంటూరు, ప్రకాశం, చిత్తూరు విజయం

### - బాలికల విభాగంలో వరుసగా చిత్తూరు, శ్రీకాకుళం, విశాఖ విజయం

కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో అంతర్ జిల్లాల బాల, బాలికల ఖోఖో పోటీలు జరిగాయి. గత మూడు రోజుల నుంచి



క్రీడాకారులు హోరాహోరీగా ఖోఖో పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు సోమవారం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారులు తన నైపుణ్యాన్ని పెంచుకోవాలని, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు కారంపూడి రావడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పంగులూరి అంజయ్య, బాలునాయక్, కటికల బాలకృష్ణ, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కాసుల శంకర్, ఎస్పీఆర్ కృష్ణ, జిల్లా గేమ్ సెక్రటరీ స్వర్ణరాజు, శ్రీనివాసరావు, చిన్నరత్తయ్య, చిరంజీవిరావు తదితర వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన పురపాలనపై అధికారులు దృష్టిపెట్టండి

### -కౌన్సిల్లో సభ్యుల ఆందోళన

**తెనాలి, నవంబరు 25 (ప్రభాతవార్త) :** ప్రతి వార్డులోను అనేక సమస్యలున్నాయని, అభివృద్ధి పనులు, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని,






అధికారులు బాధ్యతాయుతమైన పురపాలనపై దృష్టి పెట్టాలని, అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు వారి వార్డులలోని సమస్యలను ఏకరువుపెట్టారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సోమవారం ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన 25అంశాల అజెండాతో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అజెండా అంశాలు సభ్యులక వినిపించే క్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ తమ వార్డు సమస్యలను ఏకరువుపెట్టే ప్రయత్నంలో అధ్యక్ష స్థానంలో ఉన్న ఛైర్‌పర్సన్ రాధికకు కౌన్సిలర్ అరుణ మధ్య మొదలైన వాగ్వివాదం. సమావేశం ముగిసేవరకు పలు అంశాలపై అధికారులకు కౌన్సిలర్‌లకు మధ్య విధానపరమైన చర్చగా కొనసాగింది. కౌన్సిలర్లు అన్నం పిన్నారావు, ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తులు, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, గుంటూరు కోటేశ్వరరావు, తాడిబోయిన రామయ్య, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, దేసు యుగంధర్, సాయిహరేరామ్‌లు పురపాలక సంఘం ద్వారా చేపట్టే వర్క్స్, అందుకు వినియోగించే నిధులు, దుర్వినియోగం అవుతున్న తీరును వివరించారు. వార్డులలో జఠిలంగా మారిన వీధి కుక్కల సమస్యలకు పరిష్కారంపై ప్రత్యేక కమిటీ వేయాలన్నారు. పట్టణంలో ఉన్న రక్షిత మంచినీటి కుళాయిలు, వాటిపై వస్తున్న ఆదాయం, చేస్తున్న వ్యయం, ఇలా పలు అంశాలపై సభ్యులు, జీరో అవర్ తీసుకుని మరీ చర్చించారు. పలు అంశాలకు ఇన్‌ఆచర్జి ఎమ్ఇ శ్రీనివాసరావు తమదైన విధానంతో ఇచ్చిన వివరణను సైతం ప్రతిపక్ష కౌన్సిలర్‌లు ఆక్షేపించారు. ప్రధానంగా వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు వర్కర్లను పెంచాలని, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ల వలన, నిధులు దుర్వినియోగం మినహా ప్రయోజనం లేదన్నారు. ప్రతి వార్డులోను శానిటేషన్ వర్కర్లను పెంచాలని, సభ్యులు డిమాండ చేశారు. ప్రతి వార్డులోని వీధి కుక్కలను పట్టి అడవుల్లో వదిలేయాలన్నారు. కుక్కలను కుటుంబ నియంత్రణ విధానంలో, నిదులు వృద్ధా మినహా ప్రయోజనం లేదన్నారు. పట్టణంలో కొబ్బరి బొండాల వ్యాపారు నుండి వచ్చే కాళీ బొ ండాల ద్వారా ఆఆయం సమకూర్చుకునేందుకు పిలిచిన టెండర్ విషయంపై ఆసక్తి కరమౌన చర్చ జరిగింది. గోదావరి జిల్లాల్లో ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ద్వారా ఆదాయమేకాని, ఖర్చు ఉండదని ఆ దిశగా పరిశీలించాలని కోరారు. పలు అంశాలపై చర్చ వాడి వేడిగా సాగింది. మొత్తానికి అజెండాలోని మొదటి అంశమైన, రెండవ వార్డు కౌన్సిలర్ అన్నాబత్తుని పద్మజ, వరుసగా ఎనిమిది సమావేశాలకు అనారోగ్య కారణాలతో, గైర్ హాజరు విషయమై తీసుకునే చర్యల అంశాన్ని వాయిదా వేశారు. మిగిలిన అంశాలను ఆమోదిస్తూ సమావేశాన్ని అర్ధవంతంగా ముగించారు. అనంతరం ఛైర్‌పర్సన్ టి.రాధిక సమావేశ సారాంశాన్ని మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీపతి, ఎమ్‌హెచ్ఓ హెలెన్‌నిర్మల, ఎమ్ఇ శ్రీనివాసరావు, సభ్యులు అడిగిన అంశాలకు వివరణ ఇచ్చారు.

## కొల్లూరులో మినీ గోకులం షెడ్ ప్రారంభం

**కొల్లూరు, నవంబరు 25 (ప్రభాతవార్త) :** కొల్లూరు గ్రామంలోని మైనేని శివయ్య మినీ గోకులం షెడ్‌ను సోమవారం కృష్ణ పశ్చిమ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్ళు,



గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ పెంపకం దార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు అవకాశం ఉందన్నారు. ఇటీవల పశు సంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, కొల్లూరు ఎంపీడీవో నరసింహారావు, ఏపీవో జె.లక్ష్మి, కొల్లూరు పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జున్, కొల్లూరు గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ దూళిపూడి కృష్ణ, రైతు శివయ్య, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ మాత్రం మమా..లోడింగ్ మాత్రం యమా.!

**పెదకూరపాడు, (అచ్చంపేట) నవంబర్ 25 ప్రభాతవార్త :** ఓవర్ లోడుతో ఇసుక రవాణా ప్రారంభమైందని మండల ప్రజలు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నదిలోంచి ఇసుకను డంపింగ్ తరలించి తర్వాత ఆన్‌లైన్ చేసుకున్న వాహనాలకే లోడింగ్ చేయాలి. ఆ తంతు అంతా..స్థానిక నేతల సహకారంతో మమా అనిపించుకొని అధిక శాతం నదిలో నుంచే ఇసుక రవాణా జరుగుతుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలిపారు. మండల పరిధిలోని కె.వి.పాలెం ఇసుక డంపింగ్ దగ్గర...స్టాకు చాలా తక్కువగా ఉంది. లారీలు మాత్రం నది నుంచే ఇసుక సేకరించి భారీగా రవాణా జరుగుతుందని ఇందులో బిల్లులు ఉన్న లారీలు ఎన్నో...జీరో బిల్లుతో వెళ్ళే లారీలు ఎన్నో అని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అధికారులు మాత్రం ఏ రీచ్ వైపైనా కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక లారీ లోడింగ్ చేస్తే రూ.12 వేల వరకు తీసుకుంటున్నారని లారీ డ్రైవర్లు తెలిపారు. ఈ సొమ్మంతా ప్రభుత్వ ఖజానాకు చేరుతుందా అంటే





అదీ లేదు. ఉచిత ఇసుక పేరుతో ప్రజలకైతే లాభం లేదు గాని దళారి వ్యవస్థకు లాభం చేకూరుస్తుందని నిపుణులు తెలిపారు. లోడింగ్ ఫీజు, స్థానిక గ్రామ పంచాయితీ పరిధిలో డెవలప్‌మెంట్ కోసం కొంత రుసుము తీసుకోవాల్సి ఉండగా విరుద్ధంగా వేలల్లో ఇసుక మీద వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. గృహ నిర్మాణదారులు నిర్మాణానికి అవసరమైన ఇసుక తప్పనిసరిగా కొనుగోలు చేసుకోవాల్సిందే తప్ప ఉచిత ఇసుక వచ్చిన తరువాత నిర్మాణదారుడు కి ఎలాంటి లాభం చేకూరలేదని..పాత రేట్లే ట్రాక్టర్ యాజమాన్యం గాని, లారీ యాజమాన్యం గాని ముక్కు పిండి వసూలు చేస్తున్నారని గృహ నిర్మాణదారులు తెలిపారు.

## శివ నామంతో హోరెత్తిన శివాలయాలు

**కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త:** కార్తీకమాసం.. కృష్ణానదిలో స్నానాలు..ఆలయాలలో ప్రత్యేక పూజలు... వంటివి చేస్తూ మహిళలు శివనామస్మరణలో పూర్తిగా లీనమై భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ఆఖరు కార్తీక సోమవారం కావటంతో శివాలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పోటెత్తారు. శివ..





పూజలు నిర్వహించారు.తదనంతరం బిల్వపత్రాలతో స్వామి వారికి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమాలు జరిగాయి.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కొందరు ఉదయం సమయాల్లో..మరి కొందరు మహిళలు సాయంత్రం వేళల్లో అభిషేకం చేయించుకున్నారు.ఉపవాసంతో సాయంసంధ్యావేళ కొందరు భక్తులు వత్తులతో దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా అర్చకులు పిచ్చయ్య శర్మ మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేయటం వలన సర్వ సౌభాగ్యాలు,మారేడు దళాలతో శివ అష్టోత్తరం వల్ల భోగ భాగ్యాలు,వీరభద్రస్వామి పాలాభిషేకం వలన సర్వదోష నివారణ

శివ..అనుకుంటూ ఆలయం అంతా హోరెత్తించారు. ఉదయాన్నే కృష్ణానదిలో స్నానమాచరించి శివాలయంలో దీపాలు వెలిగించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీనిలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.అర్చకులు పిచ్చయ్యశర్మ, నిరంజన్‌శర్మలు స్వామి వార్లకు ఆకాశధీపం పూజ,పల్లక సేవ జరిగింది.మహన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకాలు ,పంచామృతాలు,12 ఫలాల రసాలతో స్వామి వారికి అభిషేకం చేయటం,అమ్మవారికి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం,శ్రీభద్రకాళీ,శ్రీవీరభద్రస్వామి వారికి ప్రత్యేక జరుగునని తెలియజేసారు.అర్చకులు నిరంజన్‌శర్మ కార్తీకమాసం విశిష్టతపై వివరిస్తుంటే భక్తులు శ్రద్ధగా ఆలకించారు. శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు వరకాల జగన్నాధాచార్యులు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసారు.ఇదే విధంగా కార్తీకమాసం పురస్కరించుకుని మండలంలోని అత్తోట,తూములూరు, మున్నంగి, వల్లభాపురంతో పాటు పలు గ్రామాలలోని శివాలయాలలో ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామం చల్లగా ఉండాలని..ఆయురారోగ్యాలతో తమ కుటుంబం చల్లగా ఉండాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు. మహిళలు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇంట్లో ధీపారాధన చేసుకుని భోజనం చేసారు.కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం

**మాచర్ల, నవంబరు 25 ప్రభాతవార్త:** శివకేశవులకు కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ వీవీఎన్ గార్డెన్స్‌లో బ్రహ్మకుమారీస్ ఓంశాంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం ఆధ్యాత్మిక రహస్యం కార్యక్రమానికి



ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసానికి మించిన మాసం లేదని ఈ మాసంలో చేపట్టిన ఏ కార్యక్రమమైనా దిగ్విజయంగా ముగిస్తా రని అన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ గురించి అధిక తెలుసుకున్నారు. సంస్థ ద్వారా చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఉన్నతికి దోహదపడుతుందన్నారు. ప్రజలు భక్తిభావంతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకుని తోటి వారికి సహాయపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ పోలూరి నరసింహారావు, పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి అనిల్, డాక్టర్ కమలాసనరావు, బ్రహ్మకుమారి స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మాచర్ల విద్యుత్తు ఈఈగా సింగయ్య

**మాచర్ల, నవంబరు 25 ప్రభాతవార్త:** మాచర్ల డివిజన్ విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా ఎన్.సింగయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు విద్యుత్తు శాఖ గుంటూరు, పల్నాడు జిల్లాల నోడల్ ఆఫీసరుగా సింగయ్య బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మాచర్ల విద్యుత్తు శాఖ ఈఈగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆయనను విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 6నెలల్లో 100పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేస్తాం : చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త :** ఆరునెలల్లో మంగళగిరి ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మానాని పూర్తిచేస్తామని ఏపి మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు స్పష్టంచేశారు.సోమవారం మంగళగిరిలోని ప్రభుత్వ వైద్యశాల భవనాన్ని ఆయన సందర్శించారు. భవననిర్మాణంపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మీడియాతోమాట్లాడుతూ ఐటి,విద్యశాఖల మంత్రి నారా లోకేష్ ఆస త్రిని వంద పడకలుగా అభివృద్ధి చేస్తానని,నూతన భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అందులో భాగంగా గెలిచిన వెంటనే ఇచ్చిన మాటకు



కట్టుబడి క్యాబినెట్‌లో ఆమోదం చయించారని నిధులు మంజూరు చేశారన్నారు.మూడేకరాల విస్తీర్ణంలో ఆహ్లాదకర వాతావరణంల్పోభుత్వ ఆస్పత్రి నూతన భవనం నిర్మాణం జరుగబోతుందన్నారు.పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ వైద్యసేవలు అందబోతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ స్నేహరాజ్,ఏపి మెడికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు,ప్రజారోగ్య వేదిక ప్రతినిధులు, డాక్టర్ వంశీ,రాజు,జనసేన పార్టీ నాయకులు చిట్టెం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమలో నిరంతరంగా జాబ్‌మేళాలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైం,నవంబర్ 25,ప్రభాతవార్త :** పశ్చిమ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించే వరకు నిరంతరంగా జాబ్‌మేళాలు నిర్వహిస్తూనే ఉంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.సోమవారం పశ్చిమ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు హెచ్‌ఆర్ అండ్ కో తరపున 5కంపెనీల ప్రతినిధులు వచ్చారు.సుమారు 50మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదుచేసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కాగా 30మంది సెలక్ట్ అయ్యారని,వారికి ఆఫర్ ఆఫ్ అపాయింట్‌మెంట్ లెటర్ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా,నియోజకవర్గంలో ప్రతి డివిజన్ వారీగా నిరుద్యోగులను గుర్తించి వారి వివరాలను ఆన్‌లైన్ లో రిజిస్టర్ చేయించి ప్రతి 15రోజులకు ఒకసారి జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని దీనికోసం తన కార్యాలయంలో ఒక విభాగాన్ని ఏర్పాటుచేసి,నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామి నిచ్చారు.చంద్రబాబునాయుడు దార్శనికతతో యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## నేటినుంచి ఏఎన్‌యులో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త :** వర్సిటీలో 26నుంచి డిసెంబర్ 3వ తేది వరకు దక్షిణ,పశ్చిమ మండల అంతర్ విశ్వవిద్యాలయాల స్త్రీ పురుషుల,వెయిట్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహక కార్యదర్శి,వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ తెలిపారు.పోటీలకు సంబంధించి వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు.మహిళలకు పోటీలు 26నుంచి 28వరకు,పురుషులకు ఈనెల 30నుంచి డిసెంబర్ 3వ తేది వరకు జరుగుతాయని తెలిపారు.ఈ పోటీలకు 125విశ్వవిద్యాలయాలు తమ పేరు నమోదు చేసుకున్నాయని 400మంది మహిళా వెయిట్ లిఫ్టర్లు ఈ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. పోటీలను పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని పోటీలను ప్రారంభిస్తారన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి,ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వైస్‌ప్రెసిడెంట్ బడేటి వెంకటరామయ్య,యూనివర్సిటీ అధికారులు,టెక్నికల్ అఫీషియల్స్ పాల్గొంటారన్నారు.ఈ పోటీలకు విసి ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నారని పాల్ కుమార్ వివరించారు.

## తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ సేవలకు రైతుల హర్షం

**తెనాలి, నవంబరు 25 (ప్రభాతవార్త) :** మండలంలోని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల దృష్టి సారించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణకు రైతులు, రైతు సంఘం నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో కలిసి హర్షం వెలిబుచ్చుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రైతుల సమస్యలను తహశీల్దార్ గోపాలకృష్ణ తెనాలి మండల తహశీల్దార్‌గ బాధ్యతలు తీసుకున్న వంద రోజుల్లోగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం హర్షణీయమని అన్నారు. ప్రధానంగా వెబ్ ల్యాండ్ సర్వే, అడంగళ్ వంటి అనేక సమస్యలతో రైతులు అల్లాడుతున్నారని వాటికి పరిష్కార మార్గం చూపే విషయంలో ఉన్నతాధికారులతో రైతులు అల్లాడుతున్నారని వాటికి పరిష్కార మార్గం చూపే విషయంలో ఉన్నతాధికారులతో వాస్తవ పరిస్థితిపై చర్చించి వారిని ఒప్పించి తహశీల్దార్ గోపాలకృష్ణ, ముందుకెళ్ళడం ద్వారా దశాబ్దాలుగా ఉన్న వెబ్ ల్యాండ్ అడంగళ్ లోపాట్లు సవరణ, నిబంధనలకు అనుగుణంగా పరిష్కారం చేయడం తహశీల్దార్ గోపాలకృష్ణకు తమ విధి నిర్వాహణ పట్ల ఉన్న నిబద్ధత వ్యక్తం అవుతుందని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శాఖమూరి ప్రసాద్, అయినంపూడి సుబ్బారావు, అడుసుమల్లి రజనీకాంత్, శంకరరావు, అన్నాబత్తుని శ్రీనివాసరావు, ఈదర పూర్ణచంద్, ఈదర రమణ, కన్నెగంటి సాయి, శివప్రసాద్, ఈదర రాజమురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

మాచర్ల, నవంబరు 25 ప్రభాతవార్త: రామకృష్ణ సేవాసమితి మాచర్ల ఆద్వర్యంలో రెంటచింతల రామకృష్ణ గురుకుల పాఠశాల విద్యార్థులకు బహుమతులు సోమ వారం అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ స్థాపించి 125 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ప్రతి



పాఠశాల, ప్రతి కళాశాలలో భారత జాతికి నా హితవు అనే పుస్తకం ఆధారంగా విద్యార్థినీ విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విరువంతి శ్రీనివాస్, శ్రీరామకృష్ణ గురుకులం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు నిర్మాణానికి భూమిపూజ

**వెల్దుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామ శివారంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్దుర్తి ప్రాంతంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేయడం పట్ల ఈ ప్రాంత రైతాంగానికి ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే జూలకంటిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ఎంటర్‌ప్రెన్యూర్ బూట్‌క్యాంప్ 2.0

**మంగళగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త :** సృజనాత్మక ఆలోచనలతో నూతన స్టార్టప్‌లను ఏర్పాటు చేసే విద్యార్థుల కోసం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎంటర్‌ప్రెన్యూర్ బూట్ క్యాంప్ 2.0ను నిర్వహించింది.సుమారు 10వారాల శిక్షణా తరగతులు ముగించుకొని డెమో డె ద్వారా నూతన



ఆవిష్కరణను ఆహ్వానించింది.యూనివర్సిటీ ఎంటర్‌ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ విభాగం డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్ధ త్రిపాఠి బూట్ క్యాంప్‌ను పర్యవేక్షించారు.శిక్షణ పూర్తిచేసుకున్న 84మంది విద్యార్థులు బూట్ క్యాంప్‌లో పాల్గొని సృజనాత్మక ఆలోచనలతోకూడి అంకుర సంస్థల ఏర్పాటు గురించి వివరించారు.కార్యక్రమానికి పరిశీలకులుగా హాజరైన వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీల నిపుణులు,పెట్టుబడి దారులు పలు రంగాల్లో జరుగుతున్న పలు ఉత్పత్తుల ఆవిష్కరణ,వాటి మార్కెటింగ్ ల గురించి వివరించారు.సాఫ్ట్‌వేర్ కంపెనీ అసిఫ్ టెక్నాలజీ బ్రాండింగ్ అండ్‌మార్కెటింగ్ హెడ్ శ్రీదేవి దేవిరెడ్డి,హైదరాబాద్ ఏంజెల్స్ ఇన్వెస్టర్ లలిత్ మిత్రారెడి,బ్లాక్ కమాండో ఇన్వెస్టర్ సమృద్ సేథ్,ఎస్ఆర్ఎం అసోసియేట్ ప్రొఫసర్ ఉదయన్ బక్షి ,కమ్యూనికేషన్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదటి 10స్థానాల్లో నిలిచిన అంకుర సంస్థలకు రూ.50వేల చొప్పున పెట్టుబడులను అందించారు.

## మహిళల భద్రత పోలీసుశాఖ బాధ్యత : డిఎస్పీ జనార్ధనరావు

**తెనాలి, నవంబరు 25 (ప్రభాతవార్త) :** మహిళల భద్రతే లక్ష్యంగా పోలీస్‌శాఖ పని చేస్తుందని డిఎస్పీ బి.జనార్ధనరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా, మహిళా మీ కోసం కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మహిళా రక్షణ కోసం మహిళా మీ కోసంను సోమవారం లాంచనంగా ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు తక్షణమే సాయం అందించేందుకు పోలీసు శాఖ మహిళా మీ కోసంను అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళలందరూ పోలీస్‌శాఖ అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ





మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలను ఆదుకునేందుకు గాను నిర్ణయించిన 112నెంబర్‌కి కాల్ చేసి, సమస్యలున్న మహిళ, పోలీస్ సహాయాన్ని పొందవచ్చన్నారు. మహిళ ఆపదలో ఉంటే, తక్షణమే సాయమందించేందుకు మహిళా మీ కోసం కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐలు, రూరల్ సిఐ, ఎస్సైలు, ఆర్టీవో అధికారులు, మహిళలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

26-11pg10.qxd:26-11pg10.qxd 01/01/01 8:05 AM Page 1



# భారత్ చేతిలో ఆస్ట్రేలియా చిత్తు




## 295 పరుగుల తేడాతో టీమిండియా భారీ విజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక, టీమిండియాకు కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో భారత్ బోణీ కొట్టింది. పెర్త్ వేదికగా ఆసిస్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా భారీ విజయం సాధించింది. అస్ట్రేలియా గడ్డపై టీమిండియా ఏకంగా 295 పరుగుల తేడాతో అతిధ్య జట్టును చిత్తు చేసింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సోమవారంతో ముగిసి తొలి టెస్టులో 1-0తో అధిక్యంలో నిలిచింది. భారత్ విధించిన 534 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా ఓవర్ నైట్ స్కోరు 12/3తో నాలుగో రోజు సోమవారం అట ప్రారంభించిన ఆసీస్ 238 పరుగులకు అలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా 3 వికెట్లు, సిరాజ్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్ 2 వికెట్లు, నితిశ్‌రెడ్డి, హర్షిత్ రాణా చెరో వికెట్ పడగొట్టారు. ఇక ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. అందుకు తగినట్లుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే అలౌట్ అయింది.

అ తర్వాత తొలి ఇన్నింగ్ అడిన అస్ట్రేలియా భారత్ పేసర్ల ధాటికి 104 పరుగులకే కుప్పకూలింది. టీమిండియా తరపున బుమ్రా 30 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగుల అధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కెఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్ అద్భుతమైన అరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 201 పరుగుల భాగస్వామ్య తర్వాత రాహుల్ 77 పరుగుల వద్ద ఔటయ్యాడు మరోవైపు 297 బంతులు ఎదుర్కొన్న జైస్వాల్ 3 సిక్సర్లు, 15 ఫోర్లతో 161 పరుగులు చేశాడు. నాలుగో నంబరులో బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ 143 బంతుల్లో సెంచరీ చేశాడు. దీంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 487 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. దీంతో 534 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అసీస్‌కు బుమ్రా షాక్ ఇచ్చాడు. ఫలితంగా 3వ రోజు అట ముగిసే సమయానికి అసిస్ 12 పరుగుల వద్ద 3 వికెట్లు కోల్పోయింది. ఇక నాలుగో రోజు సోమవారం ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించారు ఈ దశలో 89 పరుగుల వద్ద బుమ్రా ట్రావిస్ హెడ్ వికెట్‌ను పడగొట్టగా, నితీశ్‌రెడ్డి బౌలింగ్‌లో మిచెల్ మార్ష్ 47 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ రెండు వికెట్లు పడగొట్టిన టిమిండియా బౌలర్లు మళ్లీ మ్యాచ్‌పై పట్టు సాధించి, అస్ట్రేలియా జట్టును 238 పరుగులకే అలౌట్ చేశారు.

కాగా ఇంతకు ముందు 1977లో మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టులో టీమిండియా 222 పరుగుల తేడాతో గెలుపొందగా, సరిగ్గా 47 ఏళ్ల తర్వాత ఇప్పుడు 295 పరుగుల తేడాతో భారత్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది.




## బిసిసిఐ, పిసిబి మధ్య పెరుగుతున్న అంతరం

### ఛాంపియన్స్ ట్రోఫీపై బిగిస్తున్న పీటముడి

### నేటి ఐసిసి అంతర్గత సమావేశం జరిగేనా?

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీపై భారత్, పాకిస్థాన్ మధ్య పీటముడి బిగుసుకుంటోంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రతిపాదనకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ససేమిరా అంటుండటంతో ఈ రెంటి మధ్య అంతరం పెరిగిపోతోంది. ఫలితంగా ఛాంపియన్స్ ట్రోఫీ చుట్టూ అనిశ్చిత కొనసాగుతోంది. ఈ నేపధ్యంలో ఈ సమస్యను అధిగమించేందుకు ఈ నెల 26న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బిసిసిఐ, పిసిబిలతో అత్యవసర సమావేశం జరపాలని నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. ఇందులో ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందా లేదా అనేది ఆసక్తికరమైంది. వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం భద్రతా కారణాల దృష్ట్యా ఆ దేశ పర్యటనకు టీమిండియాకు బిసిసిఐ అనుమతి ఇవ్వలేదు. అయితే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తే ఆడుతామని భారత్ స్పష్టం చేసింది. ఇదే సమయంలో పాక్‌కు వచ్చితీరాల్సిందేనని, హైబ్రీడ్ మోడల్‌కు అవకాశం లేదని బిసిబి తేల్చిచెప్పడంతో ఛాంపియన్స్ ట్రోఫీపై వివాదం తలెత్తింది. దీంతో ఈ నెల 11న జరగాల్సిన ఛాంపియన్‌న ట్రోఫీ ఈవెంటన్‌ను ఐసిసి రద్దు చేసింది. అయినా కూడా బిసిసిఐ, పిసిబి మధ్య ఈ సమస్య కొలిక్కి రాకపోగా, రానురాను మరింత జఠిలమవుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఐసిసి రంగంలోకి దిగి అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని భావిస్తోంది. ట్రోఫీ వేదిక ఖరారు చేసే విషయమై దాయాది బోర్డులను ఒప్పించడమే ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది. ఇంకా ఈ ట్రోఫీ నిర్వహణ విషయంలో భద్రత, హోస్టింగ్ హక్కులు, హైబ్రిడ్ ప్రతిపాదనలపై ఏర్పడిన భిన్నాభిప్రాయలను ఒక కొలిక్కి తీసువచ్చే లక్ష్యంగా ఐసిసి ఈ నిర్ణయం తీసుకుంది. మరోపక్క ఐసిసి ప్రాధాన్యమైన ఈవెంట్ షెడ్యూల్‌ను తక్షణం ఖరారు చేయాలని ప్రసార కర్తల నుండి భారీ వత్తిడి ఎదురవుతుండటంతో, ఈ సమావేవంలో టోర్నమెంట్‌ను పాకిస్థాన్‌ల కొనసాగించాలా లేదా భారత్‌తో ఆడే మ్యాచ్‌లను హైబ్రిడ్ మోడల్‌ను అనుసరించాలా అనే అంశంపై ఒక కొలిక్కి వచ్చేలా ప్రయత్నాలు చేసేందుకే ఈ భేటీని నిర్వహిస్తున్నట్లు ఐసిసి వర్గాలు వెల్లడించాయి. అయితే దీన్ని పిసిబి ఖండించింది. తమకు బిసిసిఐ లేదా, ఐసిసి నుండి ఏ విధమైన సమావేశంపై సమాచారం తమకు అందలేని పిసిబి ప్రకటించింది. దీంతో ఈ వివాదం మళ్లీ మొదటికి వస్తుందా లేక పరిష్కారం దొరుకుతుందా అనేది సందిగ్ధంగా తయారయింది.

## 9 యేళ్ల తర్వాత పాక్‌పై జింబాబ్వే విజయం




**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు విజయం సాధించింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 80 పరుగుల తేడాతో పాక్ ఓటమిపాలైంది. తద్వారా పాకిస్థాన్‌పై తొమ్మిదేళ్ల తర్వాత వన్డే మ్యాచ్‌లో జింబాబ్వే విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 40.2 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌట్ అయింది. ఎన్‌గరావా 52 బంతుల్లో 48 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సికిందర్ రజా 56 బంతుల్లో 39 పరుగులు, 6 ఫోర్లు, మరుమని 29 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, సేన్ విలియమ్స్ 23 పరుగులు, 2 ఫక్షర్లు, 2 సిక్స్‌లు చేసి రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ అఘా 3/42, ఫైజుల్ అక్రమ్ 3/24తో ఆకట్టుకున్నారు. ఈ నేపధ్యంలో 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 21 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి స్వల్పంగా 60 పరుగలకే పరిమితమైంది. ఈ దశలో వర్షం రావడంతో ఆట సాధ్యపడలేదు. అప్పటికీ డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం విజయ సమీకరణానికి పాకిస్థాన్ 80 పరుగులు వెనుకబడి ఉంది. జింబాబ్వే బౌలర్లలో ముజంబాని 2 వికెట్లు,, సీన్ విలియమ్స్ 2 వికెట్లు, సికిందర్ రజా 2 వికెట్లు చొప్పున పడగొట్టారు. కాగా చివరిసారిగా జింబాబ్వే 2015లో పాకిస్థాన్‌ను ఓడించింది. ఇక ఈ మ్యాచ్‌లో 39 పరుగులు, 7 పరుగులకు 2 వికెట్లు తీసి ఆల్ రౌండర్ ప్రదర్శన చేసి జింబాబ్వే గెలుపులో కీలక పాత్ర పోషించిన సికిందర్ రజా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

## భారత్‌కు ఎటిపి ఛాలెంజర్ టైటిల్




**న్యూఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఛాలెంజర్స్ టోర్నమెంట్‌లో భారత్‌కు టైటిల్ దక్కింది. భారత్ టెన్నిస్ ద్వయం రిత్విక్‌చౌదరి-ఎన్ శ్రీరామ్ బాలజీ ఇటలీలో జరిగిన ఎటిపి ఛాలెంజర్స్ టోర్నమెంట్‌లో అద్భుత విజయంతో టైటిల్‌ను సొంతం చేసుకుంది. పురుషుల డబుల్స్ ఫైనల్లో భారత్ జోడీ 6-3, 2-6, 12-10తో పోర్చుగీస్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కాబ్రల్-ఫ్రెంచ్‌కు చెందిన థియో అర్రిబగె జంటను ఓడించింది. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన భారత్ ద్వయం, రెండో సెట్‌లో వెనుకంజ వేసినా నిర్ణయాత్మక మూడో సెట్‌లో తిరిగి పుంజుకుని టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు.



భువనేశ్వర్ కుమార్



ఆకాశ్‌దీప్


దీపక్‌చాహర్


ముకేష్ కుమార్

# భారీ ధర పలికిన పేసర్లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి మెగా వేలంలో భారత్ ఆటగాళ్లపై కాసుల వర్షం కురిసింది. సోమవారంతో ముగిసిన రెండో రోజు మెగా వేలంలో భారత్ పేసర్లు భారీ ధరపలికారు. అయితే ఇదే సమయంలో పలువురు భారత్ ఆటగాళ్లకు నిరాశే మిగిలింది. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు మంచిధర దక్కింది. కనీసధర 2 కోట్ల రూపాయలతో వేలంలోకి రాగా, రాయల్ చాలెంజెర్స్ బెంగుళూరు భువనేశ్వరన్‌ను 10.75 కోట్లకు సొంతం చేసుకుంది. దీపక్ చాహర్ కూడా భారీ ధర పలికాడు. అతడి ధర 2 కోట్ల రూపాయలు కాగా, ముంబయి ఇండియన్స్ 9.25 కోట్లకు దక్కించుకుంది. మరో భారత్ పేసర్ ముఖేశ్ కుమార్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ 8 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్‌కూడా భారీ ధర దక్కించుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్ 8 కోట్ల రూపాయలకు చేజిక్కించుకుంది. ఇక దక్షిణాఫ్రికా పేస్ ఆల్ రౌండర్ మార్కో యాన్సెన్‌ను పంజాబ్ కింగ్స్ 7 కోట్ల రూపాయలకు తీసుకుంది. తుషార్ దేశ్‌పాండేను రాజస్థాన్ రాయల్స్ 6.50 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. భారత్ ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యాను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు 5.57 కోట్లకు కైవసం చేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్ ఆఫ్ స్పిన్నర్ గజన్ ఫర్ కనీస ధర 75 లక్షల రూపాయలు కాగా, ముంబయి ఇండియన్స్ అతడిని 4.80 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక రెండో రోజు వేలంలో భారత్ ఆటగాళ్ల అజింక్య రహనె, పృధ్వీషా, మయాంక్ అగర్వాల్, శార్దూల్ ఠాకూర్, కేఎస్ భరత్ అన్‌సోల్డ్‌గా మిగిలారు. వీరిని తీసుకునేందుకు ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు.

### అన్‌సోల్డ్‌గా మరికొందరు

### ముగిసిన ఐపిఎల్ మెగా వేలం


# సెన్సెక్స్, నిఫ్టీలకు బ్యాంకింగ్ మద్దతు

**ముంబై, నవంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మహారాష్ట్రలో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన నేపథ్యంలో సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 18వేల ఎగువకు చేరింది. నిఫ్టీ 24,200 పాయింట్ల ఎగువన స్థిరపడింది. ఉదయం సెన్సెక్స్ 80,193.47 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే ట్రేడయింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లకుపైగా లాభపడి 80,473.08 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి, చివరికి 992.74 పాయింట్ల లాభంతో 80,109.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 314.65 పాయింట్ల లాభంతో 24,221.90పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ కాస్త బలపడి 84.30కి చేరింది. ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లు లాభపడ్డాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2672 డాలర్ల వద్ద కొనసాగింది. బిఎస్ఇ సెన్సెక్స్ సూచీలోకి జొమాటోను తీసుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఆ కంపెనీ షేరు పుంజుకుంది. ఇంట్రాడేలో 7శాతం మేర లాభపడిన ఆ షేరు, చివరికి 3.29 శాతం లాభంతో రూ.272.90 వద్ద స్థిరపడింది.




## ఆపిల్ కస్టమర్లకు కేంద్రం వార్నింగ్!

**ముంబై, నవంబరు 25:** ఆపిల్ఐఫోన్, ఐపాడ్, మాక్సు వినియోగించేవారు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. హ్యాకర్లు అనుమతుల్లేకుండా ఫోన్లలోకి చొరబడి డేటాను అపహరించడంతోపాటు, ఫోన్‌ను వారి నియంత్రణలోకి తీసుకొనే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వశాఖ పరిధిలోని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ అడ్వైజరీ జారీ చేసింది. ఆపిల్ ఉత్పత్తుల్లో రెండు రకాల బలహీనతలను గుర్తించాము. వీటిని వాడుకొని సైబర్ అటాకర్స్ ఎక్స్‌ప్రెస్ దాడులు చేసే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ఆపిల్ ఐవోఎస్, ఐపాడ్ ఓఎస్‌లలో 18.1.1కి ముందు వెర్షన్లు. ఆపిల్ ఐవోఎస్, ఐపాడ్ ఓఎస్‌లలో 17.7.2 ముందు వెర్షన్లు. ఆపిల్ మ్యాక్స్ సుక్వోయా 15.1.1 వెర్షన్లకు ముందువి. ఆపిల్ విజన్ ఓఎస్ వెర్షన్ 2.1.1కు ముందువి. ఆపిల్ సఫారీ వెర్షన్ 18.1.1 ముందువి వాడేవారు అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. ఈ వెర్షన్లు వాడేవారు తమ పరికరాల్లో ఆపిల్ సెక్యూరిటీ అప్‌డేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలి. సరికొత్త సాఫ్ట్‌వేర్ వెర్షన్లు ఇన్‌స్టాల్ చేయించుకోవాలి. కొన్నేళ్లుగా కేంద్రం తరచూ ఆపిల్ ఫోన్ల సెక్యూరిటీ విషయంలో వినియోగదారులకు హెచ్చరికలు విడుదల చేస్తోంది. ఈ యేడాది ఏప్రిల్‌లో కూడా ఇలాంటిదే జారీచేసింది. నాడు ఐఒఎస్, ఐప్యాడ్ ఓఎస్ 17.4.1, 16.7.7 కంటే ముందు వెర్షన్ల, సఫారీ 17.4.1, మ్యాక్ఓఎస్ వెంట్యురా 13.6.6, మ్యాక్ఓఎస్ సొనామా 14.4.1,ఆపిల్ విజన్ ఓఎస్ 1.1.1 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాలను గుర్తించినట్లు పేర్కొంది.



## క్విక్ కామర్స్ ఎంట్రీకి అమెజాన్ రెడీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** నగరాల్లో క్విక్ కామర్స్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఈ రంగంలో పోటీ, సైతం అదే స్థాయిలో పెరుగుతోంది. ప్రస్తుతం జొమాటోకు చెందిన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తుండగా, ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కూడా వడివడి అడుగులు వేస్తోంది. ఈ యేడాది చివర్లో అయినా, వచ్చే యేడాది తొలినాళ్లలోనే క్విక్ కామర్స్ సేవలను లాంచ్ చేసే అవకాశమున్నట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి.క్విక్ కామర్స్‌లోకి ప్రవేశించాలని అమెజాన్ ఎప్పటినుంచో సన్నాహాలు చేసుకుంటోంది. వాస్తవానికి 2025లో ఈ సేవలను ప్రారంభించాలని భావించింది. అయితే రోజురోజుకూ కొత్త ప్లేయర్లు వచ్చి చేరుతుండటంతో తన ప్రయత్నాలను వేగవంతం చేసింది. 'తేజ్' అనే కోడ్‌నేమ్‌తో దీనిపై పనిచేస్తోంది. ప్రస్తుతం డార్క్ స్టోర్లు ఏర్పాటు, లాజిస్టిక్ స్టాక్ కీపింగ్ యూనిట్ల ఏర్పాటుపై పనిచేస్తోంది. ఈయేడాది డిసెంబర్ 9-10 తేదీల్లో 'సంభవ్' పేరిట నిర్వహించే అమెజాన్ వార్షిక సమావేశంలో లాంచ్ తేదీపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధితవర్గాలు తెలిపాయి. ఈ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ప్రత్యేకమైన రిక్రూట్‌మెంట్‌నుసైతం అమెజాన్ రూపొందించినట్లు. ప్రస్తుతం బ్లింకెట్,స్విగ్గీ, జెప్టోతో పాటు ఫ్లిప్‌కార్ట్ సైతం'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవకు శ్రీకారం చుట్టింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాగ్రూప్ సైతం ఎంట్రీఇస్తున్నాయి. ఈనేపథ్యంలో అమెజాన్ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. దీనితో ఓవైపు స్టార్టప్ కంపెనీలు, మరోవైపు బిగ్ ప్లేయర్ల ఎంట్రీతో ఈ రంగంలో పోటీ మరింత తీవ్రంకానుంది. మరోవైపు ఈ జోరు కారణంగా స్థానికంగా కిరాణా దుకాణాలు కనుమరుగయ్యే అవకాశం ఉందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి.




## వడ్డీపై 100% మినహాయింపు ఇవ్వాలి: క్రెడాయ్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, నవంబరు 25:** అందుబాటు, మధ్యస్థాయి కేటగిరీకి చెందిన గృహ రుణాలకు చెల్లించే వడ్డీపై ఆదాయపు పన్ను చట్టం కింద పూర్తి మినహాయింపు ఇవ్వాలని రియల్ ఎస్టేట్ సమాఖ్య క్రెడాయ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి సాధ్యమపడుతుందని పేర్కొంది. సోమవారం 25వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకొన్న ఆ సంస్థ, ఈ సందర్భంగా కేంద్రానికి పలు కీలక విజ్ఞప్తులు చేసింది. అందుబాటు ధరలో ఇళ్ల పరిమితిని సవరించి రూ.45 లక్షలు సవరించి రూ.75-80 లక్షలకు చేర్చాలని కోరింది. ప్రస్తుతం రూ.45 లక్షల వరకు ఉన్న ఇళ్లపై మాత్రమే ఒక శాతం జిఎస్‌టి వర్తిస్తోందని క్రెడాయ్ అధ్యక్షుడు బొమన్ ఇరానీ అన్నారు. రూ.45 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్లపై 5శాతం జిఎస్‌టి వర్తిస్తోం దని గుర్తు చేశారు. నిర్మాణ దశలో ఉన్న రూ.75-80 లక్షల ధర కలిగిన ఇళ్లపై ఒకశాతం మాత్రమే జిఎస్‌టి వసూలు చేయాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా కోరారు. 2017లో చివరి సారిగా అందుబాటు గృహాల నిర్వచనాన్ని సవరించారని, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే నేడు అది రూ.75-80 లక్షలు అవుతుందని చెప్పారు. నిర్వచనాన్ని మార్చి, జిఎస్‌టిని తగ్గించడం వల్ల ఎక్కువ మంది ఇళ్ల కొనుగోలుకు ముందుకొచ్చే అవకాశం ఉంటుందని ఇరానీ పేర్కొన్నారు. కేవలం కార్పెట్ ఏరియాను మాత్రమే పరిగణనలోకి తీసుకుని ధరల పరిమితిని ఎత్తి వేయాలని మరో విజ్ఞప్తి చేసింది. ఐటి చట్టం కింద రూ.2 లక్షల వరకు మాత్రమే హోమ్‌లోన్‌పై వడ్డీపై మినహాయింపు లభిస్తోందని, దీన్ని నూరు శాతానికి పెంచాలని కోరారు. కొన్ని ప్రభుత్వ అనుమతుల కోసం 12-18 నెలల సమయం పడుతోందని, మరింత వేగంగా అనుమతులు లభించేలా చూడాలని కోరారు.



## రూ.5 వసూలుకు రూ.లక్ష జరిమానా

**ముంబై, నవంబరు 25:** ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ వసూలు చేయడం నేరమనే విషయం తెలిసిందే. ఏ వస్తువుపై కూడా ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ డిమాండ్ చేస్తే సదరు వ్యాపారిపై వినియోగదారుల ఫోరమ్‌లో కేసు నమోదు చేయొచ్చు. మరీ ముఖ్యంగా రైళ్లలో ఇలా అధిక ధరలు వసూలు చేస్తుంటారు. తాజాగా ఇలాగే ఎక్కువ డబ్బులు వసూలు చేసిన ఓ క్యాటరింగ్ సంస్థపై ఇండియన్ రైల్వే ఏకంగా రూ.లక్ష జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే, ఓ వ్యక్తి ఇటీవల పూజా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించాడు. అదే సమయంలో ఓ వాటర్ బాటిల్‌ను కొనుగోలు చేశాడు. క్యాటరింగ్ సర్వీస్ ద్వారా బాటిల్‌ను కొనుగోలు చేసే క్రమంలో సేల్స్ మ్యాన్ రూ.20 డిమాండ్ చేశాడు. నిజానికి ఆ వాటర్ బాటిల్ అసలు ధర రూ.15 కాగా, మిగిలిన రూ.5 చెల్లించమని కోరగా సేల్స్ మ్యాన్స్ ఇచ్చేందుకు అంగీకరించలేదు. వాటర్ బాటిల్ ధర రూ.20 అని చెప్పుకొచ్చాడు. దీంతో సేల్స్‌మ్యాన్‌తో జరిగి వాగ్వా దాన్ని ఆ ప్రయాణికుడు స్మార్ట్‌ఫోన్‌లో రికార్డ్‌చేశాడు. అంతటితో ఆగకుండా ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ అయిన 139ని కాల్‌చేసి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసిన కొద్ది సమయానికే.. క్యాటరింగ్ సర్వీస్ నుంచి ఒక ప్రతినిధి వచ్చి ప్రయాణికుడి నుంచి అధికంగా వసూలు చేసిన రూ.5 తిరిగి చెల్లిస్తానని చెప్పాడు. అయితే కోచ్‌లోని ఇతర ప్రయాణికుల నుంచి వసూలు చేసిన అదనపు మొత్తాన్ని సైతం తిరిగి చెల్లించాలని అభ్యర్థించాడు.



# వాణిజ్యం

## సిఎన్‌జి ధరల పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** సిఎన్‌జి వాహనదారులకు గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. సిఎన్‌జి రిటైల్ ధరలను సవరించాయి. ముంబయి సహా పలు నగరాల్లో కిలోకు 2 చొప్పున దీని ధరను పెంచాయి. ఢిల్లీని మాత్రం ఈ పెంపు నుంచి మినహాయించాయి. త్వరలో ఎన్నికలు జరగనుండడం దీనికి నేపథ్యం. దేశ రాజధాని ఢిల్లీ నగరంతో పాటు చుట్టు పక్కల ఆటోమొబైల్‌లో వినియోగించే సీఎన్‌జిని, గృహావసరాలకు వినియోగించే పైప్ గ్యాస్‌ను విక్రయించే ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ సీఎన్‌జిని ధరను రూ.2 మేర పెంచింది. నోయిడా, ఘాజియాబాద్, గురుగ్రామ్ నగరాల్లో ఈ పెంపు చేపట్టింది. ఢిల్లీని మినహాయించింది. మహారాష్ట్ర ఎన్నికల ముగిసిన నేపథ్యంలో ముంబయిలో సీన్జీ విక్రయించే మహానగర్ గ్యాస్ లిమిటెడ్ (లీబిలి) సైతం కిలోకు రూ.2 చొప్పున పెంచింది. గత రెండునెలలుగా ధరలనుస్థిరంగా ఉంచిన అదానీ టోటల్‌గ్యాస్ సైతం సీఎన్‌జీ ధరను పెంచింది. దీంతో కిలో సీఎన్బీ ధర ముంబయిలో రూ.77కు చేరింది. ఇతర నగరాల్లో స్థానిక రిటైలర్లు సైతం సీఈని ధరల పెంపు చేపట్టారు. అటు ఎంజీఎల్ గానీ, ఐజీఎల్ గానీ పెంపునకు కారణం ప్రకటించ లేదు. ఢిల్లీలో ప్రస్తుతం కిలో సీనంజ ధర రూ.75.09గా ఉంది. మరోవైపు పెరిగినధర అనంతరంనోయిడాలో రూ.81.70, ఘాజియాబాద్‌లో రూ.82.12కు చేరింది. హైదరాబాద్‌లో కిలో సీఎన్‌జి ధర రూ.96గా ఉంది. సీఎన్‌జి ధరలు రాష్ట్రానికి, రాష్ట్రానికి ఒక్కోలా ఉంటాయి. వ్యాట్ వంటి స్థానిక ట్యాక్సులే దీనికి కారణం. వచ్చే యేడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అనంతరం అక్కడ కూడా పెంపు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14